


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
శనివారం 31-01-2026 పేజీలు : 26


## మరిన్ని సముద్ర పరిశోధనలకు ఎన్ఐఓ కృషి చేయాలి

### - కేంద్రమంత్రి డాక్టర్ జితేందర్ సింగ్

☆ బ్లూ ఎకానమీ అభివృద్ధిలో ఎన్ఐఓ పాత్ర కీలకం

☆ విశాఖలో ఎన్ఐఓ ప్రాంతీయ కార్యాలయం

2వ పేజీలో



## కౌన్సిల్ రచ్చ రచ్చ..

➪ పంతం నెగ్గించుకున్న కూటమి ➪ గీతంకు భూములు కట్టబెడుతూ తీర్మానం ➪ ప్రతిపక్షాల అరణ్యరోధన.. పట్టించుకోని పాలకపక్షం ➪ వైసీపీ కార్పొరేటర్లను తోసేసిన కూటమి సభ్యులు ➪ రసాభాస మధ్య 15 అంశాలపై చర్చ లేకుండా ఆమోదం ➪ కౌన్సిల్ మర్యాద, ప్రొటోకాల్‌ను పక్కనపెట్టిన మేయర్



6వ పేజీలో



2వ పేజీలో

## ప్రజల సంతోషం..

## సంక్షేమమే ధ్యేయంగా పని చేద్దాం

■ కూటమి ప్రభుత్వం నిబద్ధత, పారదర్శకతతో ముందుకు వెళ్తుంది ■ విధి నిర్వహణలో అలసత్వాన్ని సహించం ■ నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైనా, పని పట్ల నిర్లక్ష్యం వహించినా కఠినంగా వ్యవహరిస్తాం ■ చిత్తశుద్ధి, జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించండి

## గీతం కబ్జా చేసిన భూమి

### ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

➪ క్రమబద్ధీకరణ కోసం కౌన్సిల్లో ఎజెండా పెట్టడాన్ని నిరసిస్తూ జీవీఎంసీ వద్ద సిపిఐ, సిపిఎం ఆందోళన...



3వ పేజీలో

## పర్యాటక హబ్‌గా అనకాపల్లిని తీర్చిదిద్దుతాం

➢ మంత్రి కందుల దుర్గేష్

(వార్త 4వ పేజీలో)

## ఆకర్షణీయ లాభాల మాటలు నమ్మొద్దు..


➪ క్రిప్టో పేరుతో సైబర్ నేరగాళ్ల వల ➪ నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్లపై అప్రమత్తంగా ఉండాలి ➪ సోషల్ మీడియా గ్రూపులే మోసాలకు మార్గం ➪ తెలియని లింకులపై క్లిక్ చేస్తే ఖాతా ఖాళీ ➪ తక్కువ పెట్టుబడితో భారీ లాభాలు అసాధ్యం

6వ పేజీలో



## సైబర్ నేరగాళ్లపై ఉక్కు పాదం..

2లో



➢ ఈజీ మనీకి అలవాటు పడ్డవారిని టార్గెట్ చేస్తున్న నిందితులు
➢ అన్ని రకాల మోసాలను ప్రయోగిస్తున్న నేరస్తులు
➢ సోషల్ మీడియాను అడ్డుపెట్టుకుని అరాచకాలు

# ప్రజల సంతోషం.. సంక్షేమమే ధ్యేయంగా పని చేద్దాం

## - పవన్ కళ్యాణ్

**● గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను నిర్వీర్యం చేసింది ● వేల కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసింది ● పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దేందుకు మీ సహకారం కావాలి**

**విశాఖ సిటీ, జనవరి 30, మేజర్‌న్యూస్:** అలసత్వం అవినీతికి తావు లేకుండా ప్రతి ఒక్కరూ పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం విశాఖ కలెక్టరేట్లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఇంజనీరింగ్ విభాగం గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నో ఆశలతో కూటమిని గెలిపించారు వారి ఆకాంక్షలకు అనుగుణంగా మేమంతా పని చేస్తున్నాం. ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న తపనతో ముందుకు వెళ్తున్నాం. ప్రభుత్వం చేయాలనుకున్న మంచిని ప్రజలకు చేరువ చేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వర్తించాలని ఆయన అధికారులను కోరారు. పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం.. ప్రతి అడుగులో పాదర్శకత, జవాబుదారీతనంతో పని చేస్తున్నాం ఇందుకు ఉద్యోగులకు కూడా అన్ని విధాలా అండగా నిలుస్తున్నామని చెప్పారు. ఉద్యోగులు కూడా అంతే చిత్తశుద్ధి, జవాబుదారీతనంతో పని చేయాలని ఆశిస్తున్నామన్నారు. అలసత్వం, అవినీతికి తావులేకుండా ప్రతి ఒక్కరు పని చేయాలని నిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం కింద పల్లెపండగ 1.0, పల్లెపండగ 2.0, అడవితల్లి బాట, జల్ జీవన్ మిషన్ తదితర విభాగాల్లో ఇప్పటి వరకు జరిగిన పనులపై ఆరా తీశారు. గత ఏడాది నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేశారా? లేదా? పూర్తి చేయకపోతే కారణాలు ఏంటి? అనే అంశాలపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ “కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో పని చేస్తుంది. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పంచాయతీల్లో స్వపరిపాలనకు చోటు లేకుండా చేసింది. ఆర్థిక క్రమశిక్షణ లేకుండా విచ్చలవిడితనంతో ఇష్టారాజ్యంగా నిధులు దారి మళ్లించింది. జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను కూడా పూర్తిగా నిర్వీర్యం చేసింది. రూ. 4 వేల కోట్లు దుర్వినియోగం అయ్యాయి. లక్ష్యాలకు విరుద్ధంగా ముక్కలు ముక్కలుగా పైపులు వేసి వదిలేసింది. పనులు చేసినట్టు రికార్డులు చూపిస్తున్నాయిగాని, ఒక్క ఇంటికి కూడా నీరు ఇచ్చిన దాఖలాలు లేవు.

### పొగడ్తలు కాదు... పని కావాలి

నాకు చప్పట్లు, పొగడ్తలు అవసరం లేదు. పని మాత్రమే కావాలి. ఉన్నత స్థాయి అధికారి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పని చేయాలి. ఉపాధి హామీ, జల్ జీవన్ మిషన్ పనుల్లో నిర్లక్ష్యాన్ని, నిధుల దుర్వినియోగాన్ని సహించం. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలం అయినా, పని పట్ల నిర్లక్ష్యం వహించినా కఠినంగా వ్యవహరిస్తాం. సోషల్ ఆడిట్ కూడా మొక్కుబడిగా కాకుండా పక్కాగా జరగాలి. క్షేత్ర స్థాయిలో ఉన్న ప్రతి వ్యక్తికి అభివృద్ధి ఫలాలు అందాలి.

### నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు

నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు, సిఫార్సులు ఉండవు. ప్రతి అధికారి నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలి. గత ప్రభుత్వంలో పని చేసిన కొంత మంది అధికారులు ఇప్పటికీ ఆ నాయకులతో సంబంధాలు కొనసాగిస్తూ.. ప్రభుత్వ పాలసీల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న విషయం మా దృష్టికి వచ్చింది. పనిలో అలసత్వాన్ని అస్సలు సహించం. ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు తావులేకుండా ప్రతి ఒక్కరు నిబంధనల మేరకు మాత్రమే పని చేయాలి. పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేసేందుకు ఎన్నో సంస్కరణలు అమలు చేస్తున్నాం. ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లు ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా పూర్తి చేశాం. ఒకేసారి 10 వేల మందికి పదోన్నతులు కల్పించి మా చిత్తశుద్ధిని చాటుకున్నాం. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటున్నాం. ఉమ్మడి కడప జిల్లాలో ఓ ఎంపీడీవోపై దాడి జరిగితే వెంటనే స్వయంగా వెళ్లి భరోసా ఇచ్చాం. మీ ప్రమోషన్ల సంతోషం.. ప్రజల్లోనూ కనబడాలి. రాష్ట్ర అభివృద్ధి కోసం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో మేము ఎంతో కష్టపడుతున్నాం. కేంద్ర పెద్దల మద్దతు కూడగట్టి నిధులు సాధిస్తున్నాం. మా కష్టానికి సార్థకత చేకూరేలా అధికారులు పని చేయాలి. ప్రజల సంక్షేమం, సంతోషం ధ్యేయంగా అంతా పని చేయాలి. ప్రజలకు మంచి చేయాలన్న కూటమి ప్రభుత్వ సంకల్పానికి మీరు తోడుగా నిలవాలి” అన్నారు.

# సైబర్ నేరగాళ్లపై ఉక్కు పాదం..

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి విశాఖ విలవిలలాడుతుంది. కాదేది మోసానికి అనర్హం అన్నట్టు సైబర్ కంత్రీగాళ్లు రెచ్చిపోతున్నారు. మహిళలు, పురుషులు, వృద్ధులన్న తేడా లేకుండా అందరినీ ముంచేస్తున్నారు. అందినకాడికి దండుకుంటున్నారు. సైబర్ నేరగాళ్లకు విశాఖ ఒక ప్రయోగశాలగా మారింది. వారు చేసే అన్నిరకాల మోసాలను వైజాగ్ వాసులపైనే ప్రయోగిస్తున్నారు. తెలిసీతెలియక చాలామంది సైబర్ నేరగాళ్ల వలలో పడి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. కొందరు సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని అరాచకాలుకు పాల్పడుతున్నారు. అమాయకులు టార్గెట్ చేసి వారిని వేధింపులకు గురి చేస్తున్నారు. అక్కడితో ఆగకుండా వారిని బ్లాక్ మెయిల్ చేస్తూ భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారు. కొందరు బాధితులు సైబర్ నేరగాళ్ల వేధింపులు తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు పోలీసులకు ఫిర్యాదు చేస్తే తమ కుటుంబ పరువు పోతుందని సైలెంట్ గా ఉంటున్నారు. ఇంకొందరు తెగించి పోలీసులను ఆశ్రయిస్తున్నారు. అయితే ఇతర కేసులు వరుసగా వస్తున్న సమయంలో విశాఖపట్నం పోలీసులు కూడా అప్రమత్తంగా ఉంటున్నారు. విశాఖ నగరం పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో సైబర్ క్రైమ్ పోలీసులు వచ్చిన ఫిర్యాదులపై దృష్టి సారించి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి, సైబర్ నేరస్తుల అరాచకాలకు చెక్ పెడుతున్నారు. చాలావరకు నమోదైన కేసులను శోధించి, ఆ కేసులను ఛేదించి నేరస్తులకు అరదండాలు వేయిస్తున్నారు. ఇందులో వివిధ రూపాలలో చాలా కేసులు నమోదు అవుతున్నాయి. ఇందులో హనీట్రాప్ కేసులు కూడా విశాఖను కుదిపేస్తున్నాయి. ఈ కేసులలో మొదటిగా జమీనాను కేసు విశాఖ సంచలనంగా మారింది. పెద్దగ్యాంగ్ ను అడ్డుపెట్టుకొని బాధితులను బెదిరించి డబ్బు వసూలు చేసినట్టు గుర్తించారు పోలీసులు. ఆమెను, ఆమెకు సహకరించిన వారిని అరెస్టు కూడా చేయడం జరిగింది. అలాగే ఈజీ మనీకి అలవాటు పడ్డ కొందరు అమాయకులను టార్గెట్ చేసి కోట్లలో డబ్బులు దోచేస్తున్న ముఠాలను గుర్తించి వారిని కూడా కటకటాల వెనక్కి పంపించడం జరిగింది. చైనా నుంచి పనిచేస్తున్న ఓ ముఠా ఏకంగా ఇక్కడే ఓ కాల్ సెంటర్‌నే తెరిచి పలు అక్రమాలకు పాల్పడటం జరిగింది. గతంలో ఈ కేసు పై దృష్టి సారించిన విశాఖ పోలీసులు పలువురు నిందితులను అరెస్టు చేయడం జరిగింది. విశాఖ కేంద్రంగా స్టాక్ మార్కెటింగ్, ఫెడెక్స్, ఆన్‌లైన్ మోసాలకు ఈ ముఠా పాల్పడింది. సీ స్మైల్ అపార్ట్‌మెంట్‌లో దాడి చేసి ఫెడెక్స్ స్కామ్, ఆన్‌లైన్ మెసాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్ట్ చేయడం కూడా జరిగింది. ఈ కేసులో మొత్తం ఏడుగురిని అరెస్ట్ చేశారు. ఈ ముఠా కాయ్ రాజా కాయ్ అంటూ ఆన్‌లైన్ బెట్టింగులకు పాల్పడి డబ్బును చైనా, తైవాన్‌కు చేరవేసినట్టు పోలీసులు గుర్తించారు. మరోవైపు డిజిటల్ అరెస్టుల పేరుతో వైద్యులు, ఉన్నత చదువులు చదువుకున్నవారి దగ్గరి నుంచి డబ్బు వసూలు చేస్తున్నారు ఆన్‌లైన్ మోసగాళు.. ఇటీవల కాలంలో విశాఖపట్నంలో వరుసగా నమోదవుతున్న కేసులు అందరినీ భయపెడుతున్నాయి. మహిళలు, యువతులే టార్గెట్‌గా చేసుకుని తప్పుడు ప్రచారాలు అసభ్యకరమైన మెసేజ్‌లు హడలెత్తిస్తున్నాయి. ఏ సమయంలో ఎవరి వంతు వస్తుందేమోనని మహిళలు, యువతులు భయపడిపోతున్నారు. వర్కింగ్ ఉమెన్లు, కంపెనీల్లో పనిచేసే మహిళలు, యువతులను టార్గెట్ చేస్తున్నారు. ఫేక్ ఐడీలతో వేధింపులకు గురిచేస్తున్నారు. అలాగే విశాఖ నగరంలో సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుని డబ్బు పోగొట్టుకున్నవారే కాదు జీవితాలు పోగొట్టుకున్నవారిలోనూ ఎక్కువమంది ఉన్నారు. విదేశాల్లో డేటా ఎంట్రీ ఉద్యోగాల పేరుతో తెలుగువారిని కాంబోడియాకు తీసుకెళ్లి ఆన్‌లైన్ మోసాలు చేసేలా ట్రైనింగ్ ఇవ్వడం. మోసాలకు పాల్పడనందుకు తెలుగు యువకులను చిత్రహింసలకు గురి చేయడం జరిగింది. ఇటీవల విశాఖ పోలీసులు ఈ ముఠా చేతుల్లో చిక్కిన వారిని కూడా రక్షించారు. ఇలా పలు కేసులను ఛేదించి నిందితులను అరెస్టు చేయడం జరిగింది

### సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు..

సైబర్ నేరాలపై విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చీ ఉక్కుపాదం మోపుతున్నారు. ఆయన బాధ్యతలు తీసుకున్నాక కొంతమేర సైబర్ క్రిమినల్స్ ఆటకట్టిస్తున్నారు. విశాఖలో పూర్తిస్థాయిలో శాంతి భద్రతలు నెలకొనే విధంగా ఆయన పలు చర్యలు తీసుకుంటున్నారు. రౌడీ షూటర్లు అలాగే పాత నేరస్తుల పై నిఘా పెట్టారు. అలాగే అనుమానితులను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. నగర శివారు ప్రాంతాలలో పోలీసు గస్తి కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా క్రైమ్ నేరస్తులకు చెక్ పెట్టేందుకు దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఎవరిని కూడా వదిలిపెట్టడం లేదు. నిందితులు ఎవరైనా సరే, వాళ్ళు ఎంత దూరంలో ఉన్నా సరే అరెస్టు చేసి రిమాండ్ తరలిస్తున్నారు.

# మరిన్ని సముద్ర పరిశోధనలకు ఎన్ఐఓ కృషి చేయాలి



**విశాఖ సిటీ, జనవరి 30, మేజర్‌న్యూస్:** డబుల్ ఇంజన్ సర్కార్ వేగం సమన్వయం సమర్థతకు నిదర్శనం అని కేంద్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేందర్ సింగ్ అన్నారు. విశాఖపట్నంలోని ఎండాడలో నూతనంగా నిర్మించిన సి ఎస్ ఐ ఆర్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ యొక్క షోర్-బేస్డ్ లాబరేటరీ సదుపాయాలను ప్రారంభించిన కేంద్రమంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం ఎనిమిది నెలల వ్యవధి లోనే ఈ ఆధునిక కార్యాలయ భవనం పూర్తవడం డబుల్ ఇంజన్ సర్కార్ సమర్థతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి సమన్వయంతో దేశవ్యాప్తంగా శాస్త్రీయ మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్లో మరిన్ని సిఎస్ఐఆర్ పరిశోధన సంస్థలు ఏర్పాటు కావాలని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు ఇది రాష్ట్రాన్ని శాస్త్ర సాంకేతిక రంగంలో మరింత ముందుకు నడిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ ప్రధాన కార్యాలయం గోవాలో ఉండగా ముంబై, చెన్నై, విశాఖపట్నం నగరాలలో మూడు ప్రాంతీయ కేంద్రాలు కొనసాగుతూ భారతదేశ సముద్ర పరిశోధన వ్యవస్థలో కీలక స్తంభంగా నిలుస్తున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ పార్లమెంట్ సభ్యుడు శ్రీ భరత్ మాట్లాడుతూ బ్లూ ఎకానమీ అభివృద్ధికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ పరిశోధనలు ఎంతగానో దోహదపడుతున్నాయని తాజాగా ప్రారంభించిన షోర్ బేస్డ్ లాబరేటరీతో ఎన్ఐఓ పరిశోధన సామర్థ్యాలు మరింత విస్తృతమవుతాయని ఆధునిక శాస్త్రీయ అధ్యయనాలు ప్రాంతీయ సహకారానికి తోడ్పడతాయని తెలిపారు సముద్రపు అడుగు భాగంలో మ్యాపింగ్ చేయడం వాతావరణ మార్పులపై పరిశోధన చేయడం నుంచి లోతైన సముద్ర ఖనిజ వనరుల గుర్తింపులో ఇది కీలక భూమిక కాగలదని ఆకాంక్షించారు. భారతదేశ సముద్ర శాస్త్ర అభివృద్ధిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీకి ఉండే ప్రాధాన్యత నానాటికి పెరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎన్ఐఓ ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు విశాఖ పర్యటన



**విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్‌గా నియమితులైన శ్రీ పి.ఎస్. నాయుడు గారు, తన నియామకం అనంతరం తొలిసారిగా 31 జనవరి 2026 మరియు 01 ఫిబ్రవరి 2026 తేదీలలో విశాఖపట్నం జిల్లాకు అధికారిక పర్యటనకు విచ్చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయన 31 జనవరి 2026 ఉదయం 6 గంటలకు విశాఖపట్నం రైల్వే స్టేషన్‌కు చేరుకుని, అక్కడి నుంచి ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌కు వెళ్లనున్నారు. అదే రోజు రాత్రి పి.ఎం. పాలెం లోని కమిషనర్ నివాసంలో విశ్రాంతి తీసుకోనున్నారు. 01 ఫిబ్రవరి 2026 నాడు ఆయన విశాఖపట్నంలోని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయం మరియు శ్రీ వరాహలక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం (సింహాచలం) లో ప్రత్యేక దర్శనాలు చేసుకోనున్నారు. అనంతరం అనకాపల్లి జిల్లాలోని తన స్వగ్రామం (నేటివ్ ప్లేస్) ను సందర్శించనున్నారు. అక్కడ స్థానికులతో కలుసుకుని, ఆపై శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయంలో అమ్మవారి దర్శనం చేసుకుంటారు. పారదర్శకత, ప్రజాసేవ లక్ష్యంగా రాష్ట్ర సమాచార కమిషన్ ద్వారా ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ పర్యటన నిర్వహిస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా ప్రజలు, న్యాయవాద వర్గాలు, పౌర సంఘాలు శ్రీ పి.ఎస్. నాయుడు గారికి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నారు.

# "ఎస్‌డిఏ హై స్కూల్‌లో ఘనంగా రిపబ్లిక్ డే, క్రీడోత్సవాలు"

• పరేడ్, జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన వేడుకలు
• దేశభక్తి స్ఫూర్తి, క్రమశిక్షణ, క్రీడా ఉత్సాహం ఒకే వేదికపై
• పరుగు పందాలు నుండి టీమ్ గేమ్స్ వరకు విభిన్న పోటీలు • విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పాఠశాల ప్రాధాన్యం



**(ఎం.వి.పి కాలనీ, మేజర్ న్యూస్)**

విశాఖపట్నంలోని ఎం.వి.పి కాలనీలో ఉన్న సెవెంత్ డే అడ్వెంటిస్ట్ హై స్కూల్‌లో జనవరి 26 నుండి 29 వరకు రిపబ్లిక్ డే వేడుకలు మరియు వార్షిక క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలలో నర్సరీ నుండి 10వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా విద్యార్థులు పరేడ్ నిర్వహించగా, జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన విద్యార్థులకు దేశభక్తి, క్రమశిక్షణ మరియు విద్య ప్రాముఖ్యతపై సందేశం ఇచ్చారు.



### వివిధ క్రీడా పోటీలు..

పాఠశాల ప్రాంగణంలో పరుగు పందాలు, ఖో-ఖో, త్రో బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్, షాట్‌పుట్ వంటి వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు.

హౌస్ క్యాప్టెన్ల నాయకత్వం హౌస్ క్యాప్టెన్లు మరియు వైస్ క్యాప్టెన్లు నాలుగు రోజుల పాటు క్రమశిక్షణతో విద్యార్థులను నియంత్రిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించారు. వారి నాయకత్వాన్ని ఉపాధ్యాయులు మరియు ప్రిన్సిపాల్ ప్రశంసించారు.









### బహుమతుల ప్రదానం మరియు అభినందనలు..

చివరి రోజు విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల యాజమాన్యం విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపింది. ఈ క్రీడోత్సవాలు విద్యార్థులకు మంచి అనుభవాన్ని ఇచ్చాయని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.



# గీతం కబ్జా చేసినభూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

• క్రమబద్ధీకరణ కోసం కౌన్సిల్లో ఎజెండా పెట్టడాన్ని నిరసశిస్తూ జీవీఎంసీ వద్ద సిపిఐ, సిపిఎం ఆందోళన...

**విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్:** దొడ్డు దారిలో విపక్షాలు గొంతు నొక్కి, మీడియా కి అనుమతి లేదంటూ గంట లో గీతం భూముల కోసమే పెట్టిన కౌన్సిల్ ప్రజల హక్కులను కాలరాయడమేనని , ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని , అధికార బలం తో భారీ పోలీసు బందోబస్తు నడుము గ్రేటర్ విశాఖ పాలకవర్గ సమావేశాన్ని నిర్వహించడాన్ని విపక్షాలు, విశాఖవాసులు నిరసిస్తూ ఆందోళన చేశారు. విశాఖపట్నం ఎంపి, గీతం యూనివర్శిటీ యాజమాన్యం శ్రీభరత్ కబ్జా చేసిన 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని తక్షణమే స్వాధీనం చేసుకోవాలని సిపిఐ సిపిఎం పార్టీలు డిమాండ్ చేసాయి. ప్రభుత్వ భూములను, ప్రజల ఆస్తులను కబ్జాలు చేయడానికి, కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడంకోసం విశాఖ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించి శ్రీభరతను పార్లమెంట్ పంపలేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథశీ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎం పైడిరాజు, సిపిఐ సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శులు ఎస్.కె. రహిమాన్ , ఎం జగ్గునాయుడు లు విమర్శించారు. శుక్రవారం జీవీఎంసీ ప్రధాన గేటు వద్ద సిపిఐ సిపిఎం పార్టీలు సయుక్తంగా నిర్వహించిన ఆందోళన లో పై నాయకులు మాట్లాడుతూ ప్రజల ఆస్తులను రక్షించాల్సిన ప్రజా ప్రతినిధులు వారే విలువైన భూములు కాజేస్తే మాత్రం చూస్తూ ఊరుకొనేది లేదని, తక్షణమే ఆ భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. కౌన్సిల్ సమావేశంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి పాలకవర్గం కబ్జా చేసిన భూములను వెనుక్కుతీసుకోకుండా వాటిని క్రమబద్ధీకరించడంకోసం ప్రత్యేకంగా ఎజెండా పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. విశాఖపట్నం జిల్లా విశాఖ రూరల్ మండలం ఎండాడ, ఋషికొండ ప్రాంతంలో గీతం యూనివర్శిటీ, హాస్పిటల్లో మొత్తం 54.79 ఎకరాల భూమిని కబ్జాచేస్తే దానిని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదని ప్రశ్నించారు. విశాఖలో పంచగ్రామాల ప్రజలకు, గాజువాక ఇనాం పరిధిలో ఉండే పేదలకు, గెడ్డ, పోరంబోకు, ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకొని జీవిస్తున్న పేదల ఇళ్ళను ఈ ప్రభుత్వ క్రమబద్ధీకరణ చేయకుండా అన్యాయంగా, అక్రమంగా పోలీసులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని పెట్టి తొలగించడానికి పూనుకుంటోందని గుర్తుచేసారు. బాధ్యతగల ప్రజా ప్రతినిధి శ్రీభరత్ ప్రభుత్వ భూమిని కబ్జాచేసి



అక్రమ నిర్మాణాలకు పాల్పడితే ఎందుకు తొలగించరన్నారు. పేదలకు ఒక న్యాయం? రాజకీయ నాయకులకు, అధికారంలో ఉన్నవాళ్లకు ఒక న్యాయమా? అని నిలదీసారు. శ్రీభరత్ పై ల్యాండ్ గ్రాబింగ్ క్రింద పిడి యాక్ట్ పెట్టి అరెస్టు చేయకుండా పేదల భూములను రక్షించడానికి పోరాడుతున్న సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. అప్పలరాజుపై ఈ ప్రభుత్వం పిడి యాక్ట్ పెట్టి విశాఖ సెంట్రల్ జైల్లో నిర్బంధించందని విమర్శించారు. పైగా కౌన్సిల్ సమావేశానికి కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది మినహా ఏ ఒక్కరినీ వెళ్ళనీయకుండా అడ్డుకోవడం, మీడియా ప్రతినిధులను సైతం అనుమతించక పోవడాన్ని సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు. మీడియాను లోపలకు అనుమతించాలని, ఎంపి శ్రీభరత్ ను అరెస్టుచేయాలని, కబ్జాచేసిన భూములను స్వాధీనం చేసుకోవాలని జివిఎంసి ప్రధాన కార్యాలయం గేటువద్దకు తోసుకొని వెళ్ళి ఆందోళన ఉధృతం చేసారు. గేట్లు ఎక్కడానికి కార్యకర్తలు. ప్రయత్నం చేసారు. పోలీసులు, నాయకుల మధ్య వాగ్వివాదం, తోపులాటలు జరిగాయి. చివరకు మీడియాను పంపలేదు. పైగా సిపిఐ, సిపిఎం కార్పొరేటర్లు ఎ.జె. స్టాలిన్, బి గంగారావులు బయటకు వచ్చి మీడియాతో మాట్లాడ్డానికి ప్రయత్నం చేసినా పోలీసులు అనుమతించకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేయడమేనన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు పి.మణి, కె.వనజాక్షి, ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎం.మన్మధరావు, బి. జగన్, ఆర్.శ్రీనివాస్, వి. కృష్ణారావు, ఎన్. నాగభూషణం, బి.ఈశ్వరమ్మ, సి.ఎన్. క్షేత్రపాల్, బి.రమణి, ఎ. దేవుడమ్మ, ఆర్.ఎస్.ఎన్ మూర్తి, ఎ దేముడమ్మ ఎం.సుబ్బారావు, జి రాంబాబు, పి ఎస్ పద్మ, వి.నరేంద్రకుమార్, డి. అప్పలరాజు, బి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందించిన గంటా



**విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారికి శుక్రవారం ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో రూ.6.79 లక్షలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆనందపురం, భీమిలి, జీవీఎంసీ 4, 5, 6, 7, 98 వార్డులకు చెందిన 15 మంది లబ్ధిదారులకు రూ. 17 వేల నుంచి రూ. 2 లక్షల విలువైన చెక్కులిచ్చారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని గంటా ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, గరే గుర్నాథ్, పాసి నరసింగరావు, కోరాడ రమణ, నమ్మి రమణ, గరికిన ఎల్లయ్య, పంచదార్ల శ్రీనివాస్, పోతిన అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ, పాసి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు నిరసన

– అధ్యక్షులు మొల్లి హేమంత్ ఆధ్వర్యంలో....



**ఆరిలోవ, జనవరి 30, మేజర్‌న్యూస్:** గీతం విద్యా సంస్థల అధినేత విశాఖ ఎంపీ శ్రీ భరత్ విశాఖ గీతం సంస్థలు అక్రమ భూ దోపిడిని అరికట్టడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు ఆదేశాలతో 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణీ పర్యవేక్షణ లో,12వ వార్డు అధ్యక్షులు మొల్లి హేమంత్ అధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు సీనియర్ నాయకులు కన్నే టి సుబ్బారెడ్డి, సత్తి మందా రెడ్డి ,జ్యోతి ప్రకాష్ ,బంధం శీను ,మహిళా అధ్యక్షురాలు సుజాత ,మౌళి ,మురళి ,మోహన్ ,అర్జున్ ,వరహాల రావు సూర్య రావు ,రమణ, సత్యవతి ,శ్రీనివాస్ రెడ్డి ,ఒమ్మి వెంకట్ ,కిషోర్ రెడ్డి, ఏసు, జేమ్స్, దీపక్ పాల్గొన్నారు.

## రెండు మోటార్ సైకిల్స్ ఢీకొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

**ఆనందపురం, జనవరి 30, మేజన్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో బావిశెట్టి లక్ష్మణ(27) వెల్లంకి సమీపంలో గల గో కార్టింగ్ లో ఎలక్ట్రీషన్ గా విధులు నిర్వహిస్తూ తన మోటార్ సైకిల్ కు పెట్రోల్ నిమిత్తం పెద్దపాలెం వద్ద పెట్రోల్ బంకు లో పెట్రోల్ నింపుకొని తిరిగి గో కార్టింగ్ కు వస్తున్న సమయంలో ఆనందపురం నుండి తగరపువలస వైపు పల్సర్ బైక్ పై వేస్తున్న వ్యక్తి బావిశెట్టి లక్ష్మణ్ స్కూటీని ఢీకొనటంతో లక్ష్మనకు ముఖంపై దవడపై గాయాలు అవటంతో స్థానిక పోలీస్ వారి సహాయముతో అంబులెన్స్ ద్వారా తగరపువలస వద్ద గల అనిల్ నిరుకొండ హాస్పిటల్ లో చేర్పించారు బాధితుడు బావి శెట్టి లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిహెచ్ వాసు నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం ఏ ఎస్ ఐ ఎన్ వి రమణకి అప్పగించారు.






## మోటారు దొంగల కేసు ఛేదించిన కశింకోట పోలీసులు

**– ముగ్గురు నిందితులు అరెస్ట్**



**కశింకోట(అనకాపల్లి), జనవరి 30, మేజర్‌న్యూస్:** స్థానిక కశింకోట పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరుగుతున్న మోటార్ దొంగతనాల కేసులను సీఐ కశింకోట ఏ. స్వామి నాయుడు మార్గదర్శకత్వంలో సిబ్బంది విజయవంతంగా ఛేదించారు. కశింకోట పోలీస్ స్టేషన్ కేసు దర్యాప్తులో భాగంగా ఎస్.ఐ.లు పి. మనోజ్ కుమార్, లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం గోకివానిపాలెం గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహించగా ముగ్గురు నిందితులు పట్టుబడ్డారు. అరెస్టు అయిన నిందితులు కిల్లాడ గంగ రమణ (26 సం.) మల్లం గ్రామం, కర్రి సాయి కుమార్ (21 సం.) ఉప్పరపల్లి గ్రామం, వైబోయిన జానకి రామ్ (22 సం.) – మల్లం గ్రామం. విచారణలో నిందితులు కశింకోట మండలంలోని గోకివానిపాలెం, ఏ.ఎస్ పేట, అడ్డం, మోసయ్యపేట, అచ్చెర్ల గ్రామాలలో పొలాల్లో ఉన్న మోటార్లను దొంగిలించినట్లు నేరం ఒప్పుకున్నారు. వారి సమాచారం మేరకు బుచ్చయ్యపేట మండలం, మల్లం గ్రామం వద్ద మొత్తం 08 మోటార్లను రికవరీ చేయడమైంది. అలాగే ఒక హోండా యూనికాన్ మోటార్ సైకిల్, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో కానిస్టేబుల్లు డి. గోపీ, శ్రీనివాస్, మహేష్, లక్ష్మణ్, రాజశేఖర్, కె.ఎన్. మూర్తి కీలక పాత్ర పోషించారని పోలీసులు తెలిపారు. ఈ కేసులు పరిష్కారం కావడంతో మోటార్ దొంగతనాల వల్ల ఇబ్బందులు పడుతున్న రైతులు కశింకోట పోలీసులపై ఆనందం, కృతజ్ఞతలు వ్యక్తం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితులను అరెస్ట్ చేసి, తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు కశింకోట పోలీసులు వెల్లడించారు.

## తిక్కవానిపాలెం సముద్రంలో చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి



**పరవాడ, జనవరి 30, మేజర్‌న్యూస్:** మండలంలో గల తిక్కవానిపాలెం గ్రామానికి చెందిన దూడ ఎర్ర అప్పన్న (65) శుక్రవారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో తిక్కవానిపాలెం సముద్రంలో చేపల వేటకు వెళ్లి రాకాసి అలల తాకిడికి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు తోటి మత్స్యకారులు తెలిపారు. చేపల వేట నిర్వహిస్తున్న సమయంలో ఒక్కసారిగా భారీ అలలు తాకడంతో సముద్రంలో కొట్టుకుపోయిన అప్పన్న అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. మృతి దేహాన్ని ఒడ్డుకు చేర్చారు ఈ దుర్ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

## ముసుగులో భారీ అవినీతి



**– అనకాపల్లి ఉత్సవాలు జనము లేని జాతర – ప్రైవేట్ స్కూల్ నుండి విద్యార్థులను రప్పించి ఫోటోలు పాపం విద్యార్థులు నిలబడే ఉండిపోయారు : కొండకర్లలో ప్రభుత్వ వనరుల వృధా – ఉత్సవాల హంగామా కింద దాగిన నిజం ఈ సారి అచ్చురాయించింది**

**అచ్చుతాపురం, జనవరి 30, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ దగ్గర ఈ సంవత్సరం కొత్తగా నిర్వహించిన ప్రభుత్వ ఉత్సవాల్లో భాగంగా, మొదటి రోజు సందర్భంగా సాధారణ ప్రజలు లేనప్పటికీ, హాస్టల్లో ఉన్న స్కూల్ విద్యార్థులను ప్రత్యేకంగా రప్పించి హంగామా సృష్టించడం గమనార్హం. సాధారణ ప్రజలు పాల్గోనవచ్చు అని ఉత్సవాల పేరుతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం, వాస్తవానికి ప్రభుత్వ సొమ్మును వృథా చేయడానికి, మరియు కొన్ని వ్యక్తుల వ్యక్తిగత లాభాలను పొందడానికి మాత్రమే రూపొందించబడింది. స్టాళ్ల వద్ద అధిక రేట్లు విధించడం, డబ్బులు వసూలు చేయడం, అలాగే మొన్న నిర్వహించిన ఎమ్మెల్యే సంక్రాంతి సంబరాల్లో కోట్లలో లాభాలు పొందడం ఇదే తరం కార్యకలాపం. అత్యంత ఆందోళన కలిగించే అంశం, లాటరీలు, కోడి పందాలు, పేకాట వంటి జూదం కార్యక్రమాలు నిర్వహించడం. ఈ జూదంలో పాల్గొన్న వ్యక్తులు మరియు వారి కుటుంబాల ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టాలు కలిగాయి. మూడు రోజుల ఉత్సవాల పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం, కుటుంబాలను చిచ్చుపెట్టి, ఆర్థిక భయంకర పరిస్థితిలోకి రుద్దింది. స్థానికులు ప్రశ్నిస్తున్నట్టే, ఉత్సవాల పేరుతో ఇలాంటి అవినీతికి పాల్పడడం కేవలం సరదా వేడుక మాత్రమే కాక, సామాజిక నైతికతకు, ప్రభుత్వ ప్రతిష్ఠకు పెద్ద మచ్చ వేసిందని విమర్శిస్తున్నారు.

## పర్యాటక హబ్‌గా అనకాపల్లిని తీర్చిదిద్దుతాం

**: మంత్రి కందుల దుర్గేష్ – ముత్యాలమ్మపాలెం తీరంలో జరుగుతున్న అనకాపల్లి ఉత్సవ్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ – ఉత్తరాంధ్ర సంస్కృతికి అనకాపల్లి ఉత్సవ్ వేడుకలు అద్దం పడుతున్నాయని వెల్లడి**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 30, మేజర్‌న్యూస్:** విశాఖ ఉత్సవ్ లో భాగంగా అనకాపల్లి జిల్లా ముత్యాలమ్మపాలెం తీరంలో నిర్వహిస్తున్న 'అనకాపల్లి ఉత్సవ్' నిజమైన ప్రజా ఉత్సవంగా సాగుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు,ఎంపీ సీఎం రమేశ్, సహచర మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు గారు, సుందరపు విజయ్ కుమార్ లతో కలిసి పాల్గొన్న అనకాపల్లి ఉత్సవ్ లో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్ ఆద్యంతం ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రకృతి ఒడిలో, సుందరమైన సముద్రతీరంలో జరుగుతున్న ఈ వేడుకలు ఉత్తరాంధ్ర ఆచారాలను, సంస్కృతీ సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పేలా దిగ్విజయంగా సాగుతున్నాయన్నారు. అనకాపల్లి జిల్లా ఏర్పాటు తర్వాత జరుగుతున్న తొలి భారీ పర్యాటక ఉత్సవం కావడంతో స్థానికుల్లో, పర్యాటకుల్లో మిన్నంటిన ఉత్సాహాన్ని ఆయన కొనియాడారు.జిల్లా ఏర్పాటు తర్వాత మొట్టమొదటిసారిగా ఇంత ఘనంగా ఉత్సవాలు నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. సుందరమైన ముత్యాలమ్మపాలెం సముద్రతీరంలో ఈ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. అనకాపల్లి జిల్లా కేవలం పారిశ్రామికంగానే కాకుండా ఎంఎస్‌ఎంఈలకు, అద్భుతమైన వంటకాలకు, రుచులకు ఇలా ఎన్నో ప్రత్యేకతలకు పెట్టింది పేరు అని కొనియాడారు. విశాఖ ఉత్సవ్ లో భాగంగా అరకు ఉత్సవ్ ను కూడా అత్యద్భుతంగా నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దూరదృష్టితో రాష్ట్రంలో పర్యాటక రంగానికి పునర్వైభవం లభిస్తోందని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ ఉత్సవాల నిర్వహణ కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేస్తున్నామని, అనకాపల్లి జిల్లాను పర్యాటక హబ్‌గా మారుస్తామని హామీ ఇచ్చారు. ఇంతటి భారీ వేడుకను విజయవంతంగా నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధులను, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఇతర ఉన్నతాధికారులు, నిర్వాహక బృందాన్ని మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు.అనకాపల్లి ఉత్సవాలు కేవలం వినోదం కోసమే కాకుండా, ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి దోహదపడేలా రూపొందించబడ్డాయన్నారు. ఈ ఉత్సవ్ లో ఉత్తరాంధ్ర జానపద కళారూపాలకు పెద్దపీట వేయడం ఆనందంగా ఉందన్నారు.ఈ ఉత్సవాల ద్వారా అనకాపల్లి జిల్లాకు పర్యాటక చిత్రపటంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని, భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు తీస్తున్నాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రభుత్వ పాలనపై ప్రజల్లో పెరిగిన సంతృప్తికి, ఈ ఉత్సవాలకు పోటెత్తిన జనసందోహమే నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 'సూపర్ సిక్స్' హామీల తీరును, తద్వారా సామాన్యులకు చేకూరుతున్న లబ్ధిని ఆయన వివరించారు.ప్రజల్లో ఆనందం, సంతోషం నింపడమే తమ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని మంత్రి దుర్గేష్ అన్నారు. ఇప్పటికే విజయవాడ ఉత్సవ్, గండికోట ఉత్సవ్, ఫ్లెమింగో ఫెస్టివల్, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్ తదితర ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని ఆ పరంపరలోనే ప్రస్తుతం విశాఖ ఉత్సవాన్ని అందులో భాగమైన అరకు, అనకాపల్లి ఉత్సవాలను అద్భుతంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర కళా వైభవాన్ని చాటిచెప్పిన స్థానిక కళాకారులను, ప్రదర్శనలు ఇచ్చిన సినీ ఆర్టిస్టులను మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. అధికారులు, నిర్వాహకులు సమన్వయంతో పనిచేసి ఈ ఉత్సవాన్ని దిగ్విజయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఈ ఉత్సవాలను మరింత భారీ స్థాయిలో నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.




# పచ్చని ప్రగతి... కార్పోరేట్‌కు హారతి...







## ఐటీ కంపెనీల పేరుతో 3 వేల ఎకరాలపై ప్రభుత్వ కన్ను
## ఎయిర్‌పోర్ట్‌కు భూములిచ్చి తప్పు చేసామంటున్న రైతాంగం
## భోగాపురం భూములపై వీడని సందిగ్ధత

**భోగాపురం, జనవరి 31, మేజర్ న్యూస్ :** భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రావడం శుభ పరిణామమని అంతా అనుకుంటున్నా వేళ.. ఒక్కసారిగా ఉలిక్కిపడే ప్రకంపనలు ఈ ప్రాంతాన్ని తారెత్తిస్తున్నాయి. భోగాపురం మండలం అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చెందుతుందనుకున్నారే తప్ప చివరిగా తమ భూములే ఆవిరవుతాయన్న ఆలోచన కూడా ఊహించుకోలేదు. తెదేపా హయాంలో విమానాశ్రయానికి 15వేల ఎకరాలు అవసరమని అప్పట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించగా.. దాన్ని విరమించుకొని 5311 ఎకరాలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేశారు. అది కాస్త పోరాట ప్రతిఫలం ద్వారా 2,300 ఎకరాలకు కుదింపు చేయగా వాణిజ్యపరమైన అవసరాలకు మరో 500 ఎకరాలను ప్రభుత్వమే సేకరించింది. ప్రస్తుతం భోగాపురం తూర్పు, పడమర ఖండాలతో పాటు, ముంజేరు, నందిగాం, కోటభోగాపురం వరకు సుమారు 3వేల ఎకరాలు వరకు అవసరమంటూ కొన్ని సర్వే నెంబర్లతో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇది నిజమో అబద్ధమో తెలీదు గాని జిల్లాస్థాయి అధికారులే టాటా, ఐటి హబ్, పలు ప్రైవేటు యాజమాన్య సిబ్బందితో కలిసి నేరుగా ఆయా భూములను పరిశీలించిన విషయం అందరికీ తెలిసిందే. గత రెండు రోజుల క్రితమే నేరుగా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ కొందరు ఐటి యాజమాన్యంతో కలిసి భోగాపురం పరిసర ప్రాంతాల భూములను పరిశీలించారు. ఇదే క్రమంలో తమ భూములను ఇచ్చేదే లేదంటూ నేరుగా జేసీ ముందే వందల మంది రైతులంతా నిరసనలు వ్యక్తం చేశారు. మన భూమి.. మన హక్కు అనే నినాదంతో పార్టీలకు అతీతంగా నాయకులు, రైతులంతా చేతులు కలిపి కొందరు జిల్లా స్థాయి అధికారులను నేరుగా కలిసి మా భూములను కాపాడడంటూ వినతి పత్రాలు అందజేశారు. ప్రాణాలైనా అర్పిస్తాము కానీ మా భూములను ఇచ్చేది లేదంటూ రైతులంతా ఆందోళన బాట పడుతున్నారు. ఇటు భోగాపురంతో పాటు ముంజేరు, నందిగాం రైతులంతా ఒకే నినాదంతో ముందుకెళ్తూ ఏ ఒక్క ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు మా భూములపైకి వస్తే తరిమి కొడతామంటూ నినాదాలు చేస్తున్నారు. ఇక ఈ ఆందోళన బాట ఫలితం ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

# ప్రజలు సంతృప్తి చెందేవిధంగా వైద్య సేవలు

## - నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, జనవరి 30 మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేసి, సామాన్యులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని వైద్యాధికారులు, పీహెచ్‌సీ వైద్యులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చూడాలని, మెరుగైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు. ఐవిఆర్ఎస్ సర్వే పైనా సమీక్షించారు. రోగులు సంతృప్తి స్థాయి మెరుగుపడేలా సేవలను అందించాలని సూచించారు. మాతృ-శిశు మరణాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున క్షేత్రస్థాయిలో పారిశుధ్యంపై నిఘా ఉంచాలని, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్షలో డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.ప్రవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలే ముద్దు

# ప్రవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలే ముద్దు

**లక్క వరపు కోట, జనవరి 30 (మేజర్ న్యూస్) :** ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి ఇంగ్లీష్ విద్యా విధానం అమలు లోకి రావడం జరిగింది అని ఏ ఫీజుల భారం లేకుండా మంచి ఫలితాలు ప్రభుత్వ పాఠశాల ల విద్యార్థులు శాది స్తున్నారు అని ప్రవేటు పాఠశాలకు మీ పిల్లలను పంపించి వేలకు వేలు ఫీజులు కట్టి ఆర్థికంగా చితికి పోవొద్దు అని సూచిస్తూ కొట్యాడ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎచ్ ఏం జామి అప్పల నాయుడు ఆధ్వర్యంలో గ్రామాలలోని విద్యార్థుల తల్లి దండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు అలాగే 10వ తరగతి విద్యార్థుల చదువుపై తల్లి దండ్రులు కూడా ద్రుష్టి పెట్టాలి అని సూచిస్తూ శుక్ర వారం మండలంలోని పలు గ్రామాలలో ఉపాధ్యాయ బృందం పర్యటించి తల్లి దండ్రులకు పలు సూచనలు చేస్తున్నారు అలాగే కొట్యాడ పాఠశాలలో చదివిన విద్యార్థులు జిల్లా లో రెండో స్థానం లో నిలిచారు అని జిల్లాలో ఎన్నో ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలు ఉండగా కొట్యాడ కె మంచి ర్యాంకు వచ్చింది ఏంటి ఈ పాఠశాల లో విద్యా బోధన ఎలా ఉంటుంది అనేది తల్లి దండ్రులు తెలుసుకొని మీ పిల్లలను కొట్యాడ పాఠశాలలో చేర్పించండి అని విన్నప్తి చేశారు రాత్రి వేల కూడా పిల్లలు ఎలా చదువుతున్నారో తెలుసు కునేందుకు ఉపాధ్యాయులు వెళుతున్నారు అని ఇలా విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్న ఏకైక స్కూల్ కొట్యాడ జడ్పీ హైస్కూల్‌గా హెచ్ఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గుమ్మడి శ్రీనివాసరావు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పదో తరగతిలో శతశాతం ఫలితాలు సాధించాలి

## - మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్



**బాడంగి, జనవరి 30, మేజర్ న్యూస్ :** బాడంగి పీఎం శ్రీ జడ్పీ పాఠశాలను డివిజనల్ లెవల్ డెవలప్మెంట్ ఆఫీసర్ మండల ప్రత్యేక అధికారి ఎం. కిరణ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పదో తరగతి విద్యార్థుల తరగతులకు హాజరై వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించే దిశగా 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను పక్కాగా అమలు చేయాలని సూచించారు. తరగతులు, పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా కృషి చేయాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి 'రైజింగ్ స్టార్స్' నుంచి 'సైనింగ్ స్టార్స్'గా ఎదగాలని ప్రోత్సహించారు. అలాగే దివ్యాంగ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఇటీవల నిర్వహించిన సెల్ఫ్ అసెస్మెంట్ మోడల్ పరీక్షలో మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులు ఎం. హర్ష, ఏ. ప్రియాంక, ఎన్. స్నేహితలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం దత్తి సత్యన్నారాయణ, ఉపాధ్యాయులు రమేష్, శ్రీను, సుజాత, కొల్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పారాది విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలుపుదల: ఎఇ రఘు

**బొబ్బిలి, జనవరి 30: మేజర్ న్యూస్ :** బొబ్బిలి డివిజన్ పరిధిలో 33కెవి పారాది సబ్ స్టేషన్ లో కొత్తగా 11 కెవి బ్రేకర్ ఏర్పాటు చేయుటకు 31-01-26 శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలకు 24 గంటలు విద్యుత్ సరఫరా లైన్ ఏర్పాటు చేయుటకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును. అందువలన పారాది, మెట్టవలస నారాయప్పవలస, జి. సీతారాంపురం, కొత్తపెంట, గున్నతోతవలస విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుంది. ఇతర ప్రాంతాల నుండి అవకాశం ఉన్న ఏరియాలకు విద్యుత్ సరఫరా ఇవ్వబడును. అందుకు విద్యుత్ సరఫరా ఆగిన ప్రాంతాలలో వినియోగదారులు అందరూ సహకరించవలసినదిగా బొబ్బిలి ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ బి.రఘు తెలిపారు.

# కౌన్సిల్ రచ్చ రచ్చ..

## - మీడియాకు అవమానం
## - పోలీసులు ఓవరాక్షన్



విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్:

**ప్రతిపక్ష గొంతు నొక్కి..** మీడియా ప్రతినిధుల మెడలు పట్టి బయటకు తోసేసి.. కౌన్సిల్ సమావేశ మందిరానికి గడియలు పెట్టి.. గీతం ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణ అంశాన్ని ఆమోదించేశారు. అక్రమ భూ పందేరాన్ని అడ్డుకోడానికి ప్రయత్నించిన వైసీపీ, వామపక్ష కార్పొరేటర్లపై నోరెసుకొని పడిపోయి.. తోసేసి.. విశాఖ ఎంపీకి చెందిన యూనివర్సిటీకి భూతర్పణం చేశారు. మేయర్ సభా మర్యాదలు, ప్రొటోకాల్‌ను పక్కనపెట్టి.. అధికార బలంతో 15 అంశాలపై చర్చ లేకుండానే ఆమోదించేసినట్లు ప్రకటించి వెళ్లిపోయారు. జీవీఎంసీ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా పోలీసుల బలంతో, అధికారమదంతో కూటమి కార్పొరేటర్లు వ్యవహరించిన తీరు కౌన్సిల్‌కు మాయని మచ్చలా మిగిలిపోనుంది. గీతం యూనివర్సిటీ ఆక్రమించిన భూములను కట్టబెట్టడమే లక్ష్యంతో సభ్యుల పదవీ కాలం ముగుస్తున్న సమయంలో చివరి కౌన్సిల్ సమావేశాన్ని పెట్టినట్లు విపక్షాలు దుమ్మెత్తిపోస్తున్నాయి.

**పక్కా ప్లాన్‌తో..** గీతం భూముల క్రమబద్ధీకరణ అంశాన్ని ఆమోదించే విషయంపై పాలకపక్షం అవసరమైన అన్ని శక్తియుక్తులను వినియోగించింది. గీతం భూ ఆక్రమణల విషయంపై వైసీపీ, వామపక్ష నాయకులు ఇప్పటికే విమర్శలు చేస్తూ వస్తున్నారు. అజెండాలో చేర్చిన ఈ అంశాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. దీంతో కౌన్సిల్‌లో వైసీపీ సభ్యులు అడ్డుతగిలే అవకాశం ఉన్నందున్న కూటమి కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు ముందస్తు ప్లాన్‌తో కౌన్సిల్‌కు సిద్ధమయ్యారు. మేయర్ పీలా శ్రీనివాసరావు ఉదయం 9 గంటలకే ఎవరూ రాకముందే జీవీఎంసీకి చేరుకున్నారు. ముందు కూటమి ఎమ్మెల్యేలు, సీనియర్ కార్పొరేటర్లతో రహస్య మంతనాలు జరిపారు. అనంతరం కూటమి కారొపరేటర్లతో షాడో మీటింగ్ నిర్వహించారు. గీతం భూముల క్రమబద్ధీకరణ అంశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనైనా ఆమోదించి తీరాలని ముందే కార్పొరేటర్లను సిద్ధం చేశారు. అలాగే మరోవైపు అధికార బలంతో పోలీసులను రంగంలోకి దింపారు.

**మీడియాకు అవమానం..** కౌన్సిల్ సమావేశంలో ప్రవేశానికి జీవీఎంసీ ఒక రోజు ముందుగానే మీడియా పాసులు జారీ చేసింది. అయితే గీతం అంశాన్ని విపక్షలు అడ్డుకునే అవకాశం ఉందని పాలకపక్షం గ్రహించింది. మీడియా ముందు హడావుడి చేస్తే అది రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైపోతుందని భావించిన ఎమ్మెల్యేలు.. మీడియాను అనుమతించకూడదని మేయర్‌కు సూచించారు. దీంతో మేయర్ పీలా శ్రీనివాసరావు.. పోలీసులకు ప్రత్యేక ఆదేశాలిచ్చారు. మీడియా ప్రతినిధులను కౌన్సిల్ సమావేశమందిరంలోకి అనుమతించకూడదని చెప్పారు. ఈ విషయం తెలియని మీడియా ప్రతినిధులు, ఫొటో, వీడియో జర్నలిస్టులు ఎప్పటిలాగే కౌన్సిల్ సమావేశ మందిరంలోకి వెళ్లడానికి ప్రయత్నించారు. అయితే పోలీసులు ఓవరాక్షన్ చేశారు. పాసులు ఉన్నాయని చూపించినప్పటికీ.. కొంత మంది ప్రతినిధులను మెడపట్టి తోసేశారు. దీంతో పోలీసుల తీరుపై మీడియా ప్రతినిధులు నిరసన తెలిపారు.

### వైసీపీ కార్పొరేటర్లను తోసేసిన కూటమి సభ్యులు

ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశం ప్రారంభం కావాల్సి ఉంది. కానీ మేయర్.. ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లతో రహస్య మంతనాలు జరపడంతో సమయం దాటి పోయింది. 11.20కి మేయర్ కౌన్సిల్‌కు వచ్చారు. అప్పటికీ వైసీపీ ఎమ్మెల్సీలు బొత్స సత్యనారాయణ, కుంభా రవిబాబు, వరుదు కల్యాణితో పాటు వైసీపీ, వామపక్ష పార్టీల కార్పొరేటర్లు కౌన్సిల్‌లో సిద్ధంగా ఉన్నారు. ముందుగా ఇటీవల మరణించిన జీవీఎంసీ ఎస్ఈ గోవిందరావు మృతికి సంతాప తీర్మానం చేశారు. సాధారణంగా తీర్మానం అనంతరం అతడికోసం పార్టీల ఫ్లోర్ లీడర్లు మాట్లాడే అవకాశం ఇవ్వడం సాంప్రదాయంగా వస్తోంది. కానీ మేయర్ ఆ అవకాశం ఇవ్వలేదు. వెంటనే అజెండాను ప్రారంభించాలని ఆదేశించారు. వెంటనే వైసీపీ, వామపక్ష కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. గీతం భూముల క్రమబద్ధీకరణ అంశాన్ని అజెండా నుంచి తొలగించాలని కమిషనర్, మేయర్‌కు వినతిపత్రాలు ఇచ్చినా తొలగించకపోవడాన్ని ప్రశ్నించారు. అజెండాలో ఆ అంశాన్ని తొలగించి మిగిలిన అంశాలపై చర్చించాలని మేయర్‌పోడియం వద్ద నిలబడి పట్టుబట్టారు. ఇంతలో టీడీపీ కార్పొరేటర్లు గంధం శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావులు అక్కడకు చేరుకొని వైసీపీ కార్పొరేటర్లను తోసేశారు. దీంతో వైసీపీ సభ్యులు భల్ల లక్ష్మణరావుతో పాటు మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. అప్పటికీ వైసీపీ కార్పొరేటర్లు ఆందోళన విరమించకపోవడంతో మేయర్ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించకుండానే సీటులోంచి లేచి వెళ్లిపోయారు. సాధారణంగా సభ జరగని పక్షంలో వాయిదా వేస్తున్నట్లు చెప్పి వెళ్లడం సభా మర్యాదగా వస్తోంది. కానీ మేయర్ పీలా శ్రీనివాసరావు మాత్రం అలా చేయకుండా అకస్మాత్తుగా లేచి వెళ్లిపోవడం గమనార్హం. గంట తర్వాత వచ్చి వెంటనే అజెండాను చదవాలని, ఎవరూ అడ్డుతగిలినా ఆపొద్దని అధికారులను ఆదేశించారు. దీంతో 15 అంశాలను వరుసగా చదువుతుంటే.. ఆమోదించేస్తున్నట్లు ప్రకటించేశారు. ఇందులో 15 అంశంగా ఉన్న గీతం భూముల క్రమబద్ధీకరణ అంశం కూడా ఉంది. ప్రతిపక్షాలకు కనీసం మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా అన్ని ఆమోదించేశామంటూ, కౌన్సిల్ ముగిసిపోయిందంటూ మేయర్ లేచి వెళ్లిపోయారు. పాలకపక్షం తీరుపై వైసీపీ, వామపక్ష సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జీవీఎంసీ చరిత్రలో ఇంతటి దారుణాన్ని ఎప్పుడూ చూడలేదని, గీతంకు దౌర్జన్యంగా భూములు కట్టబెడుతున్న విషయం తెలయకుండా ఉండేందుకు మీడియాను అనుమతించకుండా గేట్లు మూసేసి ప్రతిపక్షాలను తోసేసి గీతం అంశాన్ని ఆమోదించడాన్ని తీవ్రంగా తప్పుబడుతున్నారు.

# ఆకర్షణీయ లాభాల మాటలు నమ్మొద్దు..

- వాట్సాప్, టెలిగ్రామ్ సూచనలతో మోసాలు
- క్రిప్టో పెట్టుబడులకు ముందు పూర్తి పరిశీలన అవసరం
- అనుమానాస్పద లావాదేవీలపై వెంటనే ఫిర్యాదు చేయాలి

**- సీపీ శంఖబత్రబాగ్చి**

**(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)**

"తక్కువ సమయంలో భారీ లాభాలు"అన్న మాటలు వినిపిస్తే అది పెట్టుబడి కాదు...మోసం అయ్యే ప్రమాదమని నగర పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి, ప్రజలను హెచ్చరించారు. క్రిప్టో కరెన్సీ పేరుతో అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకుని మోసగాళ్లు నకిలీ యాప్‌లు, ఫేక్ వెబ్‌సైట్లు, సోషల్ మాధ్యమాల లింకులతో డబ్బు కొల్లగొడుతున్నారని తెలిపారు.నగరంలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా ఈ మోసాల బారిన పడుతున్నారని, ఒక్కసారి డబ్బు పోతే తిరిగి రావడం చాలా కష్టమని సీపీ స్పష్టం చేశారు. మొదట నమ్మకం... తర్వాత మోసంక్రిప్టో పెట్టుబడుల పేరుతో మొదట చిన్న మొత్తాలకు లాభాలు చూపించి ప్రజల్లో నమ్మకం పెంచుతున్నారని, ఆ తర్వాత పెద్ద మొత్తాలు పెట్టుబడి పెట్టగానే యాప్‌లు మూసివేసి మాయమవుతున్నారని తెలిపారు. కొన్ని సందర్భాల్లో నకిలీ ఖాతాలు, తప్పుడు డాష్‌బోర్డ్‌లు చూపించి లాభాలు పెరుగుతున్నట్లు భ్రమ కలిగిస్తున్నారని వివరించారు.సోషల్ మీడియా వేదికలే మోసగాళ్లకు ప్రధాన ఆయుధంగా మారాయని సీపీ పేర్కొన్నారు.వాట్సాప్, టెలిగ్రామ్, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా లింకులు పంపి, గ్రూపుల్లో చేర్చి ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు.సోషల్ మీడియాలో కనిపించిందంతా నిజం కాదు అని స్పష్టంగా హెచ్చరించారు.లాభాలు ఖాయం అంటేనే ప్రమాద సంకేతం ఎలాంటి పెట్టుబడిలోనూ లాభాలు ఖాయం అన్న మాట ఉండదని, అలాంటి హామీలు ఇస్తే అది మోసానికి ముందస్తు సంకేతమని శంఖబత్ర బాగ్చి చెప్పారు. అధిక లాభాల ఆశే మోసగాళ్లకు బలం అవుతోందని వ్యాఖ్యానించారు.

### ప్రజలు తప్పక పాటించాల్సిన జాగ్రత్తలు

తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు అపరిచితుల లింకులపై క్లిక్ చేయకూడదు. పెట్టుబడుల విషయంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు బ్యాంకు వివరాలు,ఓటీపీలు ఎవరికీ ఇవ్వకూడదు అధికారికంగా గుర్తింపు ఉన్న వేదికలకే పరిమితం కావాలన్నారు.

### మోసపోతే ఆలస్యం చేయకండి..

క్రిప్టో మోసాలకు గురైన వారు ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సీపీ ప్రజలను కోరారు. సమయానికి సమాచారం అందితే నిందితులను గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యం నగర ప్రజల ఆర్థిక భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. క్రిప్టో కరెన్సీ పెట్టుబడుల విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.లాభాల ఆశలో పడకుండా, మీ సంపాదనను మీరు కాపాడుకోండి" అని ప్రజలకు సీపీ విజ్ఞప్తి చేశారు.

# ఉపాధి హామీ చట్టం రక్షణకై ప్రతిజ్ఞ

## పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ




**శృంగవరపు కోట, జనవరి 30, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ చట్టం పరిరక్షణకై ఉపాధి కూలీలు శుక్రవారం ప్రతిజ్ఞ చేశారు. పట్టణములోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఉపాధి కూలీలతో సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ప్రతిజ్ఞ చేయించారు అనంతరం ఆయన మాట్లాడుతూ. ఉపాధి హామీ చట్టంలో మహాత్మ గాంధీ పేరు తొలగించి జి రామ్ జి పేరుతో పథకంలని చట్టాలను మార్పు చేసి పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా మార్పులకు నిరసనగా దేశవ్యాప్తంగా ఆందోళనలో జరుగుతున్నాయని కేంద్రంలో ప్రభుత్వానికి మద్దతిచ్చి ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశపెట్టాలని వాము పక్షాలు కోరిక మేరకు చట్టం తీసుకొచ్చారని నేడు బిజెపి ప్రభుత్వం పథకంలో కోతలు పెడుతుందని. 125 రోజులు పని దినాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం భారాన్ని మోపే విధంగా మార్పు చేసిందని ఇదంతా కార్పొరట్లకు అనుకూలంగా పేదలను బానిసలు చేసే విధంగా మోడీ ప్రభుత్వం విధానాలు అవలంబిస్తుందని ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతిలో యధావిదంగా కొనసాగించే వరకు ప్రతి ఒక్క కార్మికుడు పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారని ఆయన అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి మద్దిల రమణ, చెలి కానీ ముత్యాలు, అర్జున్ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# జైలు శాఖ డీజీ పదవీ విరమణ లో అధికారుల ప్రశంసలు




**ఆరిలోవ, జనవరి 30, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్, కరెక్షనల్ సర్వీసెస్ శాఖలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, కరెక్షనల్ సర్వీసెస్ కు సేవలందించిన అంజని కుమార్ పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం ఋషికొండ బీచ్ రోడ్ లో గల సాయి ప్రియ రిసార్ట్స్ లో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమశీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంజని కుమార్ తమ సేవా కాలంలో కారాగార, కరెక్షనల్ సర్వీసెస్ వ్యవస్థలో చేపట్టిన పరిపాలనా సంస్కరణలు, క్రమశిక్షణ, ఆధునికీకరణ చర్యలు మరియు ఖైదీల పునరావాసానికి చేసిన విశేష సేవలను అదికారులు స్మరించుకున్నారు. ఆయన సమర్ధ నాయకత్వంలో ప్రిజన్స్ శాఖ అభివృద్ధి పథంలో ముందుకు సాగిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐ. శ్రీనివాసరావు ఎం బి బి ఎస్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, ఆంధ్రప్రదేశ్, ఎం. ఆర్. రవి కిరణ్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, కోస్టల్ ఆంధ్ర రేంజ్, రాజమహేంద్రవరం, ఎం. వరప్రసాద్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్, గుంటూరు రేంజ్ వారు మరియు ఇతర సీనియర్ అధికారులు, సిబ్బంది పాల్గొని డీజీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహాత్మునికి ఏపీఈపీడీసీఎల్ ఘన నివాళి



**విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్:** మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) కార్పొరేట్ కార్యాలయంలో మహాత్మునికి సంస్థ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. సీతమ్మధారలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ కాంశ్య విగ్రహానికి సంస్థ డైరెక్టర్లు టి.వనజ, టి.వి.సూర్యప్రకాష్, సిజీఎం లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఆపరేషన్స్ టి.వి.సూర్యప్రకాష్ మాట్లాడుతూ అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆచరణీయమని అన్నారు. కార్యక్రమంలో సీజీఎం లు వి.విజయలలిత, డి.సుమన్ కళ్యాణి, బి.అశోక్ కుమార్, ఎల్.మహేంద్రనాథ్, ఎల్.దైవప్రసాద్, ఎస్.విజయప్రతాప్, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పురపాలక సంఘ ఆదాయానికి శాపం

### - మున్సిపల్ విప్ దుర్గా శంకర్ పండా



పలాస, జనవరి 30, మేజర్ న్యూస్: పలాస కాశీబుగ్గ మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పురపాలక సంఘానికి రావలసిన ఆదాయానికి శాపంగా మారిందని మున్సిపల్ విప్ దుర్గా శంకర్ పండా ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్మన్ బల్ల గెరిబాబు అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ సర్వసభ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ దుర్గా శంకర్ పండా మాట్లాడుతూ మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్,ఐడిఎస్ఎంటి షాపింగ్ కాంప్లెక్స్ లో ఇప్పటికే అనేక షాపులు ఖాళీగా ఉన్నాయని వాటిని ఎందుకు భర్తీ చేయడం లేదని సభలో ప్రశ్నించారు. ఒకవేళ అధిక అద్దెలు వల్ల ఎవరు షాపులు తీసుకునేందుకు ముందుకు రావడం లేదని నిబంధనలు సవరించి వినియోగంలోకి తీసుకువస్తే ఖాళీగా ఉన్న షాపులు అన్ని భర్తీ అవుతాయని తద్వారా మున్సిపాలిటీ కి రావలసి ఆదాయం కూడా వస్తుంది అని దీనిపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. అలాగే కాశీబుగ్గ మీ సేవ,బస్టాండ్ పై కూడా నిర్మాణాలు చేపట్టి వాటిని అర్ధాంతరంగా విడిచి పెట్టాల్సిన పరిస్థితి ఏమొచ్చిందని ప్రశ్నించారు. మీ సేవ భవనం పై, బస్టాండ్ కాంప్లెక్స్ పై స్లాబ్ వరకు భవనాలు నిర్మించి మూడేళ్లుగా విడిచి పెట్టారని దీనిపై అధికారులు సమాధానం ఇవ్వాలని కోరారు.దీనికి రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమర్ మాట్లాడుతూ షాపింగ్ కాంప్లెక్స్ అద్దెలు విషయం లో ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 56 ప్రకారం పెంచిన అద్దెలు కారణంగా ఎవరూ ముందుకు రావడం లేదని,ఇదివరకు అద్దె ప్రాతిపదికన ఉన్న వ్యక్తులు కొంతమంది కోర్టును ఆశ్రయించారని దీనికి రెండు నెలల్లో పరిష్కారం లభిస్తుందన్నారు. అర్ధాంతరంగా ఆగిన భవనాల విషయంపై ఏఇ కిరణ్ మాట్లాడుతూ గత అధికారుల హయాంలో భవనాలు నిర్మించారని నిబంధనలు పాటించని కారణంగా రీజనల్ ఇంజనీరింగ్ అధికారులు అభ్యంతరాలు పెట్టారని కొత్తగా ఫైల్స్ పంపించి పరిష్కరిస్తామని అన్నారు. కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో గల పలు వీధులకు గతంలో కులం పేరుతో నామకరణాలు చేయడం అన్యాయమని దీనిపై జాతీయ మానవ హక్కుల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు వాటి పేర్లు శాశ్వతంగా తొలగించడం పట్ల అభినందించారు.తొందరలోనే అటువంటి పేర్లు ఉన్న వీధులకు జాతీయ నాయకుల పేర్లు గాని,ఆయా ప్రాంతాలలో గల కుల దేవతల పేర్లు గాని పెడితే బాగుంటుందని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. కౌన్సిలర్ జోగ త్రివేణి మాట్లాడుతూ తన వార్డులో పబ్లిక్ కుళాయిలు లేకపోవడంతో వార్డు ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇకనుంచి పబ్లిక్ కుళాయిలు ఉండవని ప్రభుత్వం నిర్ణయించిన డబ్బులు కడితే తక్షణం కులాయి కనెక్షన్లు ఇంటింటికి ఇస్తామని అన్నారు. పాలకవర్గం ఏర్పడి నాలుగు ఏళ్ళ పది నెలల కాలం పూర్తి అవుతుందని వార్డులలో చేసిన అభివృద్ధిపై చర్చించాలని మున్సిపల్ విప్ దుర్గా శంకర్ పండా కోరడంతో చైర్మన్ బల్ల గిరిబాబు దీనికి నిరాకరించారు.నిబంధనల ప్రకారం మినిట్ బుక్ లో ముందుగా సంతకాలు చేసిన తర్వాతే కౌన్సిల్ సమావేశం జరిగినట్లుగా భావించాలని ఆ తరువాత చర్చ జరిగితే బాగుంటుంది గిరిబాబు సలహా ఇవ్వడంతో ఇరువురు మధ్య కాస్త వాగ్వివాదం చోటుచేసుకుంది. అనంతరం సభ్యులు సర్ది చెప్పడంతో సభ సజావుగా జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోర బుజ్జి,కౌన్సిలర్లు కర్రి మాధవరావు, పిచ్చుక అజయ్, పప్పల ప్రసాద్ రెడ్డి, శార్వాన గీత, పోతనపల్లి ఉమా కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్తులు కబ్జా చేస్తే కేసులు తప్పవు

### : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**పలాస, జనవరి 30, మేజర్న్యూస్:** పలాస నియోజకవర్గానికి సంబంధించి ప్రభుత్వ ఆస్తులు ఎవరైనా కబ్జా చేసినట్లు రుజువు అయితే వారిపై కేసులు పెట్టడం తప్పదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు.శుక్రవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తో పాటు పలాస, మందస మండలాల్లో పర్యటించారు.ఈ సందర్భంగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తమపై కొన్ని వార్తాపత్రికల్లో ప్రచురితమైన నిరాధార ఆరోపణలను ఖండిస్తూ ప్రత్యక్ష కార్యాచరణకు దిగారు.వార్తాపత్రికల్లో ఆరోపించిన ప్రదేశాలకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ (జెసి), రెవెన్యూ మరియు ఇతర భూమి సంబంధిత ప్రభుత్వ అధికారులను స్వయంగా తీసుకువెళ్లి క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కబ్జాలు చేసిన వారిని వదిలేసి, తనపై కేవలం నిందలు మోపుతున్నారని ఎమ్మెల్యే శిరీష మండిపడ్డారు ఎన్నికైన రోజు నుండే పలాస అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నానని, నేను గానీ, నా అనుచరులు గానీ తప్పు చేసినట్లు మీ వద్ద ఆధారాలుంటే, వివరాలతో సహా చూపించండి. ఆ రోజే వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి నేను వెనుకాడను," అని స్పష్టం చేశారు. కేవలం కాగితంపై రాసినంత మాత్రాన ఆరోపణలు నిజం కావని, సాక్ష్యాధారాలు లేకుండా చేసే ఆరోపణలను న్యాయస్థానాలు కూడా నమ్మవని ఆమె హితవు పలికారు.

### - నిజాయితీ గల జర్నలిజానికి గౌరవం ఇవ్వండి

కొంతమంది తప్పుడు వార్తలు రాయడం వల్ల నిజాయితీగా పనిచేసే జర్నలిస్టుల గౌరవానికి కూడా భంగం కలుగుతోందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. “మీరు ఉన్నది ఉన్నట్టు రాయండి, మమ్మల్ని ప్రశ్నించండి. ఎక్కడ అభివృద్ధి జరగలేదో మీరు పేపర్లో వేసిన మరుసటి రోజే నేను అధికారులను తీసుకుని అక్కడికి వస్తాను. నా వల్ల అయితే ఆ పని పూర్తి చేస్తాను, లేదంటే నా నిస్సహాయతను మీ ముందే ఒప్పుకుంటాను,” అని ఆమె మీడియాకు విజ్ఞప్తి చేశారు.

### - అక్రమ కబ్జాలపై ఉక్కుపాదం



పలాసలో ఎక్కడైనా అక్రమ భూకబ్జాలు జరిగితే, పేర్లతో సహా వివరాలు అందించి రెవెన్యూ, పోలీస్ శాఖలకు సహకరించాలని ఆమె కోరారు. గతంలో జరిగిన అక్రమ కబ్జాలను కూడా వెలికితీసి, ఆ భూములను అర్హులైన పేదలకు పంచిపెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ ప్రక్రియలో ప్రజలందరూ సహకరించాలని కోరారు.

### - గ్రావెల్ మాఫియాకు అడ్డుకట్ట

అదేవిధంగా, నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ రవాణాపై కూడా ఆమె స్పందించారు. అధిక ఫీజుల కారణంగా చట్టబద్ధమైన క్వారీలకు అనుమతులు రావడం లేదని, ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. రెండు రోజుల్లో మైనింగ్ అధికారులతో సమావేశమై, సామాన్యులకు అందుబాటు ధరలో గ్రావెల్ లభించేలా, ప్రతి మండలానికి కనీసం ఒక క్వారీ అయినా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తనపై వస్తున్న ఆరోపణలను కేవలం మాటలతో కాకుండా, అధికారుల సమక్షంలో క్షేత్రస్థాయిలో పర్యటించి తిప్పికొట్టడం ద్వారా ఎమ్మెల్యే శిరీష తన ప్రభుత్వ పారదర్శకతను, జవాబుదారీతనాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో ఆర్డిఓ జి వెంకటేష్ తహసిల్దార్ టి కల్యాణ చక్రవర్తి తెదేపా నేతలు పీరికట్ల విటల్ రావు మల్లా శ్రీనివాసరావు లొడగల కామేశ్వరరావు గురుటి సూర్యనారాయణ గాలి కృష్ణారావు బడ్డ నాగరాజు మలిపెద్ది నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు

### - వంశధార ప్రాజెక్ట్ కమిటి చైర్మన్ అరవల రవీంద్ర




**శ్రీకాకుళం, జనవరి 30, మేజర్న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో ప్రముఖ వంశధార నదిపై ఉన్న గొట్ట బ్యారేజ్ లో వివిధ పనుల నిమిత్తం పదహారున్నర కోట్ల రూపాయలు విడుదల కావడం పట్ల వంశధార ప్రాజెక్ట్ కమిటి చైర్మన్ అరవల రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర మంత్రుల నుండి ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ లో కీలక అభివృద్ధి, మరమత్తుల గురించి పలు దఫాలుగా నీటి పారుదల శాఖకు, ముఖ్యమంత్రి దృష్టికి వినతుల రూపంలో పరిస్థితిని వివరించారు. వీటికి స్పందనగా... గొట్టా బ్యారేజి దిగువ ఆప్రాన్, వరదకట్టలకు రక్షణ చర్యలు చేపట్టేందుకు 16.49 కోట్ల రూపాయల విడుదలకు పరిపాలన అనుమతులు ఇస్తూ.. ప్రభుత్వం బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై స్థానిక చీఫ్ ఇంజనీరు క్షేత్ర స్థాయిలో పూర్తి పరిశీలన చేసి.. నిధుల వినియోగంపై ఒక ప్రాజెక్ట్ రిపోర్ట్ తయరుచేయ్యమని ఆదేశాలిచ్చింది. గొట్టా బ్యారేజి దిగువ వరధకట్టలు నిర్మాణం లేక, ఆప్రాన్ కోసం ఇటివల కాలంలో రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడులు విశ్వ ప్రయత్నం చేశారు. క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వానికి వివరించారు. ఈ నేపథ్యంలో నిధుల విడుదలకు మార్గం సుగమం కావడంతో వంశధార ప్రాజెక్ట్ కమిటి చైర్మన్ అరవల రవీంద్ర ఆనందం వ్యక్తం చేశారు. వరధకట్టలు, ఆప్రాన్ నిర్మాణం జరిగితే అతివృష్టి సమస్యను సులభంగా అధిగమించి.. ప్రాజెక్ట్ దిగువ ప్రాంత భూములు మంచి దిగుబడులు సాధించే అవకాశం ఉందని తెలిపారు.

## వీధి ప్రజల సొంత డబ్బులతో సమస్య పరిష్కారం

### - పట్టించుకోని నాయకులు - చిన్న పనులను పక్కన పెట్టిన ప్రభుత్వాలు - ఎన్నో సంవత్సరాల నుండి వీధి వాసుల పడుతున్న సమస్యకు విముక్తి





**టెక్కలి, జనవరి 30, మేజర్న్యూస్:** వీధి ప్రజల సొంత డబ్బులతో రహదారి మధ్యలో ఉన్న మురికి నీరు సమస్య పరిష్కారంతో స్థానికులకు విముక్తి కల్పించారు. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ నగర్ కాలనీలో 9వ లైన్ వీధిలో కొన్ని సంవత్సరాలు క్రిందట రహదారి నిర్మాణం చేపట్టారు. ఆ నిర్మాణంలో అధికారులు పరిశీలించకపోవడంతో కాంట్రాక్టర్ సరిగ్గా రహదారి పనులు చేయకపోవడంతో అక్కడక్కడ గుంతలులా మారి మురికి నీరు నిల్వ ఉండిపోయేది. అయితే దీనిపై ఉన్నత అధికారులకు మరియు రెండు ప్రభుత్వాలకు ఎన్నిసార్లు వీధివాసులు మొరపెట్టుకున్న తమ సమస్య మాత్రం పరిష్కరించలేదు. ఈ మధ్యకాలంలో ఆ రహదారి మధ్యలో ఉన్న మురికి నీరు వలన వీధివాసులు తరచూ అనారోగ్యానికి పాలవుతూ... ఎన్నో ప్రమాదాలు జరిగి అదే వీధిలో ఉన్న కార్మికులకు దెబ్బలు తగిలిన పరిస్థితులు ఎన్నో ఉన్నాయి. అదే కాకుండా ఇటీవల ఐదు రోజుల క్రితం ఒక వ్యక్తికి కాలు విరిగి మంచాన పడే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యపై పలు పత్రికల్లో వచ్చినప్పటికీ సమస్య ఎన్నటికీ పరిష్కరించకపోవడంతో వీధిలో ఉన్న కొంతమంది ప్రజలు తమ సొంత డబ్బులతో ఆ మురికి రహదారి పనులను చేపట్టుకునే పరిస్థితి వచ్చింది. ఏ ప్రభుత్వం వచ్చినా తమ ఓటు హక్కులనే వినియోగించుకుంటున్నారే తప్ప స్థానిక ప్రజలు సమస్యల గురించి ఏ ఒక్కరూ పట్టించుకోవటం లేదని, ఈ సందర్భంగా వారు దిగులు చెందుతున్నారు. అదే వీధికి ఇప్పటివరకు వీధి డ్రైనేజ్ కాలువ లేదని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ నాయకులు మరియు ఉన్నత అధికారులు స్పందించి ఈ 9వ లైన్ వీధికి డ్రైనేజ్ కాలువ నిర్మించాలని స్థానిక వీధివాసులు కోరుకుంటున్నారు.




## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని కలిసిన ఎమ్మెల్యే నిమ్మక



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విశాఖపట్నం పర్యటనలో భాగంగా పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసారు. పాలకొండ పట్టణంలోని సమస్యల పరిష్కారం కోసం, నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు సంబంధించి వివరాలను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తెలిపారు. పాలకొండ పట్టణంలోని ప్రధాన సమస్యలైన డంపింగ్ యార్డు, రహదారుల విస్తరణ కోసం ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరితగతిన నిధులు, అనుమతుల కోసం ఎమ్మెల్యే నిమ్మక జయ కృష్ణ కోరారు. దీనిపై పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి తొందరలోనే అన్ని పనులు చెప్పడదామని హామీ ఇచ్చారు. గిరిజన నియోజకవర్గం అయిన పాలకొండలో పర్యటించాలని ఎప్పటినుండో అనుకుంటున్నానని తొందరలోనే పాలకొండలో పర్యటిస్తానని నిమ్మక జయకృష్ణకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు.

## డోలి రహిత గ్రామాలే లక్ష్యం

**- ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్**



**సీతంపేట (మేజర్ న్యూస్) :** సీతంపేట ఐటిడిఏ పరిధిలోని అన్ని గ్రామాలను డోలి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ అన్నారు. శుక్రవారం ఉదయం ఆయన సీతంపేట మండలంలోని ఎగువ ద్వారబంధం, నడిమి ద్వారబంధం, దిగువ ద్వారబంధం గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఆ గ్రామాలకు ఉపాధి హామీ నిధులతో మంజూరైన రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. 40 లక్షల రూపాయలతో రోడ్డు పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. అదే విధంగా గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా గిరిజన ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని గిరిజన గ్రామాలకు అంబులెన్స్ వచ్చేలా రహదారి నిర్మాణాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమాదేవి, డి ఈ ఈ నాగభూషణ్ , తహసిల్దార్ శ్రీ కన్య, ఎస్సై అమ్మన రావు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో అన్ని సమస్యలు పరిష్కరిస్తాం

**- 30 వార్డులలో 100 పనులు మంజూరయ్యాయి - అన్ని పనులు ఒకేసారి ప్రారంభిస్తాం**

**- 22వ వార్డు పర్యటనలో మాట్లాడిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**







**పార్వతీపురం, జనవరి 30, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మున్సిపాలిటీలో గల అన్ని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. శుక్రవారం 22వ వార్డులో పర్యటించారు. ఉదయం 6 గంటలకే వార్డులో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి తమ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు, శానిటేషన్, డ్రింకింగ్ వాటర్, రోడ్లు తదితర సమస్యలతో పాటు మరికొన్ని కొత్త సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి పాలనలో ఏం జరిగిందో ప్రజలందరికి తెలుసని అన్నారు. వార్డులోని సమస్యలను గుర్తించడానికి ఈరోజు ఈ వార్డు పర్యటన చేయడం జరిగిందని, పాత సమస్యలతో పాటు మరికొన్ని కొత్త సమస్యలు నా దృష్టికి వచ్చాయని, వాటిని పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.

పార్వతీపురం మున్సిపాలిటీకి 100 పనులు మంజూరు చేయడం జరిగిందని, ఈ పనులన్నింటికీ ఒకేసారి శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి వార్డులో పర్యటించి కొత్త సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తామ న్నారు. ఇప్పటికే నాలుగు కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. వార్డు పర్యటనలో నాతోపాటు మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్, సానిటరీ అధికారులు, ఇతర విభాగాల అధికారులందరూ పర్యటించడం జరుగుతుందని, వార్డుల్లో గుర్తించిన సమస్యలన్నీ మార్చి నెలాఖరు లోపు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో కనీవినీ ఎరుగని రీతిలో మున్సిపాలిటీ నుంచి మెజార్టీ వచ్చిందని, కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రజలందరికీ అండగా ఉంటుందని అన్నారు. అలాగే డంపింగ్ యార్డ్ ను కూడా తరలించడం జరుగుతుందని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధంగా ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని, అలా వేరు చేసే చెత్తను వీధుల్లోకి వచ్చే పారిశుధ్య కార్మికులకు అప్పగించాలని ప్రజలను సూచించారు. వీదుల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందని, ఆ విధంగా ఒక ప్రణాళిక సిద్ధం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, కౌన్సిల్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి నేతలకు బుద్ధి ప్రసాదించాలి

**- ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్,మాజీ ఎమ్మెల్యే కళావతి**



**పాలకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని కూటమి నేతలకు మంచి బుద్ధిని ప్రసాదించాలని పట్టణంలోని వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు శనివారం నిర్వ హిస్తా మని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి పేర్కొన్నారు. విలేకరుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. తిరుపతి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్, కూటమి నేతలు చేసిన నీచమైన విష ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జీషీట్లో స్పష్టమైంద న్నారు. కోర్టులో నిజాలు తెలిసి నప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను కూటమి నేతలు గాయపరుస్తున్నారని ఎద్దేవా చేశారు. పట్టణంలోని కార్గిల్ సెంటర్ వద్ద ఉన్న వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్య క్రమానికి వైకాపా శ్రేణులు పెద్ద ఎత్తున హాజరుకావాలని విక్రాంత్, కళావతి పిలుపునిచ్చారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ



**బలిజిపేట జనవరి 30 (మేజర్ న్యూస్) :** ప్రపంచ కుష్టి వ్యాధి నిర్మూలన దినోత్సవం లో భాగంగా మండలంలో గలవిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ బి,రేవతి డాక్టర్ జి రిషికుమార్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు ప్రధాన వీధుల్లో నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు స్పర్శ లేని మచ్చ కుష్టి వ్యాధి కావచ్చుని ఒంటిపై అలాంటి మచ్చలు ఉంటే వెంటనే వైద్యాధికారులను సంప్రదించాలన్నారు.కుష్టి వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి మందులు వాడుకుంటే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చు అన్నారు. అందరూ అవగాహన కలిగి ఉండి సకాలంలో వైద్య సేవలు పొందాలన్నారు.

## గ్రామీణ ప్రజలకు నష్టం చేసే విబిజీ రాంజీ ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలి



**సీతానగరం జనవరి 30 (మేజర్ న్యూస్) :** వికసిత్ భారత్ గ్యారంటీ రాజ్ గార్ అజీవిక మిషన్ గ్రామీణ(వి బిజిఆర్ఏఎన్‌జి) అనే కొత్త ఉపాధి చట్టాన్ని రద్దు చేసి పాత ఉపాధి చట్టం (ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) పునరుద్ధరించాలని సిఐటియు నాయకులు మండల కార్యదర్శి గవర వెంకటరమణ తహసీల్దార్ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహం ముందు నివాళులర్పించి, అనంతరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుందామని, నిడగళ్లు గ్రామం, పెద భోగిల హడ్కో కాలనీ, సీతానగరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద, బుడ్డిపేట,చినభోగిల గ్రామాల్లో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి రెడ్డి వేణు మండల నాయకులు గవర వెంకటరమణ, ఆర్.రాము మాట్లాడారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి చట్టం వలన ప్రతి ఒక్కరికి ఉపాధికలిగింది, వలసలు నివారించబడ్డాయి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగింది. దీనివలన రాష్ట్ర ఆదాయం పెరిగి సంక్షేమ పథకాల అమలకు వీలు కలిగేది కొత్తగా వచ్చిన విబిజి రామ్‌జి ఉపాధి చట్టం వలన రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధులు ఉపాధి కూలీలకు వేతనాలు సమకూర్చాలి పేద రాష్ట్రంలో నిధులు సమకూర్చలేక ఉపాధి పథకాన్ని నిర్వీర్యం అవుతుంది కావున ఉపాధి చట్టాన్ని రక్షించుకో వడం కోసం అందరము కలిసి పోరాడాలని అన్నారు. వామ పక్షాల మద్దతు తో కాంగ్రెస్ గవర్నమెంట్ ఏర్పడి 2005లో గ్రామాల్లో వలసనివారణ కొరకు, ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని తీసుకొచ్చారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే చట్టాలు ఉంచకుండా బడా బాబులకు, భూస్వాములకు, పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విధానాలను రూపొందిస్తూ ప్రజలకు తీరని అన్యాయం చేస్తుంది. భూస్వాములకు పెత్తందారులకు కూలీలు కొరతని ఉపాధి చట్టాన్ని నిర్వీర్యం చేస్తుంది, కార్పొరేట్ సంస్థల లాభాల కోసం కార్మిక చట్టాలను మారుస్తుంది అని అన్నారు ఈ ప్రజా ,కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడం కోసం ప్రజలందరూ సంతకాలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయుకులు ఆర్, రాము,బి, అప్పారావు, జి. జ్యోతి, వై.శాంతి, నక్క త్రినాధ్, టి.రమేష్, జె.గౌరు, యస్.పోలీస్, వై.రామారావు ఆర్.సింహాచలం, పి.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు




తెర్లాం జనవరి 30 (మేజర్ న్యూస్) : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక తాసిల్దార్ జి. హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వ హించారు. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ఆరుబయట ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ జి హేమంత్ కుమార్ మహాత్మా గాంధీ సేవలను ఆయన కొనియాడారు. ఈనాడు భారతీయులు స్వేచ్ఛ స్వాతంత్ర్యంతో జీవనాల సాగిస్తున్నారంటే అది మహాత్మా గాంధీ తెచ్చిన స్వాతంత్ర్య ఫలితమేనని ఆయన సేవలను మరొకసారి శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో ఉపతాహసిల్దార్ గొంగాడ సత్యనారాయణ ఆర్ ఐ ఎం కృష్ణమూర్తి నాయుడు తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## "స్పర్శ" లెప్రసీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

### – సకాలంలో మందులు వాడితే నివారణ



పూసపాటిరేగ, జనవరి 30 (మేజర్ న్యూస్) : ఒకప్పుడు కుష్టి వ్యాధి అంటరానిది, ప్రమాదకరమని సమాజంలో వ్యాధిగ్రస్తులకు చిన్న చూపు ఉండేదని, తాజాగా కుష్టు వ్యాధి వచ్చిన వారు సకాలంలో మందులను విని యోగిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని రిలువలస వైద్యాధికారి రాజ్ కుమార్ అన్నారు. మండలంలోని పూసపాటి రేగ మండలం పంచాయతీ గొల్లపేట గ్రామంలో స్పర్శ కార్యక్రమంలో భాగంగా లెప్రసీ వ్యాధిపై అవగాహనా కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమం లో సర్పంచ్ ప్రతినిధి పతివాడ శ్రీనువాసరావు ఆధ్వర్యంలో రెల్లివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజ్ కుమార్ ప్రజలకు లెప్రసీ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. వ్యాధిలక్షణాలు వివరించి వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష లేకుండా వారికి గౌరవం కల్పించాలని అభ్యర్థించారు లెపర్సీ వ్యాధి అనేది గతంలో ప్రమాదకరమని ప్రజలు భావించే వారిని, కుష్టి వ్యాధి సోకిన వారికి సమాజంలో చిన్న చూపు కూడా ఉండేదని, తాజాగా కుష్టి వ్యాధికి సరైన మందులు రావడం వలన వాటిని సకాలంలో వినియోగిస్తే వ్యాధి పూర్తిగా తగ్గు ముఖం అవుతుందని వైద్యాధికారి రాజకుమార్ వ్యక్తం చేశారు వ్యాధి గ్రస్తులకు బలమైన పౌష్టికాహారం కోసం కొంతమేర పారితోష్కారిని కూడా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కుష్టి వ్యాధిపై అవగాహనా ర్యాలీ



లక్కవరపు కోట, జనవరి 30 (మేజర్ న్యూస్) : మండలంలోని దాసులు పాలెం గ్రామంలో శుక్రవారం కుష్టి వ్యాధి నివారణపై అవగాహనా ర్యాలీ ఎల్.కోట పిహెచ్‌సి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం శుక్రవారం కుష్టి వ్యాది అవగాహన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం జనవరి 30/1/26 నుండి ఫిబ్రవరి 13/2/26 తేది వరకు అన్ని గ్రామలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కుష్టి వ్యాధికి ట్రీట్మెంట్ వుందని కుష్టి వ్యాధి గ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదని వ్యాధి లక్షణాలు, ఎలా నివారణ అవుతుందనే విషయాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

# పదవీ కాలం ముగుస్తుంది సమస్యలు పరిష్కరించండి

### – సర్వసభ్య సమావేశంలో సభ్యులు డిమాండ్




నెల్లిమర్ల, జనవరి 30, మేజర్ న్యూస్ : పదవీ కాలం ముగుస్తుంది గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని పలువురు సర్పంచులు కోరారు. ఎంపీడీఓ కార్యా లయంలో ఎంపీపీ అంబళ్ళ సుధారాణి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్సీ సురేష్ బాబు హాజరయ్యారు. మరో నెలలో పదవీకాలం ముగుస్తుందని గ్రామాల్లో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని సర్పంచులు కోరారు. గ్రామంలో కొత్త విద్యుత్ స్తంభాలు వేయాలని టెక్కలి సర్పంచి సోమునాయుడు, గుషిణి ఎంపీటీసీ సభ్యురాలు చనమల్లు స్వాతి విద్యుత్ శాఖ ఎఇ నాగేశ్వరరావుని కోరారు. ఉన్నతాధికారులకు సమస్యను తెలియజేస్తానని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖపై జరిగిన చర్చలో రైతులకు సరిపడు యూరియాను అందించలేకపోయారని పలువురు సభ్యులు ప్రశ్నించారు.

పంటలు వేయనివారికి కూడా యూరియా సరఫరా చేయడం వల్ల ఈ దుస్థితి వచ్చిందని చెప్పారు. యూరియా వచ్చేటప్పుడు వ్యవసాయశాఖ సిబ్బంది ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వలేదని గొర్లిపేట సర్పంచి పరశినాయుడు అన్నారు. మండలానికి 700 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా కేవలం 410 టన్నులు వచ్చిందని చెప్పారు. అందుకే యూరియా కొరత ఏర్పడిందని ఏఓ శ్రీలక్ష్మి సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్సీ సురేష్ బాబు మాట్లాడుతూ తారకరామ ప్రాజెక్టు ముంపు గ్రామం సారిపల్లి గ్రామస్తులకు ఉపాధి పనులు కల్పించాలని, దీనిపై కలెక్టర్ కి వినతిపత్రం అందించామని చెప్పారు. దీనిపై స్పందించిన ఏపీఓ రామారావు గ్రామంలో పనికల్పించడానికి చేపల చెరువులు తవ్విస్తామని సమాధానం ఇచ్చారు. రెవెన్యూ శాఖపై జరిగిన చర్చలో భూ రీసర్వే గ్రామాలలో సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టామని తహశీల్దార్ శ్రీకాంత్ అన్నారు. ప్రస్తుతం కొండగుంపాంలో విఆర్ ఓల బృందం సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని చెప్పారు. రైతులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కోర్టు కేసులు, కుటుంబ సమస్యలు ఉన్నవి తప్ప మిగతా జాయింట్ ఖాతాలు తొలగిస్తామని చెప్పారు. సమావేశంలో ఎంపీడీఓ రామకృష్ణ రాజు, డిప్యూటీ ఎంపీడీఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులపై మోడీ ప్రభుత్వం దాడి



నెల్లిమర్ల, జనవరి 30 (మేజర్ న్యూస్) : మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులపై తన దాడిని తీవ్రతరం చేసిందని, ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు అన్నారు. నెల్లిమర్లలో గురువారం రాత్రి అమర వీరుల వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దీనిలో భాగంగానే కేంద్రం నాలుగు లేబర్ కోడ్లును అమలు చేస్తోందని చెప్పారు. కూటమి ప్రభుత్వం మరొక అడుగు ముందుకేసి 8 గంటల పనిని 10 గంటలకు పెంచుతూ జీఓను తెచ్చిందన్నారు.

మహిళా కార్మికులను రాత్రి వేళల్లో ప్రమాదకరమైన పని స్థలాలలో పనిచేయడానికి అనుమతులిచ్చిందన్నారు. ఒక వైపు కార్మిక హక్కులపై దాడులు చేస్తూ మరొక వైపు కార్పొరేట్ కంపెనీ యజమానులకు అనుకూలంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని చెప్పారు. విశాఖపట్నంలో పెట్టుబడుల సదస్సు నిర్వ హించి కార్పొరేట్ కంపెనీలకు రూపాయికే ఎకరా భూమిని కేటాయిస్తాని ప్రకటించా రని చెప్పారు. వైసిపి హయాంలో విద్యుత్ ఛార్జీలను భారీగా పెంచే స్మార్ట్ మీటర్లు పగలగొట్టడానికి పిలుపునిచ్చిన చంద్ర బాబు, ఇప్పుడు స్మార్ట్ మీటర్లను దౌర్జన్యంగా ప్రభుత్వం బిగించడం దారుణ మన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్ టియు రాష్ట్ర నాయకులు యం. గోపాలం ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గీత మాట్లాడారు. నెల్లిమర్ల అమరవీరుల పోరాట స్ఫూర్తిని స్వీకరించి కంకణబద్ధులు కావాలని ఐఎఫ్ టియు జిల్లా ఉపాధ్యక్షుడు కాళ్ళ అప్పలసూరి, అధ్యక్షుడు నామాల తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి మద్దిల అప్పలనాయుడు అన్నారు. కార్యక్రమంలో పిఒడబ్ల్యు రాష్ట్ర నాయకులు వెంకటలక్ష్మి పార్వతి ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు మల్లేష్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర నాయకులు బి రామకృష్ణ, డి ఏడుకొండలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ సిద్ధాంతాలు, ఆశయాలు స్ఫూర్తిదాయకం



గుర్ల,(గరివిడి) జనవరి 30 మేజర్ న్యూస్ : జాతిపిత మహాత్మా గాంధీ సిద్ధాంతాలు ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం కావాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు వివి.ఎస్ఎస్ గుప్తా తెలిపారు.శుక్రవారం మహాత్మాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని స్థానిక వాసవి ఆలయం వద్ద ఉన్న మహాత్ముని విగ్రహానికి గరివిడి ఆర్యవైశ్య సంఘం సభ్యులంతా కలిసి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వివిఎస్ ఎస్ఎస్ గుప్తా మహాత్ముని జీవిత విశేషాలు వివరిస్తూ తెలుసుకోవాలని సూచించారు. స్వాతంత్రం సాధించిన నాయకులలో గాంధీ అగ్రగన్యుడని అందుకే ప్రజలు అతన్ని మహాత్ముడని జాతిపిత అని గౌరవిస్తారని సత్యం అహింసలు గాంధీ గారు నమ్మే సిద్ధాంతములను స్వాతంత్ర పోరాటంలో జైలుకు వెళ్లారని స్వాతంత్రానంతరం 1948 జనవరి 30వ తేదీన నాధూరామ్ గాడ్సే కాల్చి చంపాలని అందుకే ఆ దినాన్ని మాతృభూమి సేవా దినంగా భావిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నేతలు ఎస్ మురళి,జె సత్య రావు, అప్పలరాజు పాండురంగ నరేష్, ఐవిఎఫ్ గరివిడి మండల అధ్యక్షులు అమరా సతీష్, కోశాధికారి అమరా శంకర్రావు తదితరులు పాల్గొని ఘననివాళ్లు అర్పించారు.

# మహాత్ముని బాట ఆదర్శం



### – రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు

విజయనగరం , జనవరి 30: మేజర్ న్యూస్ : దేశ స్వాతంత్ర్య సాధనలో జాతిపిత మహాత్మ గాంధీ పాత్ర చిరస్మరణీయమని రాష్ట్ర ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా విజయనగరం పట్టణంలోని కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి డాక్టర్ డివిజి శంకరరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సముపార్జనలో ఉప్పు సత్యాగ్రహం, మొదలుకొని అనేక సందర్భాలలో ఎంతోమందిలో చైతన్యం నింపి శాంతియుత మార్గంలో దేశ స్వాతంత్ర్యానికి బాటలు వేశారన్నారు.

# "స్పర్శ" లేప్రోసీ (కుష్టు) వ్యాధిపై అవగాహన కార్యక్రమం

## – కుష్టు వ్యాధి గ్రస్తులుపై వివక్ష చూపరాదు : వైద్యాధికారి డా.గోపాలకృష్ణ




కొత్తవలస, జనవరి 30 (మేజర్ న్యూస్) : మండలంలో వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల డా" బి. ఆర్. అంబేద్కర్ గురుకులం లో వైద్యాధికారి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఎన్.వి.ఎస్.లక్ష్మీ సమక్షంలో విద్యార్థిని లకు కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించినట్లు నోడల్ పర్సన్ ఈశ్వరరావు తెలిపారు. జాతి పిత మహాత్మా గాంధీ కుష్టు రోగుల పట్ల ఆయన చేసిన సేవలు, చూపిన ప్రేమ, ఎనలేనివి అని దాని జ్ఞాపకార్థం వర్ధంతిని కుష్టు వ్యాధి వ్యతి రేఖ దినోత్సవంగా జరుపుతారని తెలిపారు. జనవరి,30 నుండి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధి పక్షోత్సవాలు జరుపు తారని తెలిపారు." వివక్షను అంతం చేయడం, గౌరవాన్ని కాపాడడం నినాదం తో అవగాహన కల్పించారు. కుష్టు వ్యాధి మైకోబాక్టీరియమ్ లెప్రే అనే బాక్టీరియమ్ వలన వస్తుందని, చర్మం పై రాగి రంగులో గాని, గోధుమ రంగులో గానీ స్పర్శ లేని మచ్చలు ఉంటే కుష్టు వ్యాధిగా అనుమానించవచునని తెలిపారు. కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే అంగవైకల్యం రాదని తెలిపారు. చెవులుపై వీపు పై నొప్పిలేని బొడిపెలు, చేతులు, కాళ్ళు తిమ్మిర్లు కలిగి ఉండడం, కాళ్ళు వంకర్లు తిరిగి ఉండడం, చల్లని, వేడి వస్తువులు గుర్తించలేకపోవడం కను రెప్పలు మూత పడక పోవడం వంటి లక్షణాలు కనబడితే వెంటనే దగ్గరలో ఉన్న ఆరోగ్య కార్యకర్త, ఆశ కార్యకర్తను సంప్రదించాలని తెలిపారు. కుష్టు వ్యాధి నివారణకి యం.డి.టి.(వీణు) మందు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా దొరుకుతుందని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాధవి, ఈ.ఓ.నరసింహరావు, హెచ్.వి.పద్మావతి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఏ.ఎన్.ఎం. లక్ష్మీ, స్టాఫ్ నర్స్ దీప, ఉపాధ్యాయులు, ఆశ వర్కర్ వరలక్ష్మిలు పాల్గొన్నారు.

# తన జీవితాన్నే సందేశంగా మార్చుకున్న గొప్ప వ్యక్తి గాంధీజీ : కెఆర్‌డి ప్రసాద్




విజయనగరం, జనవరి 30 : మేజర్ న్యూస్ : సామాజిక సమానత్వంకీ, ఖాది వాడకం కోసం కృషి చేసి తన జీవితాన్నే సందేశంగా మార్చుకున్న గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. నేడు గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గాంధీ స్మారక నిధి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో కే ఆర్ డి ప్రసాద్ మాట్లాడుతు అహింస, అనే శక్తివంతమైన మార్గం ద్వారా రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన గొప్పనాయకుడన్నారు. జిల్లా పింఛనర్ల సంఘం అధ్యక్షుడు పెద్దింటి అప్పారావు మాట్లాడుతూ నేటి యువత గాంధీజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు, సత్యం అహింస జీవితానికి పునాదులని అన్నారు. మరొక అతిది గ్రంథాలయ మాజీ చైర్మన్ రొంగళి పోతన్న మాట్లాడుతూ కుల వివక్షను కండిస్తూ దళితుల అభ్యున్నతికి కృషి



చేయసారన్నారు. ప్రతి భారతీయుడు గాంధీని ప్రేమించి గౌరవించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి లభిస్తుందని అన్నారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలవిష్కరణ చేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ పాఠశాల లో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సంఘం అధ్యక్షులు క్రోతు సత్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఏడిద వీర్రాజు, కోశాధికారి బివి రమణ రావు, దాసరి తిరుపతి రావు, విసుబ్బరాజు, వివిఎన్ మూర్తి, దవళ సర్వేశ్వర రావు, కొల్లి సత్యం, నాగేశ్వరావు, టీవి దుర్గా రావు, గిదుతూరి పైడితల్లి, రాంప్రసాద్, మురళీభగవాన్, కృష్ణవేణి, రమణమ్మ, రాజేశ్వరి, విజయలక్ష్మి, సూర్యనారాయణ, జగన్నాధం, చిన్నయ్య, రొంగళి ఎర్నాయుడు, సాయిరాజా, శొంఠి కామేశ్వరరావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, బసవ మూర్తి, బైరాగి, విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉద్యాన సాగు వృద్ధే లక్ష్యం : జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి



విజయనగరం, జనవరి 30 (మేజర్ న్యూస్) : జిల్లాలో ఉద్యాన సాగుకు ఎక్కువ అవకాశాలు ఉన్నా యని, ఆ దిశగా రైతుల్ని ప్రోత్సహించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. వరి పంట కంటే ఎక్కువ లాభం ఉద్యాన వనాల ద్వారా అందుతుందని, అందుకోసం జిల్లాలో 10 వేల ఎకరాల్లో సాగు చేసేందుకు ప్రణాళిక రచించామని తెలిపారు. శు క్రవారం జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ అనంతరం కలెక్టర్ మీడియా వారితో మాట్లాడారు.

జిల్లాలో 696 రెవిన్యూ గ్రామాల్లో ఆదర్శ రైతుల్ని గుర్తించామని, వచ్చే ఖరీఫ్ నాటికి 6 వేల ఎకరాల్లో ఉద్యాన పంటల కోసం ప్రణాళిక వేయడం జరిగిందన్నారు. స్వయం సహాయక సభ్యుల ద్వారా 5గురును గ్రూప్‌గా చేసి స్త్రీ నిధి రుణాలను తక్కువ వడ్డీ కే మంజూరు చేసి బోర్ వెల్స్ ద్వారా నీటి సరఫరాకు ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. 5 ఎకరాల విస్తీర్ణంలో రైతుల ఎంపిక మేరకు ప్రకృతి వ్యవసాయానికి కూడా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు.

రైతులు పండించిన కూరగాయలు, ఉద్యాన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు. విజయనగరం, విశాఖపట్నం లలో నున్న రైతు బజార్లకు వీరిని ట్యాగ్ చేయడం జరుగుతుందని, ప్రైవేట్ వర్తకులతో కూడా మాట్లాడడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ వలన కూడా లాభాలు వస్తాయని, నాలుగేళ్లలో చేతికి అధిక లాభాలు వస్తాయని, ఈ లోపల అంతర్ పంటలను కూడా వేసుకోవచ్చు నని పేర్కొన్నారు. జిల్లాలో సంప్రదాయ పంటల నుండి రైతును మళ్లించి వాణిజ్య పంటల దిశగా తీసుకువచ్చి, రైతుకు అధిక ఆదాయం సమకూర్చే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు.

# సుందరయ్య సస్పెన్షన్ అన్యాయం : అక్రమ సస్పెన్షన్ పై రౌండ్ టేబుల్ సమావేశం



విజయనగరం కార్పొరేషన్, జనవరి 30: మేజర్ న్యూస్ : ఆర్టీసీ ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్. సుందరయ్య అన్యాయమని ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం విజయనగరం పట్టణ కేంద్రంలో ఉన్న ఎల్‌బిజి భవన్‌లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ నాయకులు పాల్గొని అక్రమ సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ అక్రమ సస్పెన్షన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సంతకాల సేకరణ చేశామని తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జగన్మోహన్ మాట్లాడుతూ ఆర్టీసీ యాజమాన్యం మొండివైఖరిని ఖండించారు. ఏలూరులో తనకు విధులు కేటాయించినప్పటికీ పెట్రోల్ బంక్ సంబంధించిన అవకతవకలలో బాధ్యులను వదిలేసి ఎస్‌డబ్ల్యూఎఫ్ అధ్యక్షుడిని అక్రమంగా విధుల నుండి సస్పెన్షన్ చేశారన్నారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆర్టీసీ డిపో అధ్యక్షుడు సిహెచ్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సుందరయ్య కోసం చేపట్టిన ప్రాథమిక విచారణలో కూడా ఏ విధమైన రుజువులు లేవని చెప్పారు. ఎస్‌డబ్ల్యూ ఎఫ్ మహిళా కన్వీనర్ కమిటీ సభ్యురాలు బి. లక్ష్మి, బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.భూషణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పెదబాబు ఆధ్వర్యంలో వైసీపీ గ్రామ కమిటీలు



మెరకముడిదాం జన వరి 30 (మేజర్ న్యూస్) : మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం సమాయత్తం అవు తోంది. పార్టీ అధినేత సూచనలతో పార్టీ బలో పేతానికి జెట్ స్పీడ్‌తో ముందుకు వెళుతోంది. యుద్ధ ప్రాతిపదికన గ్రామ కమిటీలు ను పూర్తి చేస్తున్నారు. గ్రామ కమిటీలు ఏర్పాటులో భాగంగా శు క్రవారం మండల వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అతిరథ మహారథులు, అందరూ కలిసి ఈ కమిటీల రూపకల్పనకు ఎం.రాయవలస గ్రామంలో శ్రీకారం చుట్టారు. గ్రామ కమిటీ మరియు గ్రామ అనుబంధ కమిటీలు నియామకంలో, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ మండల క్లస్టర్ ఇంచార్జ్ సిరువూరు. వెంకటరమణ రాజు ఉరఫ్ పెదబాబు, ఎంపీపీ ప్రతినిధి తాడ్డి వేణుగోపాలరావు, పంచాయతీ క్లస్టర్, మాజీ సర్పంచ్ సరిది రమేష్, ఉత్తరావల్లి మాజీ సర్పంచ్ మండల సత్యనారాయణ గరుగుబిల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సనపతి. లోకేష్ బాణం వైయస్సార్ పార్టీ నాయకుడు గెద్ద అప్పలనాయుడు, సోమలింగాపురం ఎంపిటిసి సీతా రామరాజు, ఎం.రావివలస మాజీ సర్పంచ్ పిన్నింటి సుగుణాకర్, ఎంపిటిసి రెడ్డి సన్యాసినాయుడు మరియు గ్రామ పెద్దలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని దిగ్విజయంగా కమిటీని పూర్తి చేయడం జరిగింది.

# నానో యూరియా వినియోగంతో అధిక లాభాలు



రామభద్రపురం, జన వరి 30 (మేజర్ న్యూస్) : రైతులు నానో యూరియా వినియోగం వలన అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయాధి కారి అమరా శివ తెలి పారు. మండల పరిధిలోని కోటశిర్లాం గ్రామంలో నానో యూరియా శుక్రవారం పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకం వలన భూసారం దెబ్బతిని పంటల్లో దిగుబడితో పాటు నాణ్యత కూడా తగ్గుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా రైతులకు ఎక్కువ పంట ఖర్చులు అవుతాయని తెలిపారు. కావున రైతులంతా నానో యూరియాపైనే దృష్టిసారించాలని కోరారు. మొక్కజొన్న పంటలో 40 రోజుల వయస్సు ఉన్న సమయంలో 500 ఎంఎల్ నానో యూరియా పిచికారి చేయడం వల్ల పంట ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. దీనివలన దిగుబడి కూడా పెరుగుతుందని అన్నారు. అలాగే రైతులు ఇష్టారాజ్యంగా పురుగు మందుల వాడకం చేపట్టడం వలన పంట సాగులో ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు. వ్యవసాయాధికారుల సూచనలు, సలహాల మేరకే పురుగు మందులు, ఎరువులు వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# మునిసిపల్ కార్మికుల సమ్మె నోటీసు



నెల్లిమర్ల, జనవరి 30, మేజర్ న్యూస్ : కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని కోరుతూ నగరపంచాయతీ కార్మికులు శు క్రవారం కమిషనర్ జనార్ధన రావు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ జగన్మోహన్ మాట్లాడుతూ మరణించిన రిటైర్డ్ అయిన కార్మికుల బిడ్డలకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ, విత్తన సవరణ బిల్లులు, ఉపాధిహామీ చట్టంలో మార్పులను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా 520 సంఘాలు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటాయని చెప్పారు. సమ్మె నోటీసు ఇచ్చిన వారిలో డి.రాము, టి.లక్ష్మి, బి లక్ష్మి, బంగారు రాము, శ్యామల, శ్రీను, సీతారాం, వెంకటమ్మ, గౌరి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మీడియా అక్రిడేషన్ కార్డులు మంజూరుకు నిర్ణయం



## – 407 మీడియో అక్రిడిటేషను కార్డులు మంజూరు

**విజయనగరం, జనవరి, 30: మేజర్ న్యూస్ :** జిల్లాలో పెద్ద, చిన్న, దిన, మాసపత్రికలకు, శాటిలైట్ టి.వి.ఛానెళ్లు, కేబుల్, ఫైబర్ నెట్, ప్రభుత్వ మీడియో వారికి 407 మందికి మీడియా అక్రిడేషన్ కార్డులు మంజూరుకు నిర్ణయిస్తూ జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.రాంసుందరరెడ్డి, కమిటీ సభ్యులు శుక్రవారం ఆమోదం తెలిపారు. శుక్రవారం సాయంత్రం జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కన్వీనర్ జిల్లా సమాచార పౌరసంబంధాల అధికారి పి.గోవిందరాజులు ఆధ్వర్యంలో కలెక్టర్ సమావేశ మందిరంలో జరిగింది. జిల్లా మీడియో అక్రిడేషన్ కమిటీ సమావేశంలో సభ్యులు ఆమోదంలో మీడియో అక్రిడేషన్ కార్డులు మంజూరుకు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మీడియో అక్రిడేషన్ కమిటీ ఎక్స్ ఆఫీసియో సభ్యులు, సి.పి.ఒ. బాలాజి, కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరావు, పి.ఎస్.ఎస్. ఎస్.వి.ప్రసాదరావు, టి.రాధకృష్ణ (వార్త), కె.రమేష్ నాయుడు, వెంకటేశ్వర మహాపాత్రో, బి.జి.ఆర్. పాత్రో, ఎం.శివకుమార్, పి.అప్పారావు, బూరద శ్రీనివాసరావు, బి.నాగేంద్ర ప్రసాద్, జిల్లా లెప్రసి టిబి కంట్రోల్ అధికారి డా.కె.రాణి, హౌసింగ్ పిడి మురళి మోహన్, డిపిఎఒ జె.శ్రీనివాసరావు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ జి.ఎల్లాజిరావులు, డివిజనల్ పౌరసంబంధాల అధికారి ఎస్.జానకమ్మ, సహాయ కార్య నిర్వహక సమాచార ఇంజనీరు పి.మల్లేశ్వరరావు, సహాయ పౌరసంబంధాల అధికారి సిహెచ్. ప్రభుదాస్, తదితరులు పాల్గోన్నారు.

# బొబ్బిలి పట్టణాన్ని పర్యాటక రంగంగా అభివృద్ధికి కృషి

## – సువర్ణముఖి నది నుండి బొబ్బిలి పట్టణానికి త్రాగు నీటికి – 1 కోటి 23 లక్షల నిధులు మంజూరు: ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జనవరి 30 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి పట్టణాన్ని పర్యాటక రంగం గా అభివృద్ధి చేస్తామని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి పురపాలక సంఘం కౌన్సిల్ ప్రత్యేక (బడ్జెట్) మరియు అత్యవసర సమావేశంలో ఎమ్మెల్యే బేబీనాయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి పట్టణ ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన ప్రధాన ధ్యేయమని చెప్పారు. ఇందిరమ్మ కాలనీ ప్రజల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.బొబ్బిలి పట్టణంలో అన్ని కాలువలను అభివృద్ధి చేస్తాం. పర్యాటక శాఖ సహకారంతో బొబ్బిలిని మరింత అందంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.నియోజకవర్గ అభివృద్ధికి అన్ని పార్టీల సలహాలు, సూచనలు తీసు కుంటామని తెలిపారు.బొబ్బిలి పురపాలక సంఘ సాధారణ నిధులు మరియు వివిధ ప్రభుత్వ గ్రాంట్లు యొక్క 2025–26 సంవత్సరపు రివైజ్డ్ బడ్జెట్ మరియు 2026–27 సంవత్సరపు బడ్జెట్ అంచనాల ఆమోదము కొరకు కౌన్సిల్ ప్రత్యేక (బడ్జెట్) మరియు అత్యవసర సమావేశం బొబ్బిలి మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ రాంబర్కి శరత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు మరియు ఎక్స్ అఫీషియో మెంబెర్ ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పలు చర్చకు వచ్చాయి. త్రాగునీటి సమస్య పరిష్కారం,రోడ్ల అభివృద్ధి,ఆస్తి పన్నులు మరియు వాణిజ్య పన్నులు వసూలు, మెయిన్ రోడ్డు విస్తరణ, చెరువుల పునరుద్ధరణ పర్యాటకరంగం అభివృద్ధి కి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లకు ప్రభుత్వం ఇచ్చిన కాలనీల పేర్ల మార్పు నకు కౌన్సిల్‌లో ప్రవేశ పెట్టారు. ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ, బొబ్బిలి పట్టణ అభివృద్ధికి ఒక ప్రత్యేక ప్రణాళిక అవసరమని, అందుకు ప్రభుత్వం తరుపున తన పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.. తనకు వచ్చిన 44 వేల మెజారిటీలో సుమారు 19 వేలు కేవలం బొబ్బిలి పట్టణం నుంచే వచ్చిందని, తనకి పట్టణ ప్రజలకు కావలసిన మౌళిక సదుపాయాలను కల్పించడం తన బాద్యత అని గుర్తుచేశారు. గత ప్రభుత్వం హయాములో మంచినీటి సదుపాయం కోసం 90కోట్లు మంజూరు చేసినా నిధులు విడుదల చేయలేదని, తాను ఎమ్మెల్యేగా గెలిచాక మంత్రి నారాయణ ని కలిసి ఈ సమస్య గురించి చర్చించి ఈ సమస్య పరిష్కారానికి అదనపు నిధులు కేటాయించే విధంగా కృషి చేశానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పనులను ఒకేసారి మొదలుపెడతారని, అయితే ఇక్కడున్న పరిస్థితుల నేపథ్యంలో ఆ పనులను త్వరితగతంగా పూర్తిచేసేలా కృషి చేస్తానని తెలియజేశారు. అలాగే ఇందిరమ్మ కాలనీలో ఎంపీలాడ్స్ నుంచి డిజిటల్ లైబ్రరీ మంజూరు చేస్తామని గౌరవ ఎంపీ తెలుపగా, దానికిబదులు వీధిదీపాల ఏర్పాటుకై ఆ నిధులు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా, ఇందిరమ్మ కాలనీలో త్రాగునీరు, రోడ్లు, కాలువల సమస్యలను అతితొందరలో పరిష్కరిస్తామని తెలియజేశారు. బొబ్బిలి పట్టణంలో అన్ని వీధులలో కాలువలను అభివృద్ధి చేస్తామని, పర్యాటక శాఖ సహకారంతో బొబ్బిలిని మరింత అందంగా తీర్చిదిద్దుతామని అన్నారు. బొబ్బిలి పట్టణానికి వచ్చే అన్ని అప్రోచ్ రోడ్లను ఇప్పటికే కొంతమేర అభివృద్ధి చేశామని, ఫూల్ బాగ్ నుంచి దాడితల్లి గుడివరకు ఉన్న రోడ్డును కూడా త్వరలోనే అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి, అధికార, ప్రతి పక్ష కౌన్సిలర్‌లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈశ్వరరావు కుటుంబానికి స్నేహితులు ఆర్థిక చేయూత



**గుర్ల, జనవరి30 (మేజర్ న్యూస్) :** మండలంలోని పకిరీ కిట్టలి గ్రామంలో గండ్రేటి ఈశ్వర రావు ఈనెల19న ప్రమాదవశాత్తు మృతి చెందారు. మృతుడు తమ్ముడు సన్యాసి రావుతో పాటు తోటి విద్యార్థులు 10వ తరగతి 2002 బ్యాచ్ ఆ కుటుంబాన్నీ మానవతా దృకృథంతో ఆదుకు న్నారు. బంధాలు బంధుత్వాలు కనుమరుగవుతున్న ఈ రోజుల్లో మాట్లాడే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న సామెతను నిజం చేసిన స్నేహితులు, తోటి స్నేహితుడు మరణించిన వార్త విన్న మిగతా స్నేహితులు ఏకమై ఒక త్రాటిపై నిలిచి రాముడు వారదిలో ఉడుత సాయం చేసిన రీతిగా వారంతా ఒక్కటై మోహన రావు (ఎతీం) తమ గురువుగారు పేరున సేవా సంఘం పేరున నడుపుతున్న నేపద్యంలో వారంతా కలిసి 30000 రూపాయలు వితరణ చేశారు.తోటి స్నేహితులు ఆర్థిక చేయూతనివ్వడం గ్రామస్తులంతా అభినందించారు.సంస్థ అధ్యక్షుడు గండ్రేటి సింహాచలం, ప్రధాన కార్యదర్శి పిల్లా రాంబాబు, కోశాధికారి పున్నపురెడ్డి రామకృష్ణ మరియు సభ్యులు రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని అడుగుజాడల్లో నడుద్దాం



**చీపురుపల్లి జనవరి 30 (మేజర్ న్యూస్) :** శాంతి, అహింస ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛను ప్రసాదించిన మహనీయుడు మహాత్మా గాంధీ మహాత్ముని అడుగుజాడల్లో నడుద్దామని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్‌నాయుడు అన్నారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక గాంధీ సెంటర్లో జాతిపిత విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన దిశగా తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కృషి చేస్తుందని ఈ సందర్భంగా రామ్ మల్లిక్ నాయుడు గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, నాలుగు మండలాల నాయకులు విసినగిరి శ్రీనివాసరావు, సారేపాక సురేష్, పైల బలరాం, రామచంద్రుడు, ఇజ్జిరోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మార్లపల్లిలో ఆడ దూడల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, జనవరి 30 (మేజర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రీయ గోకుల్ మిషన్ కృత్రిమ గర్భధారణ జనిత ఆడ దూడల ప్రదర్శన కార్యక్రమం ఎల్ కోట మండలంలోని మార్ల పల్లి గ్రామం లో శుక్రవారం నిర్వహించగా ముఖ్య అతిదిగా ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,"కూటమి ప్రభుత్వం పాడి రైతుల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో జిల్లాకు 6,000 గోశాలలు మంజూరు అయ్యాయి.అని అందులో లక్కవరపుకోట మరియు కొత్తవలస మండలాలకు మాత్రమే 700 కి పైగా గోశాలలు ఇప్పించాను అని. పాడి పశువుల అభివృద్ధి కోసం నా వంతు కృషిని కొనసాగిస్తాను" అని ప్రకటించారు. పశు సంపద పెంపొందించే ప్రణాళికలో భాగంగా, ఆడ పిల్లలు పుట్టే అవకాశాన్ని పెంచే 'సెక్స్ సమన్' ఇంజెక్షన్ పథకం గురించి వివరిస్తూ, "ఈ ఇంజెక్షన్ ఖర్చు సుమారు రూ. 1,500. దీనిపై రూ. 1,350 మొత్తంలో రాయితీని కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్నాయి. అలాగే పశుగ్రాసం కోసం ఎకరాకు రూ. 56,000 సహాయాన్ని రెండు సంవత్సరాల పాటు రైతులకు అందిస్తున్నాము.అని పాడి రైతులు ఈ పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలి" అని ఆమె పిలుపునిచ్చారు. వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం మరియు నాటు కోళ్ల పెంపకంపై దృష్టి సారించాలని కూడా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీ దామోదర్ రావు, ఏడి టీ.కన్నం నాయుడు, ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, సర్పంచ్ గోగాడ సత్యం, మాజీ సర్పంచ్ యడ్ల పైడి రాజు, రామారావు తదితర కూటమి పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్





**విజయనగరం కార్పొరేషన్ జనవరి 30: మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సి.హెచ్. రమణ శుక్రవారం ఉదయం అయ్యన్నపేట జంక్షన్‌లో మున్సిపల్ నడకమైదానంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ ఎ.తిరుపతి రావు, శ్రీ సింహాగిరి విద్యా సంస్థల అధినేత సింహాగిరి పట్నాయక్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ మహాత్మునికి ఎంతో ఇష్టమైన "శుభ్రతను పాటిస్తూ పరిసరాలను శుభ్రపరచడంపై"ప్రజల్లో అవగాహన కోసం "స్వచ్ భారత్" కార్యక్రమాన్ని నడక మైదానంలో చేపట్టి, పేరుకుపోయిన చెత్తచెదారాన్ని , పిచ్చిమొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలతో డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ ఎ. తిరుపతి రావు,క్లబ్ గౌరవ అధ్యక్షుడు త్యాడ రామకృష్ణారావు (బాలు), శ్రీ సాయికృష్ణ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు వల్లూరి శ్రీనివాస్,డిప్యూటీ గవర్నర్ తాడ్డి ఆదినారాయణ, క్లబ్ పెద్దలు కోట్ల సత్యనారాయణ, జె.వి.ఎస్. ప్రసాద్,ఐ. వి. ప్రసాదరావు,కె. రమేష్, జాలీ వాకర్ వై. నలమహారాజు,క్లబ్ కార్యదర్శి కోట్ల ఈశ్వరరావు, ఉపాధ్యక్షులు పి.అప్పలరాజు, జాయింట్ సెక్రటరీ ఇందుకూరి అప్పలరాజు, యోగా గురువు ఎస్. చక్రధర్ పట్నాయక్, ఆర్. సి. హెచ్.అప్పలనాయుడు, పిన్నింటి లక్ష్మణరావు,పాత్రుడు చేతులమీదుగా సత్కరించారు.

## సమస్యలు పరిష్కరించడానికి ప్రజా దర్బార్

- పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర




**పార్వతీపురం, జనవరి 30, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు పార్వతీపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలను వినతుల రూపంలో అందించారు. పెన్షన్లు, రోడ్లు, కాలువలు, గృహాలు, ఉద్యోగాలు, రుణాలు, వీధిలైట్లు, పైపు లైన్లు తదితర సమస్యలపై వినతులు అందించారు. కొన్ని వినతులు పరిశీలించి తక్షణమే వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రజా సంక్షేమ ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



**సీతానగరం నవంబర్ 30 (మేజర్ న్యూస్) :** ఫిబ్రవరి 12న జాతీయ సమ్మెలో గ్రీన్ అంబాసిడర్లు పాల్గొంటున్నామని, ఆరోజు తమ విధులకు హాజరు కాబోమని సీతానగరం ఎంపీడీవో ఎం.ఎల్.ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ కేకే కుమార్ వర్మ లకు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు. కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్లను రద్దు చేయాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, గ్రీన్ అంబాసిడర్లకు గ్లౌజులు, సబ్బులు యూనిఫామ్ ఇవ్వాలనికోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు జలుమూరు గౌరు, మండల నాయకుల్లో చిల్లా పోలీసు, పి, తిరుపతి, సింహాచలం పాల్గొన్నారు.

## గరుగుబిల్లిలో కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ



**గరుగుబిల్లి, జనవరి 30 (మేజర్ న్యూస్) :** కుష్టు వ్యాధి నివారణకు ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవల ను అందించడం జరుగుతోందని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ వెల్లడించారు.కుష్టు వ్యాధి నిర్మాణపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు శుక్ర వారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ఆయా వీధు లలో ర్యాలీ నిర్వహించడంతోపాటు ప్రతిజ్ఞ కార్యక్రమమును వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలలో ఈనెల 13వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలను వైద్య సిబ్బంది నిర్వహించడం జరుగు తుందన్నారు.కుష్టు వ్యాధిని నివారిం చేందుకు ప్రభుత్వం ఉచితంగా మందులను అందజేయడం జరుగు తుందన్నారు.వ్యాధిగ్రస్తులను చులక నగా చూడకూడదని అదే విధంగా వారితో ఆప్యాయంగా మాట్లాడటం వల్ల వారిలో ఆత్మస్థైర్యం కలుగు తుందన్నారు.కుష్టు రహిత సమాజ మే ప్రభుత్వ ధ్యేయమని వైద్యాధికారి డాక్టర్ తిరుమల ప్రసాద్ తెలిపారు.ఈకార్యక్రమంలో హోమియో వైద్యాధికారి డాక్టర్ కాసులవర్మ, పీహెచ్ఎన్ ఎన్.జగదీశ్వరి,హెచ్ వి చింతాడ ఉదయకుమారి,ఫార్మసిస్ట్ దాసరి మృత్యుంజయరావు, ల్యాబ్ టెక్నీషియన్ పొన్నగంటి శ్రీనివాస రావు, హెల్త్ అసిస్టెంట్ బురిడి ఫకీరు నాయుడు, బి.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

### కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమం



**పార్వతీపురం, జనవరి 30, మేజర్ న్యూస్ :** జాతీయ కుష్ఠ వ్యాధి నివారణ లో బాగంగా కుష్ఠ వ్యాధి గ్రాస్తులను గుర్తిస్తున్నట్లు బంధలుప్పి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి చీకటి శంకరరావు పేర్కొన్నారు. బంధలుప్పి పి హెచ్ సి ఆధ్వర్యంలో శుక్రవారం కుష్ఠ వ్యాధి గ్రాస్తులను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా వైద్యాధికారి ఆదేశాలు మేరకు హెచ్ ఎస్ బి. శ్రీరామునాయుడు,రాధాకృష్ణ వైద్య సిబ్బంది గ్రామం లోవ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చర్మం పై స్పర్శలేని మచ్చలు మందమైన మెరిసే జిడ్డుగల చర్మం (చర్మం ఉబ్బెత్తుగా) బత్తాయి తొక్కలాగ ఉండటంచెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడంకనురెప్పలు మూతపడకపోవడం వంటి లక్సణాలు ఉంటాయన్నారు.

ముక్కుదిబ్బడ, ముక్కులోనుండి రక్తం కారడం కాళ్ళు, చేతులు తిమ్మిర్లు లేక జోములు కలిగి ఉండుటఅరచేతులు, స్పర్శ కోల్పోవడం గుర్తించలేక పోవడం వాటిని గుర్తించడం జరుగుతుందన్నారు. చేతులనుండి వస్తువులు జారిపోవడం కాళ్లకు చెప్పులు జారిపోవడం తెలియకుండానే చేతులు, కాళ్లలో బొబ్బలు రావడం చేతి వేళ్ళు, కాలివేళ్ళు వంకర్లు తిరిగి అంగవైకల్యం రావడంచేతులు/పాదాలు/నరాలయందు తిమ్మిర్లు కలిగి ఉండటంఅరచేతులు/కాళ్ళు పాదాలు స్పర్శ లేకపోవడం మరియు పొడిబారిపోవడం (చెమట పట్టకపోవడం) చేతులు, పాదాలయందు నొప్పి తెలియని గాయాలు లేదా పుండ్లు కలిగి ఉండటంమణికట్టు లేక మడమను పైకి లేపలేకపోవడం వంటి లక్షణాలు కూడా ఉండవచ్చుపై అనుమానిత లక్షణాలు ఉన్నయెడల మీ ఇంటివద్దకు ఆరోగ్య కార్యకర్త సర్వే చేయడానికి వచ్చినప్పుడు చూపించుకోవాలన్నారు.ఈ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి మందులు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పధకానికి మహాత్మ గాంధీ పేరు తొలగించరాదు




**పార్వతీపురం జనవరి30 : మేజర్ న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రౌతు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎఐటియుసి జిల్లా కార్యదర్శి బలగ రాధ, దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, కొత్తగా ప్రవేశ పెట్టిన వికసిత్ భారత్ గ్యారెంట్ పర్ రోజ్ గార్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్ ) చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారణకు-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాద్యత వహించాలని డిమాండ్ చేశారు. కేంద్రం ఈపథకం పేరుతో పాటు నిబంధనలు కూడా మార్చిందని, భాజపా తెచ్చిన కొత్త చట్టంతో రాష్ట్రంలో లక్షల మందికి పని హక్కు పోతుందన్నారు. నూతన మార్గదర్శకాల ప్రకారం 60 శాతం నిధులు కేంద్రం, 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాల్సి వుందని, కరవు, డిమాండ్ పెరిగితే అదనపు ఖర్చును రాష్ట్రాలే భరించాలని నూతన మార్గదర్శకాల్లో పేర్కొన్నారని వాపోయారు. ఇప్పటికే రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెబుతున్నారని, కూటమి ప్రభుత్వంలో ఉండి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి బిల్లును వ్యతిరేకించడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి, ఎపిజిఎస్ జిల్లా కార్యదర్శి మర్రి సీతారాం దొర, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి క్యాలెండర్ ఆవిష్కరణ

- ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి - ఎంపీపీ రామారావు,మధు రాంబాబు,శ్రీనివాసరావులు

- ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ప్రభుత్వ విప్ జగదీశ్వరి - చైర్మన్ పకీరునాయుడు,ఈఓ బండ్లమూడి శ్రీనివాస్




**గరుగుబిల్లి, జనవరి 30, మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటే శ్వరస్వామి ఆలయముకు సంబంధించిన క్యాలెండర్‌ను గురు వారం రాత్రి కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితో పాటు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటి నాయుడు (రాంబాబు),జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాస రావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ మార్కొండ పకీరునాయుడు తదితరులు ఆవిష్కరించారు.

మాగశుద్ధ ఏకాదశి పర్వదినము సందర్భముగా గురువారం రాత్రి తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి మరియు పద్మావతి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవంలో కురుపాం నియోజకవర్గ శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరితో పాటు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు, నిర్మల దంపతులు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు),పార్వతీపురం మన్యం జిల్లా బిజెపి అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మార్కొండ పకీరు నాయుడు, ఎంపీటీసీ సభ్యులు మరడాన సింహాచలంనాయుడు తదితరులు పాల్గొని కళ్యాణం జరిపించుకున్నా రు.కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అనంతరం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి సంబంధించిన క్యాలెం డర్ ను ప్రభుత్వ విప్ తోయక జగదీ శ్వరితో పాటు,మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు, ట్రస్టు బోర్డు చైర్మన్ మార్కొండ పకీరునాయుడు, కురుపాం ఏ ఎం సి చైర్మన్ కద్రక కళావతి, నియోజకవర్గ మహిళ విభాగం టిడిపి కార్యదర్శి వెంపటాపు భారతి, తోటపల్లి ఎంపిటిసి సభ్యులు మరడాన సింహాచలంనాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి బండ్లమూడి శ్రీనివాస్, తదితరులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ తోటపల్లి శ్రీవెంకటే శ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు.ఈకార్యక్ర మంలో పలువు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

**– మండల అగ్రికల్చర్ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న – పీక పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి...ఏవో జ్యోత్స్న**



గరుగుబిల్లి, జనవరి 30, మేజర్ న్యూస్ : వరి పంట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించ వచ్చని వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న అన్నారు. మండల పరిధిలోని శివ్వాము గ్రామంలో ప్రస్తుత రబీ సీజన్ కు సంబంధించి వరి ఊభాలు చేపడు తున్న ఓని సింహాచలం తదితర రైతులకు తెగుళ్ల నివారణకు సంబంధించి మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న తగు సూచనలు సలహాలను అంద జేశారు.అనంతరం వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న మాట్లాడుతూ వరి సాగులో అధిక దిగుబడి కోసం నాణ్యమైన విత్తన ఎంపిక, అదే విధంగా సకాలంలో నారుమడి, సరైన దమ్ము చేపట్టడం, క్రమశిక్షణతో కూడిన నీటి యాజమా న్యం మరియు సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాల్సి ఉందని తెలి పారు.వరి నారుమళ్ల యాజమా న్యంలో భాగమూగా 20 నుంచి 25 రోజులు వయస్సు గల నారు నాట డం ద్వారా ఎక్కువ పిలకలు వస్తా యన్నారు.ముఖ్యంగా నారుమళ్ల నుంచి వరి పంట పండే వరకు పీక పురుగు (కాండము తొలిచే పురుగు) తీవ్ర నష్టం కలిగిస్తుందని ఏవో జ్యోత్స్న వెల్లడించారు.వరి పంటకు పీకపురుగు ఆశించకుండా ఉండేలా ఊబాలు చేపట్టే ముందు వరి నారు చివర్లు తొలగించాల్సి ఉందని చెప్పా రు.అదే విధమూగా పీక పురుగు నివారణకు కార్ట ప్ హైడ్రోక్లోరైడ్ ఫోర్ జి గుళికలను ఒక ఎకరాకు 10 కిలోలు వేయాల్సి ఉందని పేర్కొ న్నారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు మేరకు పంటలు పండిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు అని ఏవో తుమ్మనపల్లి జోత్స్న తెలిపారు.

# నీటి నిల్వలు దోమలకు ఆవాసం కారాదు : పంచాయతీ సర్పంచ్ బొత్స లక్ష్మీ




గరుగుబిల్లి, జనవరి 30 (మేజర్ న్యూస్) : దోమలు వ్యాప్తికి నీటి నిల్వ లు ప్రధాన కారణమని ఈమేరకు ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రైడే ను పాటించాలని మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స లక్ష్మీ అన్నారు. మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స లక్ష్మీ, గ్రామ ప్రత్యేక అధికారి మామిడి ఈశ్వరమ్మల ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే తో పాటు గ్రామ"ముస్తా బు"కార్యక్రమంను నిర్వహించారు.ఫ్రైడే డ్రైడే కార్యక్రమం సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స లక్ష్మీ, మామిడి ఈశ్వరమ్మల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియ జేసేందుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ పరిసరాలు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ పంచా యతీ సర్పంచ్ బొత్స లక్ష్మీ మాట్లాడుతూ ఫ్రైడే డ్రైడే కార్యక్ర మంలో భాగంగా గ్రామ పంచాయతీ పరిధిలో దోమల నివారణకు అవస రమైన చర్యలు చేపట్టడం జరుగు తోందని పేర్కొన్నారు.పంచాయతీలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాల న్నారు.పంచాయతీ ప్రత్యేక అధికారి మామిడి ఈశ్వరమ్మ మాట్లాడుతూ పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయిం చడంతో పాటు బ్లీచింగ్ వేయించడం జరుగు తుందని తెలిపారు.పక్కా కాలువల్లో పూడికలు, తొలగింపు పనులు చేపట్టడంతో పాటు గ్రామ పంచా యతీ శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి నాయకులు వెంకటేశ్వర స్వామికి క్షమాపణ చెప్పాలి



గుర్ల, జనవరి 30 (మేజర్ న్యూస్) : తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో లడ్డు కల్తీ జరిగిందని కూటమి నాయకులు అబద్ధపు మాటలు, తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారి అవాకులు, చవాకులు వలన భక్తులు మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని సిట్ రిపోర్టులో నిజాలు బయటపడ్డాయని వెంటనే వెంకటేశ్వర స్వామికి క్షమాపణ చెప్పాలని వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షుడు పొట్నూరు సన్యాసినాయుడు,జడ్పిటిసి సిర అప్పలనాయుడు, జిల్లా పశుగణాభివృద్ధి చైర్మన్ బెల్లాన బంగారునాయుడు తదితరులు డిమాండ్ చేశారు.

మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లడ్డూలో జంతు కొవ్వు కలిపి లడ్డు తయారు చేయునట్లు ప్రజలకు అవస్తవాలు తెలియజేసి రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేయాలని చూస్తున్నారన్నారు కానీ సిట్ రిపోర్టులో మాత్రం నిజాలు వచ్చాయన్నారు. కూటమి నాయకులు తప్పు తెలుసుకుని వెంకటేశ్వర స్వామి గుడి మెట్లు కడగాలని సూచించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని, ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో చంద్రబాబు నాయుడు డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని ఇలాంటి విద్యల అతనికి వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. ప్రజలు నన్ను స్థితిలో లేరని తెలుసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో వైకాపా నాయకులు తోట తిరుపతరావు, కేంగువ మధుసూదన్ రావు, జమ్ము స్వామినాయుడు, బోళ్ళ సుబ్రమణ్యం,అంబల్ల చిన్నారావు, రెడ్డి నారాయణ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీల విజేతలను అభినందించిన ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి, జనవరి,30 (మేజర్ న్యూస్) : ఆంధ్రప్రదేశ్ తైక్వాండో జనరల్ సెక్రటరీ సిహెచ్.వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొన్న బొబ్బిలి విద్యార్థులు 2 సిల్వర్ మరియు 3 కాంస్య పతకాలను సాధించినట్లు కోచ్ శ్రీమతి యాళ్ల భార్గవి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం శాసనసభ్యులు ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) విజేతలను బొబ్బిలి కోటలో అభినందించారు.

## యూనిఫైడ్ సర్వేను వేగవంతం చేయాలి : ఎంపిడిఓ రవికుమార్



బొబ్బిలి, జనవరి 30 (మేజర్ న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ సర్వే ను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడిఓ పి.రవికుమార్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం మండలంలోని పెంట, రంగరాయపురం సచివాలయాలను ఎంపిడిఓ రవికుమార్, డిప్యూటీ ఎంపిడిఓ జివి సీడీబ్ల్యూఎస్ మౌళీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనిఫైడ్ సర్వే మరియు టాక్స్ కలెక్షన్ గురించి తగు సూచనలు జారీ చేసి ఉన్నారు.

## ఫిబ్రవరి 1న 4వ తరగతి ఉద్యోగుల ఎన్నికలు

- సంఘ నాయకులు గుంట్రెడ్డి కృష్ణప్రసాద్,అలజంగి శ్రీకాంత్
- ఎన్నికలు నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా కార్యదర్శి వంశీకృష్ణ



గరుగుబిల్లి, జనవరి 30 (మేజర్ న్యూస్) : పార్వతీపురం సమితి నాలుగవ తరగతి ఉద్యోగుల ఎన్నికలు ఫిబ్రవరి 1వ తేదీన పార్వతీపురం మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో నిర్వహించ దం జరుగు తుందని పంచాయ తీరాజ్ నాలుగవ తరగతి సంఘ నాయకులు గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్ అలజంగి శ్రీకాంత్లు వెల్లడించారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈమేరకు ఉమ్మడి విజయ నగరం జిల్లా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి జి వంశీకృష్ణ ఎన్నికలను నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఈమేరకు పార్వతీపురం సమితి నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘ ఎన్నికలలో భాగంగా ఆదివారం మధ్యా హ్నం రెండు గంటల నుంచి నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని గుంట్రెడ్డి కృష్ణప్రసాద్, అలజంగి శ్రీకాంత్లు తెలిపారు. ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, ట్రెజరర్, అసోసియేట్ ప్రెసిడెంట్, కోఆప్షన్ మెంబర్కు ఒకటికి మించి నామినేషన్లు వస్తే ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు.ఈ ఎన్నికలకు పార్వతీపురం, కొమరాడ, గరుగుబిల్లి మండలాల పరిధిలోని నాలుగవతరగతి ఉదోగులు విధిగా హాజరు కావాలని సంఘ నాయకులు గుంట్రెడ్డి కృష్ణప్రసాద్, అలజంగి శ్రీకాంత్లు వెల్లడించారు.

## న్యాయవాద సంక్షేమమే ధ్యేయం: రాజారాం ఎంవి



విజయనగరం /పార్వతీపురం జనవరి 30 మేజర్ న్యూస్ : బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నిర్వహిస్తున్న బార్ కౌన్సిల్ ఎన్నికలలో పోటీ చేయుచున్నాను. న్యాయవాద సంక్షేమ కొన్ని ఇతర రాష్ట్రాల సంక్షేమం తో సమానంగా, మన ఆంధ్ర న్యాయవాదులకు అందాలని ఆకాంక్షతో, బార్ కౌన్సిలకు పోటీ చేయుచున్నానని, మన్యం జిల్లా పార్వతీపురం పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది కీర్తిశేషులు మల్ల వజ్జుల రామమూర్తి పంతులు గారి మనవడు మన రాజారాం, న్యాయ వాదుల సంక్షేమం కొరకు తమ సమయాన్ని వెచ్చించడమే లక్ష్యముగా భావించి, బార్ కౌన్సిల్ మెంబర్గా పోటీ చేయుచున్నానని, మొదటిసారి పోటీ చేయుచున్న నాకు, నా సీరియల్ నెంబర్ 73 కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వినియోగించి, నన్ను గెలిపిస్తే, సదా న్యాయవాదుల సంక్షేమ సేవలో నిమగ్నమై మరిన్ని సంస్కరణలో చేపట్టి న్యాయవాదులకు అందుబాటులో ఉంటానని, తెలుపుతూ విజయనగరం, పార్వతీపురం, గజపతినగరం వివిధ భారసోసియేషన్ల న్యాయవాద మిత్రులను కలసి, తమకు మొదటి ప్రాధాన్యతఓటు వేసి గెలిపించమని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్య అవసరం




చీపురుపల్లి జనవరి 30 (మేజర్ న్యూస్) : విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అవసరమని, అధ్యాపకులు అటువంటి విద్యను అందివ్వాలని డీఎస్పీ ఎస్. రాఘవులు అన్నారు. చీపురుపల్లి శ్రీ గాయత్రి విద్యాసంస్థ చైర్మన్ దాసరి శివప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఫేర్వెల్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ రాఘవులు, సీఐ జి.శంకరరావులు హాజరై విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన అవకాశాలను వివరించారు. ఈటీవీ కార్యక్రమం శ్రీదేవి డ్రామా కంపెనీలో సింగర్ శంకర్రావు మాట్లాడుతూ శ్రీ గాయత్రి కళా శాలలో చదివే విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు అందించడమే కాక మంచి క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా ఉంటారని కొనియాడారు, అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు శ్రీ గాయత్రి కళాశాల విద్యార్థులను తీర్చిదిద్దిన అధ్యాపకులును, ప్రిన్సిపాల్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన పలు డాన్స్లు అలరించాయి.

## నేడు108 కుండముల గాయత్రి మహాయజ్ఞం

**– ఆధ్యాత్మికవేత్త రామ్మోహనరావు మాస్టారు పర్యవేక్షణలో**
**– తుమ్మగుంట శంకర్రావు స్వగృహంలో కార్యక్రమం**



**గరుగుబిల్లి, జనవరి 30, మేజర్ న్యూస్ :** పాలకొండలో ఈనెల శనివారం 108 కుండముల శ్రీ గాయత్రీ మహా యజ్ఞంతోపాటు మహా ఆధ్యాత్మిక సభను ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు సంపూర్ణ పర్యవేక్ష ణలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. పాలకొండ గ్రామంలోని వడమ రోడ్డులో గల తుమ్మగుంట శంకర్రావు, అనూష దంపతుల స్వగృ హంలో శ్రీగాయత్రీ మహా యజ్ఞంలో భాగముగా మహా ఆధ్యాత్మిక సభను నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటన్నర వరకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మరియు భగవద్గీత ఉపాసకులు బ్రహ్మశ్రీ కంచుమోజు రామ్మోహనరావు మాస్టారు పర్యవేక్షణలో పాలకొండ శ్రీసత్యసాయి ప్రతినిధి ఎన్వి రమణ అధ్యక్షతన సత్సంగ కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.సత్సంగములో భజన గురువు సిహెచ్ బాస్కరనాయుడు, గొర్లె దామోదరరావు, అదే విధంగా పురాణ గురువు పతివాడ త్రినాధ స్వామి, కర్రీ గోపన్న, ఎల్ ప్రకాశ రావు, సంస్కృత పండితులు భౌరోతు శంకర్రావు, పడాల ప్రసాద రావు, డాక్టర్ రాంప్రసాద్ సాహూ, హరిప్రసాద్, తిరుపతిరావు, రాజాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి స్వప్నహైందవి, మజ్జి శంకర్రావులు పాల్గొని ప్రసంగించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా ఎస్.కరుణాకర రావు, భగవద్గీత ఉపాసకులు జడ్డు జగ్గా రావు, దాశరెడ్డి యోగేశ్వరరావు, ఎన్.వి.రమణలు వ్యవహరించడం జరుగుతుందన్నారు. సత్సంగ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి వక్తకు నగదు ప్రోత్సాహకముతో పాటు ఘనంగా సత్కరించడం జరుగుతుం దన్నారు.అలాగే ఉత్తమ మూడు ప్రసంగాలకు మూడు వేలు, రెండు వేల రూపాయలు,మూడు వేల రూపాయలు బహుమతిగా అంద జేయడం జరుగుతుందని రామ్మో హనరావు మాస్టారు పేర్కొన్నారు.

## గర్భిణీలు బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి

**గ్రామ ప్రత్యేక అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న వెల్లడి**
**అంగన్వాడి కేంద్రంను పరిశీలించిన ఏవో తుమ్మనపల్లి జ్యోత్స్న**
**రక్తహీనత నివారణకు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలి**



**గరుగుబిల్లి, జనవరి 30, మేజర్ న్యూస్ :** రక్తహీనత నివారణే ధ్యేయంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారమును గర్భిణీలు, బాలింతలు విధిగా తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శివ్వాం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న అన్నారు. మండల పరిధిలోని శివ్వాం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంను శుక్ర వారం మండల వ్యవసాయ శాఖ అధికారి మరియు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తుమ్మనపల్లి జోత్స్న పరిశీలించారు.ఈసంద ర్భంగా అంగన్వాడీ కేంద్రంలో మెనూ ప్రకారం వండిన వంటలను పరిశీ లించి రుచి చూశారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రంకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.అనంతరం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి తుమ్మనపల్లి జోత్స్న మాట్లాడుతూ పోషకాహారము యొక్క ప్రాముఖ్యత గురించి అంగన్వాడి వర్కర్లు ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని కోరారు.పౌష్టికాహారంపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పౌష్టికాహార నిర్వహణపై మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముగ్గురికి కఠిన కారాగార శిక్ష మరియు 50 వేలు జరిమానా : జిల్లా ఎస్పీ మాధవరెడ్డి



**పాచిపెంట, జనవరి 30, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా,పాచిపెంట పోలీసు స్టేషన్ 2024 సం.లో నమోదైన గంజాయి కేసులో అరెస్టు కాబడిన(ఎ-1) ప్రవీణ్ కుమార్, S/o కామరాజు, 28సం.,కలియమ్మన్కోవిల్ గ్రామం, దిండిగుల్ జిల్లా,తమిళనాడు, (ఎ-2) శక్తి మురగన్ పననివేల్ S/o పననివేల్, 40సం., ధర్మతుపట్టి గ్రామం, దిండిగుల్ జిల్లా, తమిళనాడు, (ఎ-3) ఎల్లంగారి సురేష్ S/o కుప్పురంగ్, 50సం.,పెద్దరాములు పాలెం గ్రామం, నెల్లూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్ అనే నిందితులకి, ఒక్కొక్కరికి 5సం.ల కఠిన కారాగార శిక్ష, రూ.50వేలు జరిమాన, జరిమానా చెల్లించని పక్షంలో, నిందితులకు 3 నెలల పాటు సాధారణ జైలు శిక్షను విధిస్తూ విజయనగరం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ అండ్ ఎన్డిపిఎస్ స్పెషల్ జడ్జి ఎం.మీనాదేవి జనవరి 30న తీర్పు వెల్లడించినట్లుగా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ తెలిపారు. పోలీసుల వివరాల్లోకి వెళ్ళితే.. పార్వతీపురం మన్యం జిల్లా, పాచిపెంట పోలీసు స్టేషన్ పరిధిలో తే. 23.08.2024 న సాయంత్రం 17.30 గంటలకు, అప్పటి ఎస్సై నారాయణరావుకి అందిన సమాచారం మేరకు రోడ్డ వలస జంక్షన్ వద్ద అనుమానస్పదంగా ముగ్గురు వ్యక్తులు 4 ప్యాకెట్లలో ఉన్న సుమారు 10.2 కిలోల గంజాయి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి, వారిని అదుపులోకి తీసుకొని వారివద్ద వున్న గంజాయిని, 03 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారన్నారు. అనంతరం, పాచిపెంట పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెం . జతీ.చీశీ 108/2024 ఖ/o 20(ఎ)(ఱఱ)(డీ) తీ/ష8(ఛ) చీణూూ ూఛి కింద కేసు నమోదు చేసారు. అనంతరం సాలూరు రూరల్ సర్కిల్ సిఐ రామకృష్ణ ఈ కేసును దర్యాప్తు చేసి, నిందితులను అరెస్టు చేసారు. దర్యాప్తు అనంతరం కోర్టులో తగిన సాక్ష్యాదారాలతో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషను పూర్తి అయ్యే విధంగా పాచిపెంట పోలీసు వారు చర్యలు చేపట్టగా, విచారణలో నిందితులపై నేరారోపణలు రుజువు కావడంతో సదరు నిందితులకి(ఎ1 టు ఎ3) ఒక్కొక్కరికి 05సం.ల కఠిన కారాగార శిక్ష, రూ.50వేలు జరిమాన, జరిమానా చెల్లించని పక్షంలో, నిందితులకు 3 నెలల పాటు సాధారణ జైలు శిక్షను విధిస్తూ విజయనగరం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ అండ్ ఎన్ డి పి ఎస్ స్పెషల్ జడ్జి ఎం.మీనాదేవి తీర్పును వెల్లడించడం జరిగిందన్నారు. ఈ కేసులో నిందితులు పై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసు వారి తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటరు జి.సత్యం వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ, కోర్ట్ మోనటరింగ్ హెడ్ కానిస్టేబుల్ ఎస్. పైడి రాజు(హెచ్ సి- 1409)లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పర్చారన్నారు. ఈ కేసులో నిందితుడుకి శిక్షపడే విధంగా పోలీసువారి తరుపున వాదనలు వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటరు జి.సత్యం ని, దర్యాప్తు అధికారి సాలూరు రూరల్ సర్కిల్ సిఐ రామకృష్ణ , సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పరిచిన కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ, కోర్ట్ మోనటరింగ్ హెడ్ కానిస్టేబుల్ ఎస్. పైడి రాజు(హెచ్ సి-1409) లని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ అభినందించారు.

## మాతా,శిశు సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా సేవలందించాలి

**– ప్రతీ గర్భిణికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్తో నమోదు తప్పనిసరి : ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్ మోహన్**



**పార్వతీపురం,జనవరి30: మేజర్ న్యూస్ :** గర్భిణీల నమోదు త్వరగా జరగాలని,ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ తో రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు సూచించారు. జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు ఆదేశాల మేరకు ఆశా నోడల్ ఆఫీసర్స్ కు ఆరోగ్య కార్యాలయంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో డాక్టర్ జగన్మోహన్ పాల్గొని వైద్య సేవలు, ఆరోగ్య నివేదికలపై సమీక్షించారు.అందరితో పాటు గర్భిణీలకు కూడా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ తప్పనిసరి, అభా నంబర్తో గర్భిణీలను నమోదు చేయాలని,వీటి ఆవశ్యకతపై వివరించారు. ఇ-ఆశా అప్లికేషన్, మాతా,శిశు సేవలు వివరాల నమోదుపై పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రసవానంతరం వరకు కూడా ఆరోగ్యపరంగా ఏ చిన్న అసాధారణ లక్షణాలు గుర్తించినా తక్షణమే తగు వైద్య సేవలు అందేలా చూడాలన్నారు.

టీకా నిర్వహణలో మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించి, గడువులోగా పిల్లలు,గర్భిణీలకు టీకాలు వేయాలన్నారు. విద్యార్థులు,అంగన్వాడీ పిల్లలందరికీ ఆర్.బిఎస్.కె స్క్రీనింగ్ పూర్తి చేసి గుర్తించిన 4డి లకు సకాలంలో వైద్య పరీక్షలు జరగాలన్నారు. ఎన్.సి.డి స్క్రీనింగ్ లో క్యాన్సర్ లక్షణాలు గుర్తించడంలో దృష్టి సారించాలన్నారు. లేప్రసీ నియంత్రణ లో బాగంగా స్పర్శ అవగాహన కార్యక్రమాలు ఈ నెల 30 నుండి వచ్చే నెల 13 వరకు కొనసాగించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సమస్యలను సత్వరమే తెలియజేయడంలో ఆశా లను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ లీలారాణి, డిప్యూటీ హెచ్ఈఓ విజయలక్ష్మి, డిసిఎమ్ విజయలత, డెమో లు ప్రసాద్, గిరిబాబు, ఎపిడెమిక్ ఈఓ వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం

**– కార్యదర్శి రంభ శశిభూషణ రావు ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే – గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు**





**గరుగుబిల్లి, డిసెంబర్ 30, మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈమేరకు ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిధిలోని రావివలస గ్రామ పంచాయతీ సర్పంచ్ బొత్స అప్పడు అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలో శుక్రవారం గ్రామ పంచా యతీ కార్యదర్శి రంభ శశిభూషణ రావు ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను నిర్వహించారు.

ఈ సందర్భంగా ఫ్రైడే డ్రైడే కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేం దుకు గ్రామంలోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ బొత్స అప్పడు మాట్లాడు తూ దోమల వ్యాప్తికి నీటి నిల్వలు ప్రధాన కారణమని ఈమేరకు ప్రతి ఒక్కరూ డ్రైడే పాటించాలని పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు.పంచాయతీలోని పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయిం చడంతో పాటు బ్లీచింగ్ ,ఫినాయిల్ వేయించడం జరుగుతుందన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బందితో పాటు వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు...



నరసన్నపేట జనవరి 30 మేజర్ న్యూస్: నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల కమిషన్, రోడ్డు ట్రాన్స్పోర్ట్ విభాగం సంయుక్తంగా రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా రహదారి భద్రతపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి భద్రత పై అందరికీ అవగాహన ఉండాలని, మరికొందరికి అవగాహన కల్పించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించడం వల్ల సురక్షిత ప్రయాణానికి, ప్రాణ రక్షణకు అవకాశం ఏర్పడుతుందని, చరవాణి ఉపయోగించి ప్రయాణం చేస్తున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని అన్నారు. మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ డాక్టర్ సంజీవరావు మాట్లాడుతూ భద్రత గల ప్రయాణం కుటుంబానికి భరోసా ఇస్తుందని, రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించాలని, అవగాహనతో ముందుకు సాగాలని, ఎక్కడైనా రోడ్డు ప్రమాదాలు జరిగితే తక్షణమే బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నరసన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ బి. గణేష్ మాట్లాడుతూ నిర్లక్ష్యాలకు నిండు ప్రాణాలు బలి కాకూడదని, వేగం ముఖ్యం కాదని, సురక్షిత ప్రయాణానికి అందరూ సహకరించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధ్యక్ష ఉపన్యాసం చేసిన ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత మాట్లాడుతూ దేశంలో నిరంతరము 18 శాతం ప్రజలు ప్రయాణాలు సాగిస్తూ ఉన్నారని, పాదచారులు, ద్విచక్ర, త్రిచక్ర వాహనదారులు, ఇతర వాహన చోదకులు, మానసిక శారీరక ఆరోగ్యవంతంగా ఉన్నప్పుడే ప్రయాణాలు చేయాలని, రేస్ డ్రైవింగ్, స్పీడ్ డ్రైవింగ్, చరవాణిని ఉపయోగించి వాహనాన్ని నడపడం చేయకూడదని అన్నారు. జిల్లా మానవ హక్కుల కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ చిన్నారావు మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు ఉపయోగించేవారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. తమ కౌన్సిల్ ఉచితంగా మానవ హక్కులపై న్యాయపోరాటం చేయడం, బాధితులను రక్షించడం, రాజీ మార్గం సూచించటం, స్వచ్ఛందంగా నిర్వహిస్తామన్నారు. అనంతరము రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రోడ్లకు మహర్దశ

### - రోడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస, జనవరి 30, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ హయాంలో రోడ్లకు మహర్దశ లభిస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. ఆమదాలవలస మండలం ఇసుకలపేట గ్రామానికి రూ. 73 లక్షలతో, గొల్లపేట గ్రామానికి రూ. 39 లక్షలతో నిర్మించిన రహదారులను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు రహదారి మార్గాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రోడ్డు సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు.ఏళ్ల తరబడి సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడిన ఇసుకలకపేట, గొల్లపేట గ్రామ ప్రజలకు ఇది ఒక చిరకాల స్వప్నం నెరవేరిన సందర్భంగా నిలిచింది. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలు, అత్యవసర అవసరాల సమయంలో ఎదురైన సమస్యలకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం లభించిందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు తమ్మినేని సుజాత, టీడీపీ మండల అధ్యక్షులు నూక రాజు, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టీడీపీ నాయకులు వండాన ఉదయ్ కుమార్, గురుగుబెల్లి అప్పలనాయుడు, సనపల చెల్లమనాయుడు, తమ్మినేని నాని, కోట శ్రీను, రమణ, శెట్టి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీకు తూట్లు పొడిచిన బిజెపి ప్రభుత్వం

### - సిపిఐ, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ మహిళా సమాఖ్య



**నర్సీపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియం గాంధీ విగ్రహం వద్ద మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పూలమాల వేసి, సామూహిక సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బాలేపల్లి వెంకటరమణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెలుగుల అర్జున్ రావు, ఏపీ మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు బందుల సుబ్బలక్ష్మి మాట్లాడుతూ దేశంలోని నిరుపేదలకు వలసలు నివారణ, గ్రామీణ పేదల ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని అన్నారు. ఈ పథకం వల్ల పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి బ్యాంకు మెట్లు ఎక్కగలుగుతున్నారని రిజర్వ్ బ్యాంకు కితాబు ఇచ్చింది అన్నారు. ఈ పథకానికి 'వి బి జీ రాంజీ' అనే పేరు మార్చి గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి పై దెబ్బ కొట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఈ పనిని తక్షణం మానుకొని పాత చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాత పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 10% కేంద్ర ప్రభుత్వం 90% నిధులు కేటాయింపు జరిగేదని దానిని మార్చి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40% కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంట్లు ఇవ్వడం అసాధ్యం అని అన్నారు. ఉపాధి హామీ పనుల కేటాయింపు నిర్వహణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి వెళ్లడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటుందని అప్పుడు రాష్ట్ర అభివృద్ధి కొంతమేర కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్షం ఈ పథకం మార్పు చేయడం విషయంలో మౌనం వహించడం అత్యంత దుర్మార్గం అన్నారు. కావున తక్షణం కేంద్ర ప్రభుత్వం వి బిజి రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# సందడిగా పాఠశాల వార్షికోత్సవం




**నందిగాం, జనవరి 30, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుని హేమలత ఆధ్వర్యంలో వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. పదవ తరగతి పరీక్షలలో వంద మార్కులు తెచ్చుకున్న ప్రతి ఒక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు బహుమతి అందజేస్తామని గణిత ఉపాధ్యాయుడు కరికో లా కుమారస్వామి ప్రకటించారు. విద్యార్థులు సినీ గేయాలకు నృత్యం చేయడంతో సందడి వాతావరణం నెలకొంది .మరి కొంతమంది విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా జానపద పాటలకు, పల్లె పాటలకు నృత్యం చేశారు.

## నైస్ పౌండేషన్ ఆధ్వర్యంలో కుష్టి వ్యాధి పై అవగాహన



**రణస్థలం, జనవరి 3, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలంలోని పైడిభీమవరం గ్రామంలో నైస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రజలలో అవగాహన కల్పిస్తు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నైస్ ఫౌండేషన్ వారు మాట్లాడుతూ కుష్టు రోగం ఉన్న వారితో ప్రేమగా ఉండాలని, ప్రారంభ దశలో గుర్తిస్తే మందులు ద్వారా నయం అవుతుందని ప్రతి ఒక్కరూ కుష్టు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. శాశ్వతంగా నిర్మూలించటానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, ఎలాంటి లక్షణాలు ఉంటాయో వివరించరు. ఈ కార్యక్రమం లో ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ రవి తేజ, ఫీల్డ్ కోఆర్డినేటర్ కిరణ్, నైస్ టీం నేతల విజయ్ తదితరులు పాల్గున్నారు.

# పెన్షన్ మంజూరు చేయండి! సారు

### - మీడియా ముందు అవేధన! వికలాంగుడు ఆవేదన

**పెదబయలు, జనవరి 30, మేజర్‌న్యూస్:** మండలానికి చెందిన పర్రెడ పంచాయతీ కేంద్రంకుతా వేటు దూరంలో గల కళ్ళబు గ్రామానికి చెందిన కుర్తడి మత్స్య రాజు ( 26) బి. ఎ స్పెషల్ తెలుగు చదువరు తల్లి దండ్రులు నిరుపేద కుటుంబానికి చెందిన వ్యవసాయ కూలీలు ఇంట్లో రెక్కడనిదే పూట గడవదు ఈ నేపథ్యంలో కుటుంబసభ్యులు ప్రోత్సవం తో డిగ్రీ పూర్తి చేసి ప్రస్తుతం ఏటువంటి ఉపాధి లేక పై చదువులు చదివేటందుకు ఆర్థిక సహాయం చేసే వాళ్ళు లేక ఖాళీగా ఉన్నా నాని ఆవేదన ఎలా ఇచ్చారు. పెన్షన్ స్కీమ్ కోసం చదరం సర్టిఫికేట్ కూడా కలిగి ఉన్న ను పలుసార్లు పెన్షన్ కొరకు అర్జి పెట్టుకొన్న అధికార్లు నాపై కనీసం పట్టించుకొనే నాథుడే కరువయ్యాడని మీడియా ముందు వాపోయారు. ఇప్పటికైన దివ్యంగుల కోట పై పెన్షన్ మంజూరు చేసి పేద కుటుంబం పై ఆర్థిక సహాయం చేసి ఉన్నత చదువులు చదువుకొనుటకు ఐటిడిఎ నన్ను ఆదుకోవాలని అవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా వాడ్రాపల్లి లో ఉచిత కంటి వైద్య శిబిరం



**మునగపాక, జనవరి 30, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో అనకాపల్లి పార్లమెంట్ వైసిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా వాసన్ ఐ కేర్ ఉచిత కంటి వైద్య శిబిరం ను గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, బొడ్డేడ ప్రసాద్ మిత్రమండలి సభ్యులు ప్రారంభించారు,వాడ్రపల్లి గ్రామంలో ప్రజలందరూ వచ్చి కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమం విజయవంతంగా జరిగింది, దీంట్లో భాగంగా గ్రామ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు మాట్లాడుతూ బొడ్డేడ ప్రసాద్ మిత్రమండలి సహకారంతో జరుగుతున్నా ఈ కార్యక్రమానికి వైయస్సార్ నాయకులు మరియు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు అందరూ హాజరయ్యారు అలాగే గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ల కనుము నాయుడు, మాట్లాడుతూ సుమారు 100 మంది ఈ శిబిరానికి హాజరయ్యారు, ఐదుగురు కంటి ఆపరేషన్లకు ఎంపికై వారిని విశాఖపట్నం పంపించడం జరిగిందని మల్ల కనుమ నాయుడు తెలిపారు మండల బీసీ సెల్ అధ్యక్షులు,పెతకం శెట్టి రామ జోగి నాయుడు, రైతు విభాగం అధ్యక్షులు బొడ్డేడ సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు మొల్లటి రవి, మండల కార్యదర్శిమల్ల జోగి నాయుడు,మల్ల భూలేక,పేతకం శెట్టి లీల భాస్కర్,కాండ్రేగుల శ్రీను, పేతకం శెట్టి శివాజీ,కాండ్రేగుల లక్ష్మణరావు, మల్ల డీలరు అప్పలనాయుడు, మల్ల బుజ్జి,తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్ల శ్రీనివాసరావుకు ఛాంపియన్ అవార్డు




**మునగపాక, జనవరి 30, మేజర్‌న్యూస్:** మండలంలో తోటాడ పంచాయతీ, గవర్ల అనకాపల్లి గ్రామానికి చెందిన అల్లా శ్రీనివాసరావు, ఆక్సిస్ బ్యాంకు - బిజినెస్ లోన్స్ డిపార్ట్మెంట్ లో అస్ట్ వైస్ ప్రెసిడెంట్ గా విధులు నిర్వర్తిస్తూ, 2025 సంవత్సరానికి "ఛాంపియన్ అవార్డు " అందుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.ఆంధ్రప్రదేశ్ మొత్తం ప్రాంతంలో అత్యుత్తమ సేవలు, నిబద్ధత మరియు అద్భుత పనితీరుకు గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక అవార్డు ఆయనకు లభించింది. బిజినెస్ లోన్స్ విభాగంలో ఆయన అందించిన ఉత్తమ సేవలు, నాయకత్వం మరియు వ్యాపార దృష్టికోణం ఈ గౌరవానికి కారణమయ్యాయి. వృత్తిపరమైన సేవలతో పాటు, మరోవైపు సామాజిక సేవల్లో కూడా అల్లా శ్రీనివాసరావు చురుకుగా పాల్గొంటున్నారు. తన తల్లి పేరుతో ప్రారంభించిన సేవా కార్యక్రమాల ద్వారా,గవర్ల అనకాపల్లిగ్రామం (అనకాపల్లి జిల్లా) నుండి అరకు వరకు ఉన్న గ్రామీణ, మారుమూల మరియు గిరిజన ప్రాంతాల్లో సేవలను విస్తరిస్తున్నారు. బ్యాంకింగ్ రంగంలోనే కాకుండా, సమాజ సేవలోనూ ఆదర్శంగా నిలుస్తున్న అల్లా శ్రీనివాసరావు సేవలు యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయ, ఈ అవార్డు దక్కడం పట్ల మిత్రులు, ప్రజలు, అభినందించారు.

## వాసవి క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**పాయకరావుపేట , జనవరి 30, మేజర్‌న్యూస్:** వాసవి క్లబ్, వనితా క్లబ్ పాయకరావుపేట, సత్యవరం, మంగవరం, వేంపాడు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం శ్రీ సీతారామ స్వామి ఆలయం నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వై.నరసింగరావు అతిథులుగా జిల్లా గవర్నర్ పి.వి. రమణమూర్తి హాజరయ్యారు. నూతన కార్యావర్గాన్ని పాయకరావుపేట ఆర్యవైశ్య ప్రముఖులు కట్టమూరి నూకరాజు సత్కరించారు.

# నేడే గవర పాలెం గౌరీ పరమేశ్వరుల మహోత్సవం




**అనకాపల్లి, జనవరి 30, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన, 140 సంవత్సరాల చరిత్ర కలిగిన అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం ఈ నెల 31వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ. "ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా అత్యంత ఘనంగా గౌరీ పరమేశ్వరుల మహోత్సవం జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేసామని, పండగరోజు అనగా శనివారం ఉదయం అమ్మవారిని భక్తులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతస్థాయి అధికారులు, పట్టణ ప్రజలు దర్శించుకుంటారని తెలియజేశారు. ఉదయం 12.45 నిముషములకు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణచే రథయాత్ర ప్రారంభింపచేసి అమ్మవారిని పురవీధులలో వీధులలో ఊరెగించి ఆదివారం రాత్రి నిమజ్జనం చేస్తామన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్, విద్యుత్, జీవీఎంసీ, ఫైర్, ఆరోగ్య శాఖ అధికారులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సహకారంతో స్థానిక వ్యాపారులు, ప్రజాప్రముఖుల విరాళాల ప్రోత్సాహంతో పలు వీధుల యువకుల సౌజన్యం తో ఈ ఏకరాత్రి ఉత్సవంలో సుమారు 36 స్టేజ్ ప్రోగ్రాములు, జానపద కళాకారుల నృత్య ప్రదర్శనలతో కూడిన నేలవేషాలు, కలకత్తా వారి ట్రిక్ లైటింగ్, వీధులలో ప్రత్యేక విద్యుత్ అలంకరణ, మందు గుండుసీతారామయ్య కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో రింగ్ రోడ్డు సెంటర్ వద్ద బాణాసంచా విన్యాసాలు, పలు స్వచ్ఛంద సంఘాల సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత ప్రసాదం పంపిణీ లాంటి అనేక కార్యక్రమాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసామని తెలియజేసారు. కావున భక్తులందరు అమ్మవారిని దర్శించుకొని, కుటుంబసమేతంగా ఉత్సవం తిలకించి క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని మార్చొద్దు సీపీఎం



**అచ్యుతాపురం, జనవరి 30, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ చట్టాన్ని మహాత్మా గాంధీ పేరు మార్చి వి బి రామ్ జి పథకం గా మోడీ ప్రభుత్వం మార్చింది దీనిని నిరసిస్తూ ఉపాధి శ్రామికుల తో ఉపాధి హామీ పథకం కాపాడుకోవడానికి పోరాడుతామని ఉపాధి కార్మికులు ఎమ్ జగన్నాథ పురం గ్రామము లో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం అచ్చుతాపురం కన్వీనర్ ఆర్ రాము మాట్లాడుతూ ఖ్యాతి పొందిన జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించడానికి సమాజం అంగీకరించదన్నారు. పేర్లు మార్చినంత మాత్రాన పేదల బ్రతుకులు మారవున్నారు, కోట్లాది రూపాయలు కార్పొరేట్లకు రాయితీ లిచ్చి, రుణాల రద్దు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పేదలకు ఉపయోగపడే ఉపాధి పథకానికి సంవత్సరానికి లక్ష కోట్ల రూపాయలు కేటాయించడానికి బెంబేలెత్తిపోతుందన్నారు. కావున ఉపాధి చట్టాన్ని పాత పద్దతిలో కొనసాగించాలని సంవత్సరానికి 200 రోజులు పనికల్పించి రోజుకూలి 600 ఇవ్వాలని ఉపాధి చట్టాన్ని కాపాడుకోవడానికి పేద ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కార్మికులు జంప లక్మి ,బుద్ద సూర్యకాంతం , పైల కన్నమ్మ రెడ్డి పెంటాయా తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ఉత్సవాలు 2026 అచ్యుతాపురం మండలం కొండకర్ల ఆవ వద్ద ఘనంగా ప్రారంభం



**అచ్యుతాపురం, జనవరి 30, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం కొండకర్ల ఆవ వద్ద అనకాపల్లి ఉత్సవాలను జిల్లా ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు లు కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభం చేసారు. అనంతరం కొండకర్ల ఆవలో బోట్ షికారులో మంత్రి కొల్లు రవీంద్ర, స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఎమ్మెల్యేలు సుందరపు విజయ కుమార్ జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ఎస్పీ తదితరులు పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లాకి ప్రతీక ఏటికొప్పాక కొయ్య బొమ్మల తయారీని విధానాన్ని లో ముఖ్య అతిథులు పరిశీలించారు.ఉత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను కూడా అతిథులు సందర్శించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు సి ఎం రమేష్,జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్ పి తుహిన్ సిన్హా, శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్, పంచకర్ల రమేష్ బాబు, కార్పొరేషన్ చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, బత్తుల తాతయ్య బాబు, మల్ల సురేంద్ర, బాలాజీ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అవంతిలో ఘనంగా సినర్జీ ప్రారంభం

### - ఆకట్టుకున్న సాంకేతిక ప్రదర్శనలు - రేపు కొనసాగనున్న సదస్సు



**మాకవరపాలెం, జనవరి 30, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో సినర్జీ–2ఖ26 కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. రెండు రోజుల పాటు సాగే ఈ జాతీయ సాంకేతిక సదస్సును అవంతి విద్యా సంస్థలు చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రాయపూర్ నిట్ డైరెక్టర్ ఆచార్య ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిలో కష్ట పడే సామర్థ్యం, దాగి ఉంటుందని, ఆ శక్తి వెలికి తీయాలని చెప్పారు. అలాగే విద్యార్థులు నిరంతరం జ్ఞానాన్ని మెరుగుపరుచు కోవాలనే ఆసక్తితో ఉండాలి. విజయాలు సాధించడానికి ఎటువంటి అడ్డ దారులు లేవు కష్టపడి పనిచేయడం ఒకటే మార్గమని చెప్పారు. ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యతో జ్ఞానం, గౌరవం, అధికారం వంటివి పొందవచ్చని, అందుకు గాను ప్రతీ విద్యార్థి ప్రస్తుత సాంకేతికతను అందిపుచ్చుకోవాలని సూచించారు. అబ్దుల్ కలాం గారు చెప్పినట్టు పెద్ద పెద్ద కలలు కని, వాటిని సాకారం చేసుకొనే విధంగా కష్టపడాలని చెప్పారు. అందరిలో ఒకరిగా కాకుండా అందరికంటే విలక్షణంగా ఉడాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధులుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం, జుజుజు విభాగం విశాఖపట్నం, ప్రొఫెసర్ సి.హెచ్. వి. వి. ఎస్. భాస్కర రెడ్డి, ఆంధ్ర విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, విశాఖపట్నం. ప్రొఫెసర్ కె. ఎన్. ఎస్. సుమన్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (××ూజు), గణితశాస్త్ర విభాగం, విశాఖపట్నం. డా. ఆర్. రామునాయుడు, టెక్ మహీంద్రా, విజయవాడ, సెంటర్ హెడ్, శ్రీ శ్రీనివాస్ రెడ్డి వీరంరెడ్డి, మౌరిటెక్, విశాఖపట్నం– హెడ్ అనలిటిక్స్ ప్రాక్టీస్, శ్రీ మేకా దీపక్ హాజరయ్యారు.

## హెలికాప్టర్ - పెరామోటింగ్ రైడ్ ప్రారంభం



**అరకులోయ, జనవరి 30, మేజర్‌న్యూస్:** అరకులోయ చలి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రకృతి ప్రేమికులకు సరికొత్త అనుభూతిని అందించేలా అధికారగణం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆకాశ వీధిలో విహరించాలనుకునే వారి కోసం హెలికాప్టర్ రైడ్ తీసుకు వచ్చినట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని చొంపి గ్రామ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ రైడ్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్, పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ,అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ లాంచనంగా శుక్రవారం ప్రారంభించారు. ముందుగా రిబ్బన్ కట్ చేసిన ప్రభుత్వ ఉన్నతాధికారులు కొబ్బరికాయ కొట్టి హెలికాప్టర్ రైడ్ కు శ్రీకారం చుట్టారు. జిల్లా కలెక్టర్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిణి, సహాయ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి హెలికాప్టర్‌లో విహరించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు హెలికాప్టర్ రైడ్ అందుబాటులో ఉంటుందన్నారు. దీనికోసం ఒక్కొక్కరికి రూ. 4000, పెరమోటింగ్ ఒక్కొక్కరికి రూ. 2500లుగా నిర్ణయించామని, ఆఫ్‌లైన్ టికెట్ల ద్వారా ఎవరైనను ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని ఆయన చెప్పారు.

## బొంగరం రూట్ లో మరో అదన బస్సు సౌకర్యం కల్పించాలి!



**పెదబయలు, జనవరి 30, మేజర్‌న్యూస్:** మండలంలోని మారుమూల గోమంగి మీదుగా బొంగరం పంచాయతీ కేంద్రాలలో నడపబడుతున్న ఆర్టిసి బస్సు సౌకర్యం అదనపు సౌకర్యం కల్పించాలని మారుమూల పంచాయతీ వాసులు కోరుతున్నారు. ,జిల్లా కేంద్రం నుండి ఆర్టీసీ బస్సు సింగిల్ సర్వీసు పాడేరు (వయ)పెదబయలు మీదుగా బొంగరం పంచాయతీ కేంద్రం వరకు నడపబడుతున్న ఆర్టీసీ బస్సు సర్వీసు నిత్యం ప్రయాణికులతోరాకపోకలకు రద్దీగా ఉంటుంది ఈ బస్సు పై పాడేరు మొదలుగొని పెదబయలు , బంగా రమెట్ట గోమంగి తదితర ప్రాంతల విద్యార్థి ఉద్యోగ ఉపాధ్యాయ ప్రజలు ప్రతి రోజు ఈ బస్సు పై ఆధారపడి ప్రయాణం చేస్తున్నారు, కేవలం ఒకేఒక బస్సు కావటం వల్లచాలా అవస్థలు పడుతున్నా మన్నారు. కనుక అదనంగా మరో అదనపురెండో బస్సు సర్వీసు ను ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు, ఉద్యోగ ఉపాధ్యాయులు కోరుచున్నాము,

## ఉపాధి హామీని పునరుద్ధరించాలి

### - ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్




దుంబ్రిగుడ, జనవరి 30, మేజర్ న్యూస్: (అల్లూరి జిల్లా): ఉపాధి హామీని పునరుద్ధరించాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం సాగర పంచాయతీ అడప వలస గ్రామంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సూర్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త చట్టం బి వి జి రామ్ జి నూతన చట్టాన్ని ప్రతి ఉపాధి కూలి వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఉపాధి చట్టం పరిరక్షణకు 5 తేదీన మండల కేంద్రంలో జరిగే ధర్నాలో వేలాదిమంది ఉపాధి కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అరకు ఫెస్ట్ గిరిజన సంస్కృతిని చాటే అద్భుత వేదిక

### : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



**అరకులోయ, జనవరి 30, మేజర్‌న్యూస్:** ప్రకృతి రమణీయతకు నెలవైన అరకులోయలో 'అరకు చలి ఫెస్ట్'వేడుకలు కన్నుల పండువగా జరుగుతున్నాయని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్ దినేష్ కుమార్ అన్నారు.చలి ఉత్సవాలలో భాగంగా కలెక్టర్ పలు రకాల వినోద భరితమైన కార్యక్రమాలను శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అరకులోని పైనరీ వంటి ప్రాంతాలు పర్యాటకులకు ఒక కల లాంటి అనుభూతిని అందిస్తాయని కొనియాడారు. ఈ ప్రాంతంలోని పైనరీ చెట్లు 40 నుండి 50 ఏళ్ల నాటివని, ఇటువంటి సహజ సిద్ధమైన అడవిని సృష్టించడం సామాన్యం కాదని ఆయన పేర్కొన్నారు. గిరిజన సంప్రదాయాలను,ఇక్కడి జీవనశైలిని పర్యాటకులకు పరిచయం చేయడానికి ఈ 'చలి ఫెస్ట్' ఒక గొప్ప అవకాశమని అభివర్ణించారు. ఇలాంటి ఉత్సవాల ద్వారా స్థానిక సంస్కృతి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందుతుందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగానే అనేక అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని వివరించారు. పర్యాటక ప్రాంతాలను అనుసంధానించేలా గత ఏడాది కాలంలోనే దాదాపు రూ.100 కోట్ల నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టారన్నారు.పంచాయతీ రాజ్ శాఖ ద్వారా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మారుమూల గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక ప్రేమతో అనేక ప్రాజెక్టులను మంజూరు చేశారని తెలిపారు.అడవి తల్లి బాట కార్యక్రమం కింద 1000 కోట్లతో ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రకృతిని సంరక్షిస్తూనే పర్యాటక అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేలా పకడ్బందీ యాక్షన్ ప్లాన్‌తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. ముఖ్యమంత్రి మార్గనిర్దేశంలో జరుగుతున్న ఈ వేడుకలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సరికొత్త బాటలు వేస్తాయన్నారు.జిల్లాలోని ప్రకృతి అందాలకు నిలయమైన అరకులోయ పర్యాటక రంగంలో సరికొత్త పుంతలు తొక్కుతోందని, పర్యాటకుల కోసం త్వరలోనే అత్యాధునిక సౌకర్యాలతో కూడిన క్యారవాన్ పార్క్ అందుబాటులోకి రానుందన్నారు.అరకులోని అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు, కొత్తగా నిర్మించిన రోడ్లు,ఉదయాన్నే కురిసే పొగమంచు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయని, విశాఖపట్నం నుండి కేవలం రెండు గంటల ప్రయాణంతో ఈ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని చేరుకోవచ్చునని,యువతకు స్ఫూర్తి - 'సే నో టు డ్రగ్స్': జిల్లా ఎస్పీ గారి ఆధ్వర్యంలో యువతను ప్రోత్సహిస్తూ సైక్లింగ్ వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే గంజాయి నిర్మూలన' 'డ్రగ్స్ రహిత సమాజం' పట్ల పర్యాటకులకు యువతకు అవగాహన. రాబోయే 3 నుండి 4 నెలల్లో క్యారవాన్ పార్క్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుందని ఆయన చెప్పారు. రుచికరమైన ఆహారం పొందేందుకు వీలుగా రెస్టారెంట్లు సిద్ధమవుతున్నాయన్నారు. అరకులో పర్యావరణాన్ని కాపాడుతూ, పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్న డి.ఎఫ్.ఓ, అటవీ శాఖ బృందానికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ఇకపై అరకు సందర్శన కేవలం ఫోటోలు తీసుకోవడానికే పరిమితం కాకుండా, ఒక మధురమైన బస అనుభూతిని అందించే అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా మారబోతోందని ఆనందం వ్యక్తం చేశారు. అరకు ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా ఉదయం 09.00 గంటలకు లోతేరు జంక్షన్ నుండి అరకు పైనరీ వరకు నిర్వహించిన సైక్లింగ్ కార్యక్రమాన్ని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సైక్లింగ్ కార్యక్రమం గంజాయి నిర్మూలన నినాదంతో కొనసాగింది. అరుకు సైక్లింగ్ 2026 పోటీలలో పాల్గొన్న వారిలో 42 మంది గెలుపొందారు.ఈ సైక్లింగ్ పోటీల్లోని విజేతల వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి. విశాఖపట్నంకి చెందిన కె. వంశీ కిరణ్ మొదటి స్థానం. కైవసం చేసుకొని రూ 25,000, ఎన్ అఖిలేష్ ద్వితీయ స్థానంలో కైవసం చేసుకొని రూ.15,000,జి శ్యాం మనోహర్ తృతీయ స్థానం కైవసం చేసుకొని రూ.10,000లు వంతున జిల్లా కలెక్టర్, అతిథులు అభ్యర్థులకు నగదు పారితోషికం అందజేశారు. మొదటి స్థానం కైవసం చేసుకున్న జాతీయ సైక్లింగ్ ప్లేయర్ కె. వంశీ కిరణ్ తన స్పందన వివరించారు. అంతకుముందు అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్ధర్ మాట్లాడుతూ అరకు ఫెస్టివల్ లో మోస్ట్ వెల్కమ్. ఈరోజు మన ఈ సైకిల్ ర్యాలీలో ముఖ్యమైన విశాఖపట్నం నుండి మరియు మిగతా ప్రాంతం నుండి వచ్చిన వాళ్ళు బాగా పార్టిసిపేట్ చేసి.. ఈ సే నో టు డ్రగ్స్ క్యాంపెయిన్ మనకి గతంలో ఈ వన్ అండ్ హాఫ్ ఇయర్ నుండి జరుగుతున్న పనిని ఒక స్టేట్ లెవల్ ప్లాట్‌ఫార్మ్‌లో ఈ రోజు మనకి ప్రెసెంట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అతిథులు సే నో టు డ్రగ్స్ టీ-షర్ట్స్ ని విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ దొన్ను దొర, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ తేజవతి, అరుకు పార్లమెంట్ అబ్జర్వర్ శివరామకృష్ణ, జనసేన ఇన్చార్జి శెట్టి చిరంజీవి, ఏఎంసీ ఛైర్మన్ లక్ష్మి, సర్పంచ్లు పూజారి, దాస్ మాట్లాడుతూ ఈ అరకు ఫెస్ట్ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, గంజాయి రహిత అరకుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలన్నారు. అలాగే అరకులో ఎక్కువ పర్యాటక ప్రదేశాలు ఉండడం వల్ల అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారని ప్లాస్టిక్ వినియోగం, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.కార్యక్రమంలో అతిథులు గిరిజన నృత్యం చేయడం కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఒక ఉత్సాహం చోటు చేసుకుంది.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపుజ, డిఎస్పి అభిషేక్, సహాయకలెక్టర్ సాహిత్,ఇంచార్జ్ డిఎఫ్ఓ కె. ఉమామహేశ్వరి, ఆర్డిఓ ఎం.వి.ఎస్ లోకేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## 28వ వార్డులో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన చింతకాయల పద్మావతి

### - 28వ వార్డులో రూ. 18.5 లక్షలతో డ్రైనేజీ పనుల ప్రారంభం -

### నర్సీపట్నం అభివృద్ధికి రూ. 24 కోట్లు : చింతకాయల పద్మావతి



**నర్సీపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పనిచేస్తున్నారని, అందులో భాగంగానే పట్టణంలోని 28 వార్డుల కోసం రూ. 24 కోట్ల నిధులను వెచ్చిస్తున్నామని 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి గారు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 28వ వార్డు పరిధి అయ్యన్న కాలనీ లో గల ఏడు వీధులలో రూ. 18.5 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పనులకు ఆమె కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని విమర్శించారు. గత మూడేళ్ల కాలంలో వార్డుల్లో కనీసం ఒక విద్యుత్ స్తంభం గానీ, బల్బు గానీ వేయలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యన్నపాత్రుడు గారు విజయం సాధించిన వెంటనే అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఇప్పటికే అయ్యన్న కాలనీలో రూ. 1.40 కోట్ల నిధులతో పనులు చేపట్టామని, అందులో రూ. 1.20 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్తయిందని, మిగిలిన రూ. 20 లక్షల పనులు త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మాట ఇస్తే తప్పని నాయకుడు అయ్యన్నపాత్రుడు అని, గత ఎన్నికల సమయంలో వార్డుల్లో పర్యటించినప్పుడు ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తున్నామని పద్మావతి గారు స్పష్టం చేశారు. పని చేసే నాయకుడిని ఆదరిస్తేనే వార్డులు, గ్రామాలు బాగుపడతాయని, ప్రజల భవిష్యత్తు మెరుగుపడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ, రావణపల్లి నీటి సంఘం ఛైర్మన్ రాజేశ్వరరావు, 28వ వార్డు కౌన్సిలర్ డబ్బీర్ శ్రీకాంత్ వార్డు నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి నివాళులర్పించిన నాయకులు



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 30, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ టూరిజం మొట్టమొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అనకాపల్లి ఉత్సవ్ లో భాగంగా ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డ్ లో ఫ్లవర్ షోలో భాగంగా శు క్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి, నర్సీపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, జిల్లా విజయ్ కృష్ణన్ పూలమాల వేసి నివాళు లర్పించారు.

## రెండు గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు



**దేవరాపల్లి, జనవరి 30, మేజర్‌న్యూస్:** మండలంలోని ములకలాపల్లి, చిననందిపల్లి గ్రామాల్లో పశు వైద్యాధికారులు జి. గాయిత్రీ దేవి, ప్రియాంక ఆధ్వర్యంలో శుక్రవారం పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాలను సర్పంచ్ కొండబాబు, ఎంపీటీసీ మజ్జి రాజు, వైస్ సర్పంచ్ బండారు అనిత, పిఎసిఎస్ అధ్యక్షుడు పూడి సత్యరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో పెద్ద పశువులు, దూడలకు నులిపురుగుల నివారణ చికిత్సలు నిర్వహించారు. పశువులకు కృత్రిమ గర్భధారణ, చూలీ తనిఖీ, అవసరమైన చికిత్సలు చేశారు. కోళ్లకు రాణికేట్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ వో శశికళ, వెయ్యి సురేష్ శ్రీను నాయుడు దివ్య, భాను, రమేష్ బుచ్చిబాబు గోపాలమిత్ర శ్రీను పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్డెడ జన్మదిన వేడుకలు



**మునగపాక, జనవరి 30, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ప్రభుత్వ ఆసుపత్రిలో అనకాపల్లి పార్లమెంట్ వైసిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ జన్మదినం సందర్భంగా, వారి అభిమానుల ఆధ్వర్యంలో శుక్రవారం రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు, సర్పంచ్ దిమ్మల అప్పారావు,బీశెట్టి గంగ అప్పలనాయుడు, మండల వైసీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశి బాబు, పాల సంఘం అధ్యక్షులు మల్ల సంజీవరావు, చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించి విద్యార్థి దశ నుంచి రాజకీయ లక్షణాలు అలవర్చుకొని, కష్టంలో ఉన్న కార్యకర్తకి, ఆపదలో ఉన్న ప్రజలను వెంటనే ఆదుకొని ప్రజలలో సుస్థిర స్థానం బొడ్డేడ ప్రసాద్ సంపాదించుకున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో మండలంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## తోటాడలో పశు ఆరోగ్య శిబిరశీ



**మునగపాక, జనవరి 30, మేజర్‌న్యూస్:** మండలంలో తోటాడ గ్రామపంచాయతీలో శుక్రవారం మునగపాక పశువైద్యాధికారి మౌనిక, తోటాడ గ్రామ పంచాయతీ పశువైద్యాధికారి పి. నాగేశ్వరరావు పశువులకు గర్భకోస పరీక్షలు చేసి తగిన చికిత్సలు చేయడం జరిగింది. మరియు పశు వైద్య చికిత్సలు పాడి రైతులు పశువులకు వైద్యం చేయించుకోవడం జరిగింది తోటాడ పంచాయతీ గ్రామ సర్పంచ్ దొడ్డి కోటేశ్వరరావు మాట్లాడుతూ పాడి రైతుల వల్ల ఎంతోమంది లబ్ధి పొందుతున్నారని ఈ తోటాడ పంచాయతీ కాకుండా చుట్టుపక్కల ఎక్కువగా రైతులు పాడి మీద ఆధారపడి బతుకుతున్నారని ఈ పశు వైద్య శిబిరంలో మాట్లాడడం జరిగింది అలాగే కొంతమంది పాడీ రైతులు తమకు ఎండాకాలం వస్తే నీరు అందట్లేదని గ్రామ సర్పంచ్ కోటేశ్వరావు విన్నవించుకున్నారు గ్రామ సర్పంచ్ కోటేశ్వరరావు స్పందిస్తూ త్వరలో మీ సమస్య పరిష్కరించి పశు వులకు నీరు అందించే విధంగా జరుగుతుందని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో కోరుబిల్లి చంద్రశేఖర్ కోరుబిల్లి వెంకట్ కోరుమిల్లి కుమార్ బొడ్డేడ సూరి అప్పారావు బొడ్డేడ ఆదిమూర్తి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు .

## హోంగార్డు కుటుంబానికి బాసట

### – రూ.4.06 లక్షల ఆర్థిక సాయం అందజేసిన జిల్లా ఎస్పీ



**అనకాపల్లి, జనవరి 30, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ఉంటూ అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయిన హోంగార్డు కుటుంబానికి తోటి సిబ్బంది అండగా నిలిచారు. నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన హోంగార్డు పంచద వెంకటరమణ కుటుంబాన్ని ఆదుకునేందుకు అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చొరవ తీసుకున్నారు. మృతుడి భార్య భవానికి రూ.4,06,535/- నగదు చెక్కును ఎస్పీ తన కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు తమ ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను స్వచ్ఛందంగా విరాళంగా ఇచ్చారు. తోటి సిబ్బంది ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునే సంప్రదాయాన్ని పాటిస్తూ ఈ ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోంగార్డులు విధి నిర్వహణలో మృతి చెందినా లేదా పదవీ విరమణ పొందినా వారి కుటుంబాలకు భరోసా కల్పించడం పోలీస్ శాఖ బాధ్యత అని పేర్కొన్నారు. తోటి ఉద్యోగులు చూపిన ఈ చొరవ అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఏవో సి.హెచ్.తిలక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ టి.రమేష్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## బొడ్డెడ కు శుభాకాంక్షలు తెలిపిన పైల



**పరవాడ, జనవరి 30, మేజర్‌న్యూస్:** రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి పార్లమెంటు సమన్వయకర్త మరియు అరకు పార్లమెంటు పరిశీలకులు బొడ్డెడ ప్రసాద్ జన్మదినం సందర్భంగా మునగపాక లో గల వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువా తో సత్కరించి పూలమొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేసిన రాష్ట్ర కార్యదర్శి మరియు మాడుగుల,పాయకరావుపేట నియోజకవర్గాల వైసీపీ పరిశీలకులు పైలా శ్రీనివాసరావు .ఈ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియచేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామానాయుడు, పరవాడ మండలం వైయస్సార్సీపిఅధ్యక్షులు కోన రామారావు,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు, పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైలా జూనియర్ అప్పలనాయుడు, పైలా గరగ పైడంనాయుడు,చుక్క కాశి,ములకలపల్లి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సవాలకు ముందే ఆలయం వద్ద జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేయాలి

### – ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు



**రావికమతం, జనవరి 30, మేజర్‌న్యూస్:** పోతురాజు బాబు ఉత్సవాలకు ముందే జంగిల్ క్లియరెన్స్ పూర్తి చేయాలని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ఆదేశించారు. మండలంలో చీమలపాడు పంచాయతీ కళ్యాణపులోవ లో పురాతన పోతురాజు బాబు ఆలయం వద్ద శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు భారీ స్థాయిలో ఉత్సవాలు నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఈ ఉత్సవాలకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలిరావడం ఆనవాయితీ. వీరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఆలయానికి చెందిన 48 ఎకరాల భూమిలో ఉన్న పనికిరాని తుప్పలను తొలగించాలని బుధవారం ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆలయం వద్ద కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజన కొండనాయుడు, మాజీ ఎంపిటిసి బంటు శ్రీనివాసరావులు యంత్రాలతో పనులు చేయిస్తున్నారు వీటిని ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. ఆలయం వద్ద మహిళలకు ప్రజలకు వేరువేరుగా క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, అన్న ప్రసాద వితరణకు ఒక ఎకరం స్థలం శుభ్రం చేయాలని తెలిపారు.

## సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

### – ఆర్జీయూకేటీలో 'జెన్ ఏఐ'పై వర్క్‌షాప్ ప్రారంభం




**ఎచ్చెర్ల, జనవరి 30, మేజర్‌న్యూస్:** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ ప్రొ. కొక్కిరాల వెంకట ధన బాలాజీ సూచించారు. క్యాంపస్‌లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'జెన్ ఏఐ ఎస్డీఎల్సీ' అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్‌షాప్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. సారికి టెక్నాలజీస్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సీఈఓ ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధునిక కృత్రిమ మేధస్సుపై శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ. ఉద్భవిస్తున్న సాంకేతికతల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఇటువంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రాయోగిక నైపుణ్యాలు పెంపొందించడం, నైతికమైన ఏఐ వినియోగంపై అవగాహన కల్పించడమే ఈ వర్క్‌షాప్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. రెండు రోజుల పాటు సాగే ఈ శిక్షణలో విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో ఏఐ పాత్ర ఆవిష్కరణలపై సమగ్ర అవగాహన కల్పించనున్నారు. సి.ఎస్.ఇ విభాగాధిపతి కోడా దిలీప్ కుమార్ కన్వీనర్‌గా, డి. పద్మావతి సహ-కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న ఈ కార్యక్రమంలో అకడమిక్ డీన్ డా. ఎం. రామకృష్ణ, ఏఓ డా. ముని రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డా. వాసు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## లబ్బ ఆశ్రమ పాఠశాల తనికీ చేసిన డెప్యూటీ డిఇఓ

**– యస్ యస్ సి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధన కు కృషిచేయండి**



**కొత్తూరు, జనవరి 30, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం పరిధి లో గల గిరిజన ఆశ్రమ పాఠశాలను సీతంపేట ఐటిడిఎ డెప్యూటీ డిఇఓ పాలక నారాయుడు శుక్రవారం తనికీ చేశారు. ఆయన తో పాటు జిసిడిఓ రాములమ్మ , ఎయంఓ చిరంజీవులు, పాల్గొన్నారు. పదివ తరగతి పరీక్షా పలితాల్లో శతశాతం వచ్చేటట్లు కృషి చేయాలని ఆయన ఉపాధ్యాయుల కు సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పదివ తరగతి పాసయ్యేవిధంగా సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రణాళికలు రూపొందించుకొని శత శాతం ఉత్తీర్ణత సాధన కు కృషి చేయాలనీ ఉపాధ్యాయులను ఆదేశించారు. జి – యఫ్ యల్ యన్ థర్డ్ క్లాస్ నుండి తొమ్మిది తరగతి వరకు సక్రమంగా అమలు జరిగేటట్లు చూడాలని అన్నారు. విద్యా ప్రగతిలో అందరికీ చదవడం వ్రాయడం రావాలని అన్నారు. పాఠశాల పరిసరాసలు , వాష్ రూమ్ లు పరిశుభ్రంగా ఉంచాలని , పాఠశాలలో ఆహ్లాదకరమైన వతావరణం ఉండాలని అన్నారు. పాఠశాల తనికీలో హెచ్ యం విశ్వనాదం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళా రక్షణకు శక్తి యాప్...

**– శక్తి టీం 1 ఇంచార్జ్, ఏ ఎస్ ఐ, అరుణకుమారి**




**శ్రీకాకుళం, జనవరి 30, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పట్టణంలోని ఆర్కే నగర్ లోని ఒక ప్రైవేటు వసతి గృహంలో శక్తి ఆప్ అవగాహన కార్యక్రమాన్ని శక్తి టీం 1 ఏఎస్ఐ అరుణ కుమారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మహిళలకు ఆపద సమయంలో శక్తి యాప్ ద్వారా తక్షణ పోలీస్ సహాయం అందుతుందని, శక్తి యాప్ను తప్పనిసరిగా అందరు మహిళలు డౌన్లోడ్ చేసుకోవాలని ఏఎస్ఐ అరుణ కుమారి సూచించారు. శక్తి యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్ల పనితీరును మహిళలకు తెలియజేశారు. మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఎటువంటి పోలీస్ సహాయానికైనా శక్తి యాప్ ఉపయోగించి ఎస్ ఓ ఎస్ ను టచ్ చేస్తే 10 నిమిషాల వ్యవధిలో పోలీస్ సహాయమందుతుందని, ఎప్పుడైనా ఎక్కడైనా శక్తి యాప్ను ఉపయోగించవచ్చని వివరించారు. మహిళా భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం యాప్ ద్వారా రక్షణ కల్పిస్తుందని మహిళలందరూ ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. హాస్టల్ నిర్వాహకులు, శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు.

## రమణబాబుకు సహస్ర కలం విభూషణ్ బిరుదు




**నరసన్నపేట, జనవరి 30, మేజర్‌న్యూస్:** హైదరాబాద్ కు చెందిన ప్రముఖ సంగీత సాహిత్య సామాజిక సేవాసంస్థ అయిన కలం స్నేహం సమూహంలో వివిధ ఇతివృత్తాలతో 1000కి పైగా కవితలు వ్రాసిన నరసన్నపేటకు చెందిన కవి రచయిత ఉదండ్రావు రమణబాబుకు "సహస్ర కలం విభూషణ్" బిరుదునిచ్చి సత్కరిస్తూ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సినీనటులు గాయకులు సంగీత దర్శకులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య బిరుదు ప్రశంసా పత్రాన్ని వాట్సాప్ వేదికగా అందజేశారు. అరుదైన "సహస్ర కలం విభూషణ్" బిరుదు పొందిన రమణబాబును కలం స్నేహం అడ్మిన్లు హరిరమణ సావిత్రి రవి దేశాయ్ కలం స్నేహం సభ్యులు నరసన్నపేటకు చెందిన పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు.

## కల్తీ నెయ్యి బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలి

**– ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్**



**ఆమదాలవలస, జనవరి 30, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి లడ్డు తయారీలో కల్తీ నెయ్య బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణములో శుక్రవారం వన్ వే జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డు ప్రసాదం తయారీలో 68.17 లక్షల కిలోలు కల్తీ నెయ్యి వినియోగించినట్లు సిట్ స్పష్టం చేసిందని తెలిపారు. ఈ కల్తీ నెయ్యి కారణంగా సుమారు 20 కోట్ల లడ్డు ప్రసాదాలు కలుషితమయ్యావని, ఇది కోట్లాదిమంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీసే చర్యని ఎమ్మెల్యే రవికుమార్ విమర్శించారు. లడ్డులో వాడినది నెయ్యి కాదని, పామాయిల్, రసాయనాలు, జంతువుల కొవ్వుతో తయారుచేసిన సింథటిక్ గీ అని ఆరోపించారు. ఈ కల్తీ నెయ్యి కేసులో వైసీపీ పెద్దలు రూ. 251 కోట్లు రూపాయలు అక్రమంగా వైకాపా నాయకులు తమ జేబుల్లో వేసుకున్నారని ఎమ్మెల్యే రవికుమార్ తీవ్రంగా విమర్శించారు. తిరుపతి లడ్డులో ఘోరానికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రవికుమార్ డిమాండ్ చేశారు. పవిత్రమైన దేవాలయాలు, ప్రసాదాలను కలుషితం చేసిన వారిని బు ప్రజలు ఎప్పటికీ క్షమించరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, జనసేన మండల పార్టీ నాయకుడు వీరగొట్టపు బాలమురళి, బిజెపి నాయకులు పేడాడ సూరపనాయుడు, తమ్మినేని సుజాత, తెలుగు యువత అధ్యక్షుడు తమ్మినేని నాని, మాజీ వైస్ చైర్మన్ కె.వి రాజ్యలక్ష్మి, నూకరాజు, సనపల డిల్లేశ్వరరావు, చాపర విజయలక్ష్మి,గొండు రమణమూర్తి, బోయిన సునీత, ఎండ అప్పలనాయుడు, నియోజవర్గం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎంఈఓ ను సన్మానించిన ఉపాధ్యాయులు...



**నరసన్నపేట, జనవరి 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశాన్ని మండల విద్యాశాఖ అధికారుల అధ్యక్షతన మండల పరిషత్ సమావేశం నందు శుక్రవారం నిర్వహించారు. ప్రతి పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్, జి ఎఫ్ ఎల్ ఎన్, 100 డేస్ ప్లాన్ చక్కగా నిర్వహించాలని, 10వ తరగతి వార్షిక పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా విద్యార్థులను సిద్ధం చేయాలని ఎంఈఓ లు ఆదేశించారు. మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ఉమ్మడి కార్యాచరణతో తల్లిదండ్రులను ఒప్పించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఎంఈఓ సూచించారు. ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని ఎం ఈ ఓ అన్నారు. పాఠశాలల ఆన్లైన్ వర్కులు, స్టూడెంట్ మార్క్స్ ఎంట్రీ పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ విద్యాశాఖ అధికారిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావును నరసన్నపేట మండల ఉపాధ్యాయులందరూ ఘనంగా సన్మానించారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో సిఆర్ఎంటిగా విధులు నిర్వహిస్తున్న పాగోటి లక్ష్మణరావు సమగ్ర శిక్ష వారిచే ఉత్తమ సిఆర్ఎంటిగా అవార్డును పొందిన సందర్భంగా లక్ష్మణరావు ను ఉపాధ్యాయులందరూ సన్మానించారు.

## పిజిఆర్ఎస్ ఫిర్యాదు పై మైనింగ్ అధికారులు దర్యాప్తు



**దేవరాపల్లి, జనవరి 30, మేజర్‌న్యూస్:** మైనింగ్ పేరు చెప్పి మెరిట్ సంస్థ ద్వారా వసూళ్లు చేస్తున్న సీనారీస్ వసూళ్లను తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కు ఈనెల 19న వెంకన్న చేసిన పిర్యాదు పై మైనింగ్ అధికారులు శుక్రవారం దేవరాపల్లిలో దర్యాప్తు జరిపారు. మైనింగ్, రవాణాను అడ్డు కట్ట వేసేందుకు సీనరేజ్ వసూళ్లను మెరిట్ ప్రైవేటు సంస్థకు అప్పగించిందని తెలిపారు. దీంతో ఆ సంస్థ జిల్లాలో పలుచోట్ల చెక్ పోస్టు లను ఏర్పాటు చేసి.ఈ చెక్ పోస్టుల్లో నిబంధనలు అమలు చేయకుండా ఇష్టానుసారంగా డబ్బులు వసూళ్లు చే స్తున్నారని తెలిపారు. నిజానికి అంచనా ప్రకారం లెక్కేసి నిబంధనల ప్రకారం క్వారీలున్న ప్రాంతాల్లో గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించి. గ్రానైట్, గ్రావెల్, క్రషర్, నల్ల రాయి, మెటల్ రవాణా వాహనాలకు వే బిల్లు లేకపోతే, వాటి నుంచి సీనరేజ్ వసూలు చేయాలని అలా కాకుండా సాధారణ రైతులు సైతం ఇల్లుకట్టు కోవడానికి, పోలాలు ఎత్తుపళ్ళాలు సరి చేయడానికి మట్టి తవ్వకాలు చేసిన డబ్బులు వసూళ్లు చేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు పొందిన సంస్థ ముద్రించిన బిల్లులు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. కొన్ని చోట్ల చేతి రాతతో వాహనం నంబర్, సమయం, తేదీ, చెక్ పాయింట్ పేరు రాసి అదే రశీదంటూ డ్రైవర్ చేతిలో పెట్టేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు పొందిన సంస్థ పేరు, చిరునామా, సీనరేజ్ వసూలు సొమ్ము కూడా వేయ వలసి ఉంద న్నారు. వాస్తవానికి ఈ చెల్లింపులంతా. ఆన్లైన్ రూపంలోనే జరగాలి కానీ అలా జరగడం లేదన్నారు. ఒక వేళ నిలదీసి అడిగినా ఫోన్ చేసి బెదిరింపులకు సంస్థ ఏజెంట్లు పూనుకుంటున్నారని తెలిపారు. దీని వలన సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అక్రమ మైనింగ్ దందాను వెంటనే నిలుపుదల చేయాలని పిర్యాదులో వెంకన్న పేర్కొన్నారు. అనంతరం మైనింగ్ అధికారులు వెంకన్న ద్వారా లిఖిత పూర్వకంగా పీర్యాదు తీసుకుని అనుమతి ఇచ్చిన మైనింగ్ ద్వారానే సీనారీస్ వసూళ్లు చేయాలి దీనిపై సమగ్రమైన దర్యాప్తు జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందించి చర్యలు తీసుకుంటామని మైనింగ్ అధికారులు స్పష్టం చేశారు.

## మాడుగులలో బీసీ హాస్టల్ పిల్లలు అస్వస్థతకు గురయ్యారు

**విమాడుగుల, జనవరి 30, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం లో బీసీ హాస్టల్ పిల్లలు ఉదయం కిచిడి తిని అస్వస్థతకు గురయ్యారు ఉదయం స్కూలుకెల్ల గా స్కూల్లో అసెంబ్లీలో కళ్ళు తిరుగుతున్నాయని స్కూల్లో టీచర్స్కు చెప్పగా వెంటనే హాస్టల్ వార్డెన్ విషయం తెలుసుకొని పిల్లలను గవర్నమెంట్ ఆస్పత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందించారు టీచర్స్ వెళ్ళగా చిన్న పిల్లలు డాక్టర్ పరిశీలించి ఫుడ్ పాయిజన్ కాదని పిల్లలకు బాగానే ఉందని అన్నారు వైద్యం అందిస్తున్నామని ఆయన అన్నరూ పిల్లలను నాయకులు అధికారులు పలువురు పరామర్శించారు.



# కలిగొట్ల పాఠశాలను సందర్శించిన అకాడమిక్ మోనిటరింగ్ సభ్యులు



**దేవరాపల్లి, జనవరి 30, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా అకాడమిక్ మానిటరింగ్ సభ్యులు శుక్రవారం పలు పాఠశాలలను సందర్శించారు. మండలంలోని కలిగొట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి కి అమలవుతున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై వారు పరిశీలించారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రగతిని పరిశీలించారు. విద్యార్థుల నోటుబుక్కులు, అసెస్మెంట్ రిజిస్టర్లు, రోజువారి జరుగుతున్న స్లిప్ టెస్టులను, పరిశీలించి ఫలితాల సగటును పరిశీలించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజన పథకము అమలవుతున్న తీరు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల లో రైజింగ్ స్టార్స్ (వెనుకబడిన విద్యార్థులు)లను షైనింగ్ స్టార్స్ గా మార్చడానికి ఉపాధ్యాయులు చేపడుతున్న కార్యాచరణ ప్రణాళికలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఇంచార్జ్ వి. శేషగిరిరావు, కె. అప్పలరాజు, టీవీఎస్ ప్రసాద్, ఎన్ వి ఎస్ సోమయాజులు, వై.ఈశ్వర రెడ్డి, పి ఎస్ ఎం కామేశ్వరరావు, ఎల్. బాబురావు, పి వి జి ఎన్ నాగేంద్ర, తదితరులు ఉన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే అసత్య ప్రచారం

**– భక్తులకు కూటమి నాయకులు క్షమాపణ చెప్పాలి**

**– వైసిపి మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అనురాధ డిమాండ్**



**దేవరాపల్లి, జనవరి 30, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందంటూ అసత్య ప్రచారం చేసిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే భక్తులకు క్షమాపణ చెప్పాలని వైఎస్సార్సీపీ మహిళా విభాగం జోన్-1 వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లె అనురాధ డిమాండ్ చేశారు. దేవరాపల్లి మండలం తారువలో శుక్రవారం ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. తిరుమల లడ్డూ ప్రసాదానికి వినియోగించిన నెయ్యిలో జంతు కొవ్వు కలవలేదని సిబిఐ సిట్ చార్జ్ చిట్ ద్వారా చెప్పడంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిందంతా దుష్ప్రచారమేనని తేలిపోయిందన్నారు. రాజకీయ లబ్ధి కోసం కోట్లాది మంది భక్తుల మనోభావాలతో చెలగాటమాడటం అత్యంత దుర్మార్గమని ఆమె తీవ్రంగా మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డిని ప్రజాక్షేత్రంలో రాజకీయంగా ఎదుర్కోలేకనే అసత్య ప్రచారాలతో నీచ రాజకీయాలకు కూటమి నాయకులు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

## దేశ వ్యాప్త సమ్మెలో అసంఘటితరంగా కార్మికులు పాల్గొనాలి




**రావికమతం, జనవరి 30, మేజర్‌న్యూస్:** దేశ వ్యాప్త సమ్మెలో అసంఘటితరంగ కార్మికులు పాల్గొనాలని సిఐటియు జిల్లా వివి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మండల సిఐటియు కన్వీనర్ వజ్రపు సత్యవతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అసంఘటిత రంగ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల రక్షణ కోసం ప్రస్తుతం అమలు చట్టలు ను కేంద్ర ప్రభుత్వం రద్దుచేసి కొత్తగా లేబర్ కోడ్స్ అమలులోకి తెచ్చిందన్నారు. దీనివల్ల అసంఘటితరంగా ఉన్న కార్మికులు కు రక్షణ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తత్వం చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న అసంఘటిత రంగ కార్మికులు దేశవ్యాప్త సమ్మె తలపట్టె రని వివరించారు ఈ రోజున అసంఘటితంగా కార్మికులు విధులు బహిష్కరించి సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# బెల్లం మార్కెట్ యార్డ్ లో అట్టహాసంగా పుష్ప ప్రదర్శన

**– ప్రారంభించిన స్పీకర్ అయ్యన్న పాత్రుడు, ఇంచార్జి మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సి ఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 30, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అనకాపల్లి కొండకర్ల ముత్యాలమ్మ పాలెం లో అనకాపల్లి ఉత్సవాల పేరిట భారీ కార్యక్రమాలతో జిల్లా యంత్రాంగం నిర్వహిస్తున్న ఉత్సవాలకు అత్యంత ప్రజదరణ కనిపించింది. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పెందుర్తి ఎమ్మెల్యే పంచికర్ల రమేష్ బాబు, ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు వారి ప్రాంతాల్లో ఉత్సవాలు నిర్వహణకు దగ్గరుండి భారీ ఏర్పాట్లు చేయించారు. సాయంత్రం అనకాపల్లి ముత్యాలమ్మ పాలెం లో ఏర్పాటుచేసిన సంగీత విభావరి, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అనకాపల్లి ఉత్సావ్ లో బాగంగా వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో జిల్లా ఉద్యన, మార్కెటింగ్ మరియు జీవీఎంసి సహకారంతో అనకాపల్లి పట్టణం స్థానిక ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన పుష్ప ప్రదర్శనను శుక్రవారం ఆంధ్రప్రదేశ్ శాసన సభా స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ డాక్టర్ సి ఎం రమేష్, ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, వీఎంఆర్డీఏ కమిషనర్ ఎస్.తేజ్ భరాత్ లతో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూ పుష్ప ప్రదర్శన ఎంతో నయనానందకరంగా ఉందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయడంపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని, అందులో భాగంగానే ఈ అనకాపల్లి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పుష్ప ప్రదర్శన ని అతి తక్కువ సమయంలో విజయ వంతం చేసిన జిల్లా యంత్రాంగానికి, పత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనకాపల్లి జిల్లా పర్యాటక శాఖలో బాగంగా బీచ్ లను, టెంపుల్ టూరిజం ని అభివృద్ధి పరిచి, ప్రజల ఒత్తిడి తగ్గించడానికి టూరిజం బాగా ఉపయోగ పడుతుందన్నారు, ఎంపీ డాక్టర్ సిఎం రమేష్ మాట్లాడుతూ అనకాపల్లి ఉత్సవాలను ప్రజలందరూ ఆస్వాదిస్తున్నారని తెలిపారు. జిల్లాను పర్యాటకంగా అభివృద్ధి చేయడంపై ప్రత్యేక ద్రుష్టి పెడతామన్నారు. ప్రజలందరూ ఆనందంగా ఉండాలని, భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమలు చేస్తాం అన్నారు. ఎటువంటి అవంతరాలు లేకుండా ఈ పుష్ప ప్రదర్శన ను విజయవంతం చేసిన స్థానిక ఎమ్మెల్యే కొణతల రామ కృష్ణ కి, జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ నేడు, రేపు రెండు రోజుల వరకు స్థానిక ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డ్ లో పుష్ప ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. ప్రవేశం ఉచితమని, సందర్శకులు తప్పక వినియోగించుకోవాలని తెలిపారు .వీఎంఆర్డీఏ కమిషనర్ మరియు చైర్మన్ ఎస్. తేజ్ భరాత్, ప్రణవ్ గోపాల్ ఈ కార్యక్రమం లో జిల్లా టిడిపి అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్, డి సి ఎం ఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, జిల్లా ఉద్యన శాఖ అధికారి ఏ.రాజా శేఖరం, పర్యాటక శాఖ ప్రాంతీయ సంచాలకులు కళ్యాణి, అనకాపల్లి ఆర్డీఓ షేక్ అయిషా, డి ఎస్పీ శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం



**దేవరాపల్లి, జనవరి 30, మేజర్ న్యూస్:** డాక్టర్ బీ.ఆర్ అంబేడ్కర్ గురుకుల విద్యాలయంలో 2026-2027 విద్యా సంవత్సరానికి గాను ఐదు నుంచి పదో తరగతి వరకు, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెనుగుపూడి గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్. విక్టర్ పాల్ తెలిపారు. ఫిబ్రవరి 19 సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఐదు నుంచి పదో తరగతి వరకు జిల్లాలో ఏదైనా ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో అంతకు ముందు తరగతి పూర్తి చేసి ఉండాలన్నారు. ఇంటర్ ఫస్టియర్ చేరేందుకు 2025-26లో రెగ్యులర్ పద్ధతిలో పదో తరగతి పూర్తి చేసి ఉండాలన్నారు. మార్చి 1న ప్రవేశ పరీక్ష ఉదయం 9:30 నుంచి 11 గంటలకు వరకు, మధ్యాహ్నం 3 నుంచి 4:30 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాల కోసం 9949273017, 9705356035 సంప్రదించాలని విక్టర్ పాల్ కోరారు.

## గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే బండారుకు అభినందనలు



**దేవరాపల్లి, జనవరి 30, మేజర్‌న్యూస్:** మండలంలోని తారువ గ్రామాభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యన్నారాయణమూర్తి రూ. 20 లక్షలు మంజూరు చేయడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షురాలు అల్లు సరోజ శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం స్థానిక విలేఖరులతో శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో ఎమ్మెల్యే బండారు పాల్గొన్నప్పుడు మా గ్రామ సమస్యలను తెలియజేయడం జరిగిందన్నారు. మా గ్రామ స్మశాన వాటిక అభివృద్ధికి గ్రామంలోని సిసి రోడ్లు నిర్మాణానికి రూ.20 లక్షలు నిధులు మంజూరు చేశారని అన్నారు. అలాగే బత్తుల సాగునీటి కాలువపై వంతెన నిర్మాణ పనులు త్వరలోనే చేపడుతామని జలాశయం అధికారులు తెలిపారన్నారు.

## ఆకట్టుకుంటున్న ఫ్లవర్ షో ను సందర్శించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పట్టణంలో 'అనకాపల్లి ఉత్సవ్' శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఉత్సవాల్లో భాగంగా స్థానిక బెల్లం మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్లవర్ షో (పుష్ప ప్రదర్శన) సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. రంగురంగుల పుష్పాలతో తీర్చిదిద్దిన ఈ ప్రదర్శన ఉత్సవాలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పుష్ప ప్రదర్శనను రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, మరియు అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ గారు, కలెక్టర్ విజయ్ కృష్ణన్ సందర్శించారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పుష్ప అలంకరణలను వారు ఆసక్తిగా తిలకించి, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా పట్టణంలో సందడి నెలకొంది.

## మణికంఠను అభినందించిన ఎమ్మెల్యే...



**నరసన్నపేట, జనవరి 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణానికి చెందిన దుంప మణికంఠ ఇటీవల విడుదలైన గ్రూప్-2 ఫలితాలలో డిప్యూటీ తాహసిల్దార్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మణికంఠను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చడంలో విద్యార్థులు కృషి చేయాలని, నిరంతర శ్రమ ఉత్తమ ఫలితాన్ని అందిస్తుందని, ఉన్నత ఉద్యోగ సాధనకు అవిరాళ కృషి అవసరమని ఎమ్మెల్యే అన్నారు. మణికంఠను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించేందుకు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పెద్దాడ లత, మణికంఠ తండ్రి సీతారామ రాజు, నరసన్నపేట టిడిపి నాయకులు ఉన్నారు.

## జాతిపిత మహాత్మా కు ఘన నివాళి

### - గాంధీ స్మృతి వనంలో నివాళులు అర్పించిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జనవరి 30, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ ఆలోచన విధానాలను అనుసరించి ఆచరణకు కృషి చేద్దామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు, శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శ్రీకాకుళం నగరం గాంధీ స్మృతి వనములో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీ ఆశయాలను ఆలోచన విధానాలను యువతకు భావితరాలకు అందించి సమ సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరం కృషి చేయాలని, ఐక్యమత్యంతో దేశ సమగ్రతకు, అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. గాంధీ మందిరంలో గాంధీ సిద్ధాంతాల పుస్తకమును విడుదల చేశారు. గాంధీ స్మృతి వనం ప్రతినిధులు, కూటమి నాయకులు, నగర ప్రముఖులు, దేశభక్తులు, తదితరులు పాల్గొన్నారు

## సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్‌ను సన్మానించిన సిరిపురం



**కొత్తూరు, జనవరి 30, మేజర్‌న్యూస్:** పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రముఖ సినీ నటుడు రాజేంద్ర ప్రసాద్ ను హైదరాబాద్ లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు, ఆయన సతీమణి, కుమారుడు కలసి రాజేంద్ర ప్రసాద్ నివాసం లో దుస్సాలువ కప్పి సన్మానించారు. విభిన్న పాత్రలు పోషించి ప్రజల మన్ననలు పొందిన రాజజేంద్ర ప్రసాద్ ను పద్మశ్రీ తో కేంద్రప్రభుత్వం సన్మాణించడం హర్షించ దగ్గ విషయ మన్నారు. సినీ కళామ తల్లి ఒడిలో సుమారు నలపై ఏళ్ళు నట జీవితం సాగించిన రాజజేంద్ర ప్రసాద్ ను అభినందనలు తెలియ జేశారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### - సిఐటియు పిలుపు...



**నరసన్నపేట, జనవరి 30, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులను కనీసం 26000 వేతనాలు ఇవ్వాలని దేశవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు సంఘం సిఐటియు పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో నరసన్నపేటలో. యూనియన్ నాయకులు రుప్పకాంతమ్మ, రాధా సిఐటి నాయకులు కాల నరసింహ తలసముద్రం మోహన్ రావు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికుల కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని రాజకీయ వేధింపులాపాలని స్కీం వర్కర్ గా గుర్తించాలని మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు స్వచ్ఛంద సంస్థలకు అప్పచెప్పరాదని ప్రస్తుత ధరల పెరుగుదల అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మెను జయప్రదం కోసం ప్రజల మద్దతు సమ్మె విజయవంతం జరుగుతుందని అన్నారు.

## పిఏసిఎస్ తో రైతులకు ప్రయోజనం



**ఆమదాలవలస, జనవరి 30, మేజర్‌న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలతో (పిఏసిఎస్) రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆముదాలవలస మున్సిపాలిటీ రూ. 85 లక్షల నిధులతో కృష్ణాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిర్మించిన భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు.రైతులకు సమాచారం చేరవేయటం, ఆర్థికలబ్ది, రుణాలు, రుణాల రెన్యువల్సు సమకూరేలా చూడటం వంటి రైతు సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం డిసిసిబి చైర్ పర్సన్ శివ్వాల సూర్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ పి. విశ్వ ప్రసాదు, జిల్లా టిడిపి అధ్యక్షులు మొదలవలస రమేషు, మండల టిడిపి అధ్యక్షులు నూకరాజు, కృష్ణాపురం సహకార సంఘం అధ్యక్షులు శిమ్మ మాధవి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు డిల్లేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పాయిజన్ తాగిన యువకుడు

**సంతబొమ్మాళి, జనవరి 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం శివరాంపురం గ్రామానికి చెందిన బోర మల్లేష్ అనే యువకుడు పాయిజన్ తాగి నౌపడలో శుక్రవారం పడి ఉన్నారు. వివరాల్లోకి వెళ్తే మూలపేట పోర్టులో సూపర్వైజర్ గా పనిచేస్తున్న బోర మల్లేష్ విధులు ముగించుకుని వచ్చి పాయిజన్ తాగి నౌపడలో గిలగిలా కొట్టుకుంటున్నాడు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఆశ పద్మ తక్షణమే 108 కు కాల్ చేసి సమాచారం అందించారు. వెంటనే స్థానిక పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ పరిమళ తోపాటు గోవిందపురం పీహెచ్సీ డాక్టర్ వినయ్ కుమార్, ఫార్మసిస్ట్ సుబ్రమణ్యం కలిసి చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడనుండి శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. అయితే ఎందుకు పాయిజన్ తాగారన్నది కుటుంబ సభ్యులకు కూడా తెలియలేదు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉంది.

## సమస్యల పరిష్కారమే ధ్యేయం

### - పార్టీ క్యాడర్ తో విస్తృత స్థాయి సమావేశం - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, జనవరి 30, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణలో భాగంగా శ్రీకాకుళం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గొండు శంకర్ శుక్రవారం వివిధ సమస్యలపై ప్రజలనుండి వినతులు స్వీకరించారు. సామాన్య ప్రజానీకం ఎదుర్కొంటున్న త్రాగునీరు, మరుగు నీరు శుద్ధి, పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత, భూ సమస్యలు, వివిధ గ్రామాల నుండి పట్టణాల్లో వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఎమ్మెల్యే సమస్యలపై సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి, పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు అధికారులకు ఆదేశించారు. పార్టీ సీనియర్ కేడర్, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పార్టీకి సేవలు అందించిన నాయకులు మరింత విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. పార్టీని మరింత బలేబృతం చేసేందుకు అందరము సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గం వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లేగ దూడల పెంపకంపై ప్రత్యేక బహుమతులు



**కోటబొమ్మాళి, జనవరి 30, మేజర్‌న్యూస్:** మండలంలోని రేగులపాడు, లక్ష్మీనారాయణపురం, సౌడాం గ్రామాలకు చెందిన 54 దూడలను జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ (డిఎల్‌డిఎ) ఉపసంచాలకులు డాక్టర్ సిహెచ్. సత్యప్రకాష్ ఆధ్వర్యంలో రైతులు ప్రదర్శించగా అందులో మూడు దూడలకు ప్రదమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. శుక్రవారం మండలంలోగల రేగులపాడు రైతు సేవా కేంద్రం పరిధిలో లక్ష్మీపురం గ్రామంలో లేగదూడల ప్రదర్శన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేగదూడల పెంపకంలో పాడిరైతులు మెలుకవులు పాటించాలని అన్నారు. తక్కువ వయసులో ఏపుగా పెరిగిన దూడలను, జాతి బట్టి నిర్ధారించుకొని బహుమతులు ఇవ్వడం జరిగినది. మొదటి మూడు బహుమతులు రేగులపాడు గ్రామము నుంచి రైతులు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా.ఎమ్.లోకనాథం, డా. ఎల్. కిరణ్ కుమార్, డా.ఎమ్.ప్రజ్ఞ చైతన్య, మండల పశువైద్యసహాయక సిబ్బంది పాల్గొన్నారు. మండలము సరియాపల్లి, శ్రీ జగన్నాథపురం, సింహాద్రిపురం, చిన్నబమ్మిడి గ్రామాలలో పశువైద్యాశిభిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలమల విజయలక్ష్మి, కామేశ్వరరావు, బెండి అన్నపూర్ణ, సాసుమహంతి ఆనందరావు, కొర్రాయి మల్లేసు, పూతి సింహాచలం మొదలగు ప్రజాప్రతినిధులు పాల్గొని కరపత్రికను ఆవిష్కరించారు.

## తాళ్ళవలసలో వరి చేలు కుప్పలు దగ్ధం

**సంతబొమ్మాళి, జనవరి 30, మేజర్‌న్యూస్:** తాళ్ళవలసలో శుక్రవారం మధ్యాహ్నం సంభవించిన అగ్ని ప్రమాదంలో రెండు వరికుప్పలు, గడ్డి వాములు దగ్ధం అయ్యావి. గ్రామానికి చెందిన దుబ్బాక పురుషోత్తమం తన కళ్లలో రెండు ఎకరాలు వరికుప్పలు,ఆరు ఎకరాలకు చెందిన గడ్డికుప్పలు అగ్నికి ఆహుతి అయ్యాయి. సుమారు లక్ష రూపాయిల వరకు ఆస్తి నష్టం సంభవించిందని ప్రాథమిక అంచనా. వరికుప్పల సమీపంలో చెత్తకుప్పలు అగ్గి పెట్టడంతో మంటలు వ్యాపించి వరికుప్పలు కాలి బూడిద అయ్యావి. టెక్కలి అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.

## కాలుష్యం వెదజల్లుతున్న కర్మాగారం తరలింపుకు రెండు నెలలు గడువు కోరిన యజమాని



**రావికమతం, జనవరి 30, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోటలో కొనసాగుతు కాలుష్యం వెదజల్లుతున్న తారు మిక్స్ ప్లాంట్ ను తరలింపుకు కాంట్రాక్టర్ 2 నెలలు గడుపుకోరారని చోడవరం నియోజకవర్గం జనసేన ఇన్చార్జ్ పి వీఎస్ ఎన్ రాజు తెలిపారు. ఈ కర్మగారం వలన గాంధీనగర్ వాసులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారని, త్రాగునీరు సైతం కలుషితం అవుతుందని నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. రోలుగుంట నుంచి వడ్డాది వరకు ఉన్న బి ఎన్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన తారు మెటల్ కలిపే కర్మాగారం ఏర్పాటు చేస్తే నిర్మాణం త్వరగా పూర్తి అవుతుందని ఐదేళ్ల క్రితం ఈ కర్మాగారం యజమాని నమ్మబలికి ప్లాంట్ ఏర్పాటు చేశారని గాంధీనగర్ వాసులు పి వి ఎస్ ఎం రాజుకు తెలిపారు . అయితే ఈ రోడ్డు నిర్మాణం చేపట్టకుండా ప్లాంట్ కొనసాగిస్తూ ఇతర ప్రాంతాలలో ఉన్న రోడ్లు అభివృద్ధి చేస్తున్నారని,. తమ ప్రాంత రోడ్లు అభివృద్ధికోసం ఆనాడు ఇక్కడ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకరించమని దీనికి విరుద్ధంగా కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నందున తక్షణం ప్లాంట్ తరలించాలని రాజుకు గాంధీనగర్ వాసులు వివరించారు. ఈ మేరకు తారు మిక్స్ యాజమాన్యాని కొత్తకోట రప్పించి గాంధీనగర్ వాసులు చేస్తున్న డిమాండ్ పై వివరణ ఇవ్వాలని కాంట్రాక్టర్ ను రాజు కోరారు. మార్చి 31 నాటికి ఈ ప్రాంత రోడ్లు నిర్మాణం పూర్తి చేస్తామని, అంతవరకు కాలుష్యం వెదజల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని లికిత పూరకమైన హామీని కాంట్రాక్టర్ ఇచ్చారు. ఈ కారణంగా మరొక అవకాశం ఇద్దామని గాంధీనగర్ వాసులకు జనసేన ఇన్చార్జ్ పి వీఎస్ ఎన్ రాజు నచ్చచెప్పారు.

## ఉపమాకలో వైఎస్ఆర్సీపీ నేతల ప్రత్యేక పూజలు



**నక్కపల్లి, జనవరి 30, మేజర్‌న్యూస్:** తిరుపతి లడ్డు ప్రసాదంపై కూటమి నేతలు చేసిన ఆరోపణలు పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన చార్జీ షిట్లో స్పష్టమైందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ అన్నారు. కోర్టులో నిజాలు తేలినప్పటికీ ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారని విమర్శించారు. ఈ నేపథ్యంలో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో ఉన్న కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు అయన తెలి పారు. ఈ పూజా కార్యక్రమాలు పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు ఆధ్వర్యంలో జరుగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి నక్కపల్లి మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## జాలంపల్లిలో పశు వైద్య శిబిరం



**విమాడుగుల, జనవరి 30, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం జాలం పల్లి లో శుక్రవారం పశు వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ శివకుమార్ వెటర్నరీ అసిస్టెంట్ నాని పశువైద్య స వర్ధక సహాయకులు శివ నాని గోవిందు కన్నంమనాయుడు గోపాలమిత్ర బచ్చల కన్నయ్య దొర గ్రామ పెద్దలు జాలంపల్లి ఉప సర్పంచ్ బోరా లక్ష్మి చిన్న జాలంపల్లి టిడిపి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లా పెంటయ్య నాయుడు టిడిపి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పల్లా చిన్న టిడిపి గ్రామ కమిటీ నాయకులు నమ్మి బాలరాజు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆవులకు గేదెలకు మేకలకు చెక్ చేసి మందులు సప్లై చేశారు

## దేశావ్యాప్త సమ్మె లో పాల్గొనేందుకు అంగన్వాడీలు సమ్మె నోటీస్



**కొత్తూరు, జనవరి 30, మేజర్‌న్యూస్:** కేంద్ర కార్మిక సంఘాలు పిలుపు మేరకు ఫిబ్రవరి 12 తలపెట్టిన సమ్మెలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) కొత్తూరు ఐసిడియస్ ప్రాజక్ట్ యూనియన్ నాయకులు జలజాక్షి అమ్మాయమ్మ సంభంధిత అధికారులకు శుక్రవారం సమ్మె నోటీస్ అందజేశారు. కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12 లో సమ్మెలో పాల్గొనాలని పిలుపు మేరకు రాష్ట్ర యూనియన్ సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్బంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ జాతీయ సమ్మె యొక్క 17సమస్యలు తో పాటు నాలుగు లేబర్ కోడ్ లు మరియు వాటి నియమాలు రద్దు చేయాలని, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ మినీ కార్మికులు గా గుర్తించాలని ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించాలని అన్నారు. యాభై సంవత్సరాలు పూర్తి చేసుకొన్న ఐసిడియస్ ను సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాన్యమైన ఆహరం, ప్రీ స్కూల్ విద్య తో సంస్థాగతీక రించాలని ఈ సిసి ఇ హక్కులు కోసం చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ ను గ్రేడ్ ఫోర్ ఉద్యోగులు గా గుర్తించాలని కోరారు.అంగన్వాడీ వర్కర్లు కు కనీసం 26 వేలు వేతనం పది వేలు పెన్షన్ ఇవ్వాలని, రిటైర్డ్ అయిన అంగన్వాడీ లకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రేట్యూటీ చట్టం అమలు చేయాలని కోరారు. ఐసిడియస్ ను ప్రైవేటీకరణ చేయారాదన్నారు. ఫిబ్రవరి 12 న జరిగే దేశావ్యాప్త సమ్మెలో అంగన్వాడీ లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో యూనియన్ నేతలు ఉత్తర, ఊర్మిళ బోడెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలు తినే ఆహార పదార్ధాలుపై ఇంత నిర్లక్ష్యమా

**పాతపట్నం, నక్కపల్లి, జనవరి 30, మేజర్‌న్యూస్:** ఎక్స్పైరీ అయిపోయిన సరుకులను విక్రయిస్తున్నారన్న ఆరోపణలపై బీజేపీ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి తీవ్రంగా ప్రశ్నించారు. మార్కెట్లో విక్రయిస్తున్న కొన్ని వస్తువులపై మ్యానుఫ్యాక్చరింగ్ డేట్, ఎక్స్పైరీ డేట్‌ను చెరిపివేసి వినియోగదారులకు . అమ్ముతున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై సంబంధిత వర్గాలను ప్రశ్నించగా, పొంతనలేని సమాధానాలు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసినట్లు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే గడువు ముగిసిన సరుకులను విక్రయించడం ద్వారా ప్రజల







ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై తక్షణమే అధికారులు స్పందించి సమగ్ర విచారణ జరపాలని, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.సంతోషి మా కొరపాలం రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. సంతోషి తల్లిదండ్రులది మాకవరపాలెం మండలం సుబ్బారాయుడుపాలెం తండ్రి చిన్నతనంలోనే కాలం చేయగా తల్లి లగుడు సత్యవతి కుమార్తెను చదివించింది. తల్లి కష్టాన్ని గుర్తించిన సంతోషి చిన్నతనం నుంచి అన్నింట ఫస్ట్ క్లాస్ లోనే పాస్ అయ్యేది.

## గ్రూప్ వన్ ఫలితాల్లో కూడా సత్తా చాటిన సంతోషి



**రావికమతం, జనవరి 30, మేజర్‌న్యూస్:** మండలంలో దొండపూడి గ్రామానికి చెందిన గట్రెడ్డి సంతోషి గ్రూప్ వన్ లో కూడా సత్తా చాటింది. మంగళవారం విడుదలైన గ్రూప్ 2 ఫలితాల్లో సాధారణ పరిపాలన శాఖలో ఏఎస్ఓగా ఎంపికైన విషయం తెలిసిందే. తాజాగా శుక్రవారం రాత్రి విడుదలైన గ్రూప్ వన్ ఫలితాల్లో రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ గా ఎంపికయింది. దీంతో దొండపూడి గ్రామానికి చెందిన పలువురు ఆమెను అభినందించారు. ప్రస్తుతం సంతోషి మా కొరపాలం రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నారు. సంతోషి తల్లిదండ్రులది మాకవరపాలెం మండలం సుబ్బారాయుడుపాలెం తండ్రి చిన్నతనంలోనే కాలం చేయగా తల్లి లగుడు సత్యవతి కుమార్తెను చదివించింది. తల్లి కష్టాన్ని గుర్తించిన సంతోషి చిన్నతనం నుంచి అన్నింట ఫస్ట్ క్లాస్ లోనే పాస్ అయ్యేది.

## చివరి చూపును చేరువ చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**- ఇరాక్ లో మృతి చెందిన కంచిలి మండలం జాడుపూడి వాసి - ఇరాక్ ఎంబసీతో నిరంతర సంప్రదింపుల నేపథ్యంలో డిల్లికి చేరుకున్న మృతదేహం - శనివారం నాడు జాడుపూడిలో అంత్యక్రియలు**

**- పెద్దదిక్కు కోల్పోయిన కుటుంబానికి తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చిన రామ్మోహన్ నాయుడు**



**శ్రీకాకుళం, జనవరి 30 మేజర్‌న్యూస్:** పొట్టకూటికోసం ఒంటరిగా పరాయి దేశం వెళ్ళాడు.. అనారోగ్య సమస్యలతో కాలం చేసాడు.. తమ ఇంటిపెద్ద చివరి చూపు కోసం ఆ కుటుంబం వెయ్యి కళ్ళతో ఎదురుచూసింది. ఆ సమస్య కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చెంతకు చేరింది. వెంటనే పని మొదలు పెట్టిన రామ్మోహన్ నాయుడు.. ఆ చివరి చూపును చేరువ చేశారు.. పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబానికి తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. వివరాల్లోకి వెళితే.. శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలం జాడుపూడి గ్రామానికి చెందిన పిలక బాలకృష్ణ ఇరాక్ దేశం బాగ్దాద్ లో ఫ్రోక్లేయిన్ల మెకానిక్ గా పనికి కుదిరాడు.. గడచిన అయిదేళ్లుగా ఇదే వృత్తి చేసుకుంటూ.. అవకాశం వచ్చినప్పుడల్లా సొంతూరులోని బార్య, ఇద్దరు చిన్నారులను చూసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. అలాంటి కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. కొద్ది నెలల క్రితం సొంత ఊరికి వచ్చిన పిలక బాలకృష్ణ.. ఈ జనవరి రెండవ తారీఖున తిరిగి బాగ్దాద్ పయనమయ్యాడు. యధావిదిగా తన వృత్తిని చేసుకుంటూ గడుపుతున్న సమయంలో మెదడు సంబంధిత అనారోగ్య కారణాలతో ఈ నెల పదమూడవ తారీఖున మరణించారు. ఇరాక్ దేశంలోని బాగ్దాద్ లో తెలిసినవారేవ్వరూ తోడు లేకుండా బాలకృష్ణ ఒక్కరే ఉండటం.. అయన మృతి తరువాత ఆ దేహాన్ని చివరి చూపు చూసేందుకు ఆ కుటుంబం, ఆ గ్రామంలోని పెద్దలంతా తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇదే సందర్భంలో ఇచ్చాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ ద్వారా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దృష్టికి సమస్యను తీసుకువెళ్ళి.. పరిస్థితిని వివరించారు. దీనిపై వెంటనే చర్యలకు ఉపక్రమించారు కేంద్ర మంత్రి. మన విదేశాంగ శాఖ అధికారులకు పరిస్థితి వివరించి.. ఇరాక్ ఎంబసితో సంప్రదింపులు ముమ్మరం చేశారు. దీంతో అక్కడి నుండి మృతదేహం బయలుదేరి శుక్రవారం నాడు డిల్లి విమానాశ్రయానికి చేరుకుంది. అక్కడి నుండి సొంత ఊరు పంపించే భాద్యతను సైతం రామ్మోహన్ నాయుడు తీసుకున్నారు. శనివారం రోజున జాడుపూడి గ్రామానికి బాలకృష్ణ మృతదేహం చేరుకోనుంది.పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబానికి కూడా తోడ్పాటు అందిస్తానని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, స్థానికులు రామ్మోహన్ నాయుడు తీసుకున్న చొరవ పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఒంటరిగా దేశం కాని దేశంలో తమవాడు మరణిస్తే.. ఎటూ పాలుపోలేని స్థితిలో తమకు రామ్మోహన్ నాయుడు ఎంతో తోడ్పాటు అందించారని స్పష్టం చేస్తున్నారు.

# విశాఖ ఉత్సవ్ లో స్పెషల్ అట్రాక్షన్ ఫ్లవర్ షో: గంటా



**విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్:** ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విశాఖ ఉత్సవ్ లో ఫ్లవర్ షో స్పెషల్ అట్రాక్షన్ అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోని సెంట్రల్ పార్క్ లో వి.ఎం.ఆర్.డి.ఎ. ఆధ్వర్యంలో 3 రోజుల పాటు జరగనున్న ఫ్లవర్ షో ను గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తో కలిసి గురువారం ఆయన ప్రారంభించారు. పువ్వులు.. పండ్లు.. కాయగూరలతో చేసిన వివిధ ఆకృతులను పరిశీలించి బాగున్నాయని ప్రశంసించారు. విశాఖ ఉత్సవ్ లో ఫ్లవర్ షో వీక్షించడానికి పెద్దఎత్తున ప్రజలు వస్తారన్నారు.



గతంలో నిర్వహించిన విశాఖ ఉత్సవ్ లలో ప్రజల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని ఫ్లవర్ షో తేదీలను పొడిగించే వాళ్లమని తెలియజేశారు. యునైటెడ్ కింగ్ డమ్, నెదర్లాండ్స్ వంటి దేశాలతో పాటు బెంగళూరు తదితర నగరాల్లో క్రమం తప్పకుండా ఫ్లవర్ షోలు నిర్వహిస్తారని వివరించారు. నగర ప్రజలు ఫ్లవర్ షో ను సందర్శించే అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ తేజ్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వాహించిన "బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్"కార్యక్రమం



**సాగర్ నగర్, జనవరి28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో ఎండాడ లో ఉన్న(నోబుల్ స్కూల్లో )శుక్రవారం"బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్"కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు .రామ్ మోహన్. ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వ్యర్థ వస్తువులతో వివిధ ఆకర్షణ ఏమైనా బొమ్మలను తయారుచేసి వాటిని విక్రయించారు .సహకరించిన మొత్తాన్ని పేద విద్యార్థులు విద్యా సహాయార్థం దానం చేయనున్నారు పర్యావరణ పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యత పై విద్యార్థుల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని పాఠశాల యాజమాన్యం పేర్కొందిఈ కార్యక్రమంలో రామ్మోహన్ మాట్లాడుతూ.విద్యార్థులు చిన్న వయసులోనే సేవాభావం సృజనాత్మకత పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేసుకోవాలని అని అన్నారు అనంతరం విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో నోబెల్ స్కూల్ యాజమాన్యం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థినులకు గీతం స్నాతకోత్సవ పట్టాలు

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 30, మేజర్‌న్యూస్:** ఫైజర్ సహాయంతో గీతం లో ఉచితంగా బిఎస్సీ పూర్తిచేసిన విద్యార్థినులు ఉత్తరాంధ్ర జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలలో బాలికల అభ్యున్నతి కోసం ప్రపంచ ప్రఖ్యాత ఔషధ పరిశ్రమ ఫైజర్ హెల్త్ కేర్ ఇండియా లిమిటెడ్ సంస్థ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో కలసి నిర్వహిస్తున్న బిఎస్సీ కెమిస్ట్రీ కోర్సును పూర్తిచేసిన 118 మంది విద్యార్థినులకు శుక్రవారం ప్రత్యేక స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. స్నాతకోత్సవ పట్టాతో పాటు విద్యార్థినులు అందరు ఫైజర్ కంపెనీలో ఉద్యోగం సాధించడం విశేషం. ఫైజర్ అటానమస్ టీమ్స్ (ప్యాట్) పేరిట బిఎస్సీ కెమిస్ట్రీ కోర్సులో మూడేళ్ళ క్రిందట ప్రవేశం పొందిన బాలికలకు ఉద్యోగంతో పాటు డిగ్రీ పూర్తి చేసేంతవరకు ఫైజర్ కంపెనీ సహాయం అందించింది. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక స్నాతకోత్సవంలో ఫైజర్ విశాఖ అధిపతి మురళీధర శర్మ మాట్లాడుతూ 175 సంవత్సరాల చరిత్ర గల ఫైజర్ సంస్థ ప్రపంచ ఫార్మసీ రంగంలో 5వ స్థానంలో ఉందని, కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ తయారీ ద్వారా ఎందరో ప్రజల ప్రాణాల కాపాడామన్నారు. గీతంతో కలసి నిర్వహిస్తున్న బిఎస్సీ కెమిస్ట్రీ కోర్సులో గ్రామీణ బాలికలకు అవకాశం కల్పించామన్నారు. ఈ కోర్సులో ప్రవేశం పొందే ప్రతి ఒక్కరు 10 సంవత్సరాలలో నాయకత్వ లక్షణాలతో బహుముఖ ప్రజ్ఞతో వ్యవహరించే విధంగా గీతంతో సంయుక్తంగా కలిసి కోర్సును రూపొందించామన్నారు. గీతంలోని మౌలిక సధుపాయాలు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయని ప్రశంసించారు. కోర్సును విజయవంతంగా పూర్తిచేసిన వారిని ఆయన అభినందించారు. గీతం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎరోల్ డిసౌజా మాట్లాడుతూ బాలికా విద్యకు ఫైజర్ సంస్థ ఇస్తున్న ప్రాధాన్యత అభినందనీయమన్నారు. పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని కోర్సులకు రూపకల్పన చేయడంలో గీతం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యాలయాలకు పరిశ్రమలకు మధ్య ఏర్పడే సంబంధాలు నైపుణ్యం గల మానవ వనరులను దేశానికి అందించడంలో సహాయ పడతాయన్నారు. స్థానిక పరిశ్రమలకు అవసరమైన మేధో సహకారాన్ని అందించడానికి గీతం ఎప్పుడు సిద్దంగా ఉంటుందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ అనంతరామకృష్ణ మాట్లాడుతూ కోర్సు పూర్తిచేసిన విద్యార్థినిలు నూతన అంశాలపై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. గీతం రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్ మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా తాము కోర్సులు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రపరిశోధన సంస్థల సహకారంతో రూ. 1.5 కోట్ల విలువైన పరిశోధనా ప్రాజెక్టులు నిర్వహణలో ఉన్నాయని వెల్లడించారు. గీతం ప్రొఫెసర్‌ల పర్యవేక్షణలో బిఎస్సీ కెమిస్ట్రీ కోర్సును అభ్యసించడం విద్యార్థినులకు మంచి అవకాశం అన్నారు. కార్యక్రమంలో కోర్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.మురళీధర్, ఫైజర్ సంస్థ సీనియర్ అధికారులు విజయదత్తాత్రేయమహజన్, కె.రవిచంద్ర, పీపుల్ ఎక్స్‌పీరియన్స్ సీనియర్ డైరక్టర్ టి.రవికిరణ్, ప్యాట్ కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ మురళీధర్, మేనేజర్ డి.అచ్యుతకుమార్, గీతం అధ్యాపకలు తదితరలు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ పనులు వచ్చే నెల10 నాటికీ పూర్తి చేయాలి

## ఫ్లై ఓవర్ పనులు వచ్చే నెల10 కీ పూర్తి చేయాలి



**విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్:** క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా వీఎంఆర్డీఏ విశాఖ నగర నడిబొడ్డున అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఎన్ఏడీ ఫ్లైఓవర్ ప్రాజెక్టు నిర్మాణములో భాగమైన ఆర్ఓబీ పనులను కాకాని నగర్ అండర్ పాస్ పనులను చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్, నగర పోలీస్ కమిషనర్ శంఖ బత్ర బాగ్చీ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్,లు అధికారులతో కలసి పరిశీలించిన తదుపరి చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ఫ్లైఓవర్‌కు సంబంధించి మిగిలిన అన్ని పనులను ఫిబ్రవరి 10వ తేదీ నాటికి ఎట్టి పరిస్థితుల్లో పూర్తిచేయాలని గుత్తేదారు సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ అండర్‌పాస్ పనుల నిమిత్తం రహదారి అలైన్‌మెంట్ మార్కింగ్ చేయాలని, అలాగే అక్కడ ఉన్న అన్ని ఆక్రమణల వివరాలు సిద్ధం చేయాలని సూచించారు. రహదారి నిర్మాణంలో ప్రభావితమయ్యే ప్రైవేట్ భూములకు మరియు కట్టడాలకు సంబంధించిన అన్ని వివరాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ శంఖ బత్ర బాగ్చీ మాట్లాడుతూ అప్రోచ్ రోడ్ నిర్మాణ పనుల నిమిత్తం లోయర్ రోటరీ రోడ్డును ఎయిర్‌పోర్ట్ వైపు వెళ్లే దిశలో ఫిబ్రవరి 10వ తేదీ వరకు తాత్కాలికంగా మూసివేయడం జరుగుతుందని ప్రజలు అప్పర్ రోటరీ రోడ్డును వినియోగించవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనదని తెలియజేశారు. నిర్మాణ పనులు చేపట్టే సమయంలో ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించుకొనే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ మధుసూదనరావు, గుత్తేదారు సంస్థ ప్రతినిధి కృష్ణ మోహన్,ట్రాఫిక్ ఏసీపీ వాసుదేవ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ దాశరథి గోపాలపట్నం తహసీల్దార్, కన్సల్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఏడి ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్ మళ్లింపులు

- బ్రిడ్జ్ పనుల నేపథ్యంలో సిటీ ట్రాఫిక్ పోలీసుల ప్రజలకు విజ్ఞప్తి



(ఎన్ఏడి : మేజర్ న్యూస్)

విశాఖలో ఎన్ఏడి ఫ్లైఓవర్‌కు ఆనుకొని ఉన్న మరో బ్రిడ్జ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహన రాకపోకలు సజావుగా సాగేందుకు విశాఖ సిటీ ట్రాఫిక్ పోలీసులు తాత్కాలిక మార్గ మళ్లింపులు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. నగర ప్రజలు, వాహనదారులు ఈ మార్పులను గమనించి సహకరించాలని కోరారు. బ్రిడ్జ్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలుగా ఈ మార్గ మళ్లింపులు చేపట్టినట్లు అధికారులు ప్రకటన ద్వారా తెలిపారు. వాహనదారుల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకునట్లు సిపి శంఖబత్ర బాగ్చి తెలియజేశారు.

### ఎయిర్ పోర్ట్ వైపు వెళ్లే వాహనాలకు మార్గదర్శకాలు..

విశాఖ సిటీ నుంచి ఎయిర్ పోర్ట్ వైపు వెళ్లే అన్ని రకాల వాహనాలు తప్పనిసరిగా ఫ్లైఓవర్ మీదుగా మాత్రమే వెళ్లాల్సి ఉంటుందని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఫ్లైఓవర్ కింద నుంచి ఎటువంటి వాహనాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు.గోపాలపట్నం లేదా మర్రిపాలెం వైపు నుంచి ఎయిర్ పోర్ట్‌కు వెళ్లే వాహనాలు కూడా ఫ్లైఓవర్ మీదుగానే ప్రయాణించాల్సి ఉంటుందని సూచించారు.

### గోపాలపట్నం - మర్రిపాలెం మధ్య రాకపోకలు

గోపాలపట్నం వైపు నుంచి మర్రిపాలెం వైపు, అలాగే మర్రిపాలెం నుంచి గోపాలపట్నం వైపు వెళ్లే మోటార్ సైకిళ్లు, ఆటోలు, కార్లు ఫ్లైఓవర్ కింద నుంచి వెళ్లేందుకు అనుమతిస్తామని తెలిపారు. అయితే బస్సులు, లారీలు తదితర భారీ వాహనాలు ఫ్లైఓవర్ మీదుగా మాత్రమే వెళ్లాలని స్పష్టం చేశారు. రిటర్న్ ట్రాఫిక్‌పై స్పష్టత ఎయిర్ పోర్ట్ వైపు నుంచి గోపాలపట్నం, మర్రిపాలెం లేదా విశాఖ సిటీ వైపు వెళ్లే అన్ని రకాల వాహనాలు ఫ్లైఓవర్ మీదుగా మాత్రమే ప్రయాణించాల్సి ఉంటుందని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. ఫ్లైఓవర్ కిందుగా వాహనాల అనుమతి లేదన్నారు. బ్రిడ్జ నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు ఈ మార్గ మళ్లింపులు కొనసాగుతాయని, మోటార్ సైకిళ్లు, ఆటోలు, కార్లు, బస్సులు, లారీలు సహా అన్ని రకాల వాహనదారులు పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని విశాఖ సిటీ ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ముగిసిన 19వ సీఎంఆర్ అయిష్ట టెన్నిస్ టోర్నమెంట్

● హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచులు





**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 30, మేజర్‌న్యూస్:** 19 సీఎంఆర్ అయిష్ట టెన్నిస్ టోర్నమెంట్ ఆదివారం ఉదయం ఆఫీసర్ క్లబ్ లో అన్ని కేటగిరీల్లో ఫైనల్స్ మ్యాచులు హోరాహోరీగా సాగాయి అంతర్జాతీయ స్థాయి మరిపించేలా క్రీడాకారులు ఆడారు. గెలిచిన వారికి బహుమతి ప్రధాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం శాసనసభ సభ్యులు గంట శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు ఆయన మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా సుమారు 35 సంవత్సరాల నుండి 75 సంవత్సరాలు పైబడిన వారు టోర్నమెంట్ లో పాల్గొని ఆడటం ఇక్కడ జరిగే ఈ టోర్నమెంట్ కు ప్రతి ఏడాది నిన్న అతిథిగా పిలిచి బహుమతి ప్రధానం చేయడం చాలా ఆనందకరంగా ఉందని ప్రతి ఏడాది ఈ టోర్నమెంట్ జాతి స్థాయిలో రూపొందించడం మరియు దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి టాప్ ర్యాంక్ లో ఉన్న క్రీడాకారులు పాల్గొని ఇందులో ఆడటం అనేది ఒక విశేషం అని ఈ టోర్నమెంట్ను ప్రతి ఆడది క్రమం తప్పకుండా ఇంతే బాగా నిర్వహిస్తున్న టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డి ఎస్ ఎన్ రాజుకి మరియు టోర్నమెంట్ డైరెక్టర్ కె సతీష్ కు అలాగే ఈ టోర్నమెంట్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న సీఎం అధినేత మావురి వెంకటరమణ కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల మంచి అవగాహన ఉందని క్రీడలకు మంచి ప్రోత్సహిస్తుందని రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశలో ఇంకా ఇలాంటి ఎన్నో టోర్నమెంట్లో నిర్వహిస్తామని ఇందులో పాల్గొన్న క్రీడాకారులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉదయం జరిగిన అండర్ 12 అండర్ 14 బాల బాలికల ఫైనాన్స్ మ్యాచ్లో గెలుపొందిన వారికి మాజీ డిజిపి ఎం సాంబశివరావు బహుమతి ప్రధానం చేశారు. ఈరోజు ఉదయం జరిగిన ఓపెన్ మెన్ టబుల్స్ మ్యాచ్ ఉత్సాహంగా జరిగింది కన్న, శివ జోడి పై అనంత్, సిద్ధార్థ్ జోడి 9-6 స్కోర్ తో గెలుపొందారు ఇందులో ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ డి ఎస్ ఎన్ రాజు , టోర్నమెంట్ డైరెక్టర్ కె సతీష్, అయిష్ట ప్రెసిడెంట్ ఏ రామారావు, సుధా గజపతిరాజు, ఊర్మిళ గజపతిరాజు, అయిష్ట వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్చంద్, చిల్డ్రన్స్ టోర్నమెంట్ ఆర్గనైజర్ నడింపల్లి కృష్ణంరాజు, డాక్టర్ బి స్ రాజారావు తదితరులు పాల్గొన్నారు


# జాతీయ రహదారిపై పెరుగుతున్న ప్రమాదాలు



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 30, మేజర్‌న్యూస్:** భారతదేశంలో రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మానవ తప్పితమేనని, ముఖ్యంగా అధిక వేగం మరియు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడమేనని రవాణ ఇన్‌స్పెక్టర్ బుచ్చిరాజు పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక మరణాలు భారత్‌లోనే నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి సంవత్సరం దాదాపు ఐదు లక్షల ప్రమాదాలు చోటు చేసుకోగా సమారు ఒక లక్ష మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. దేశంలో ప్రమాదాల సంఖ్యలో విశాఖపట్నం ఎనిమిదో స్థానంలో ఉందని,2025 సంవత్సరంలో నగరంలో 1,110 ప్రమాదాలు జరగగా 350 మంది మృతి చెందారని వెల్లడించారు. ప్రమాదాల్లో దాదాపు 80 శాతం జాతీయ రహదారుల పై జరుగుతుందగా, ఎక్కువగా ద్విచక్ర వాహనదారులే బాధితులుగా మారుతున్నారని చెప్పారు. రోడ్డు భద్రతకు సంబంధించి ప్రభుత్వం కఠిన నిబంధనలు అమలు చేస్తోందని, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని రవాణా ఇన్‌స్పెక్టర్ బుచ్చిరాజు పిలుపునిచ్చారు. తమ ప్రాణాలను, ఇతరుల ప్రాణాలను రక్షించుకోవాలంటే హెల్మెట్, సీటుబెల్ట్ వంటి భద్రత పరికరాలను తప్పనిసరిగా ఉపయోగించాలని ఆయన సూచించారు. ప్రమాదం జరిగిన తరువాత తొలి 60 నిమిషాలు "గోల్డెన్ అవర"గా పేర్కొంటూ ఆసమయంలో తక్షణ వైద్య సహాయం అందితే ప్రాణాలు కాపాడవచ్చునని ఆయన వివరించారు. ఈ నేపద్యంలో ప్రభుత్వం రోడ్డు ప్రమాద బాధితుల కోసం నగదు రహిత చికిత్స పథకం 2025లో ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం క్రింద ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు ఆసుపత్రులలో అందుతాయన్నారు. అలాగే బాధితులను ఆసుపత్రికి చేర్చేందుకు సహకరించే గుడ్ సమారిటన్లకు రూ.25,000 ప్రోత్సహకంగా అందజేస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో గీతం సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ ముకుంద, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయ ప్రగతిలో మీడియా సహకారం కీలకం

– పూర్వవిద్యార్థులు మీడియాలో సేవలందించడం సంతోషం



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 30, మేజర్‌న్యూస్:** విశ్వవిద్యాలయం ప్రగతిలో మీడియా సహకారం కీలకమని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ జిఎంఆర్ స్మార్ట్ సెమినార్ హాల్లో ఆయన మీడియాతో సంభాషించారు. వారి నుంచి విశ్వవిద్యాలయ ప్రగతికి ఉపయుక్తంగా నిలచే సూచనలు, సలహాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ మీడియా మిత్రులు అందించిన విలువైన సూచనలు, సలహాలను ఆచరణలో చూపుతామన్నారు. ఏయూకు సంబంధించిన ప్రగతిని నిత్యం ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రాచుర్యం కల్పించే విధంగా కృషిచేస్తామని, దీనికి మీడియా మిత్రుల సహకారం, తోడ్పాటు కూడా ఎంతో అవసరమన్నారు. ఏయు పూర్వవిద్యార్థులు మీడియా రంగంలో సేవలు అందించడం సొంతోషదాయకమన్నారు. శతాబ్ది ఉత్సవాలలో భాగంగా విజన్ డాక్యుమెంట్ రూపకలప్న చేసిన విధానం, మౌళిక వసతులు, అవుట్ రీచ్, గ్రామీణ అనుసంధానం తదితర కార్యక్రమాలను నిర్వహించిన విధానం వివరించారు. ఫ్యాకల్టీ డెవలప్మెంట్ కార్యక్రమాలతో అనుబంధ కళాశాలల అధ్యాపకులను పటిష్టం చేస్తున్న విధానాన్ని వివరించారు. పూర్వవిద్యార్థులతో విశ్వవిద్యాలయానికి అనుబంధం మరింత బలోపేతం చేసే విధంగా ప్రత్యేకంగా ఆలుమ్ని వ్యవహారాల డీను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పూర్వవిద్యార్థుల భాగస్వామ్యాన్ని విభిన్న రంగాలలో వినియోగించే విధంగా ఈ కేంద్రం పనిచేస్తుందన్నారు. పరిశ్రమలు, పరిశోధన కేంద్రాలతో చేసుకుంటున్న అవగాహన ఒప్పందాలు, వాటిని కార్యరూపంలో చూపుతున్న విధానం వివరించారు. ఏయూ శతాబ్ధి ఉత్సవాల నిర్వహణ, సవాళ్లు, అవకాశాలు, బలాలను వివరించారు. ఏయూకు బహుళ ప్రాచుర్యం తీసుకురావడానికి అవసరమైన విలువైన సూచనలను ఎప్పుడూ స్వీకరిస్తామన్నారు. మీడియాతో అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు పాల్గొని విశ్వవిద్యాలయం అభ్యున్నతికి దోహదపడే విధంగా పలు విలువైన సూచలను అందించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు, డీన్ అవుట్ రీచ్ ఆచార్య కె.రమాసుధ, అసోసియేట్ డీన్ మీడియా- బ్రాండింగ్ ఆచార్య ఎన్. సాల్మన్ బెన్నీ, ప్రిన్సిపాల్స్, డీన్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు



**సాగర్ నగర్, జనవరి 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో సాగర్ నగర్ లో సచివాలయం ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీవిగ్రహం కి శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా వార్డు తెలుగుదేశం పార్టీకన్వీనర్ బోడేపూడి దొరబాబు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ మన దేశానికి ఎంతో కష్టపడి స్వాతంత్రం తెచ్చారని ఆయన అన్నారుమన దేశం నుండి బ్రిటిష్ వారిని తరిమి కొట్టి సంపూర్ణ స్వాతంత్ర తెచ్చారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోసాగర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు.బొడ్డు శ్రీనివాసరావు. వార్డు వాణిజ్య విభాగం అధ్యక్షులు .కల్లూరు ప్రవీణ్.8 వ వార్డుకార్యదర్శి .పొట్నూరు బాబురావు.జగదీష్.మన్మధ రావు.తదితరస్థానికులు పాల్గొన్నారు.

## యువతకు డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన శిబిరం



**ఆనందపురం, జనవరి 30, మేజర్‌న్యూస్:** విశ్వనాథ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ముచ్చెర్ల గ్రామంలో డిజిటల్ అక్షరాస్యత, మహిళా విద్య, ప్లాస్టిక్ వ్యతిరేకత, ఆడపిల్లల డ్రాపొట్లపై నిర్వహిం చారు. ఎన్ఎస్ఎస్ శిబిరంలో భాగంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేలా విద్యార్థులను ప్రోత్సహించారు. ఇందులో భాగంగానే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలు వల్ల ఫలితాలు మరియు డిజిటల్ భద్రతను ప్రోత్సహించడం గురించి వివరించారు. అనంతరం గ్రామంలో ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని దానివల్ల కలిగే అనర్ధాలను వివరించారు. ఎన్ఎస్ఎస్ పీవో ఎ. సౌధామి ఈకార్యక్రమాలకు సారథ్యం వహించారు.

## 9 వ వార్డు లో అక్రమ అదనపు అంతస్తులు

– సచివాలయం కార్యదర్శి శేషు అండతో నిర్మాణం

– సచివాలయం కార్యదర్శి తోనే అధికారులకు ముడుపులు చెల్లింపులు – చూసిన చూడనట్లుగా వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ ఏసీపి



**ఆరిలోవ, జనవరి 30, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, తొమ్మిదో వార్డు పరిధిలో గల పశుసంవర్ధక శాఖ , వెటర్నరీ కాలనీలో ఆ ప్రాంత సచివాలయం కార్యదర్శి శేషు టౌన్ ప్లానింగ్ అధికారులతో కుమ్మక్కై అక్కడ ఎటువంటి అదనపు అంతస్తులు కట్టాలన్న కార్యదర్శి కి ముడుపులు చెల్లిస్తే చాలు అంతా తానే వ్యవహారాలను నడిపిస్తూ ఉంటాడు. వెటర్నరీ కాలనీలో ఓ భవనంపై అదనపు అంతస్తుకు ఎటువంటి అనుమతులు తీసుకోకుండా కార్యదర్శి శేషు దగ్గరుండి చూసుకుంటున్నట్లు సమాచారం. స్థానిక ప్రజలు దీనిపై ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా స్థానికులు అడిగితే నోటీసులు పంపిస్తున్నామని, బి పి ఎస్ లో పెట్టుకోమన్నాము అంటూ సలహాలు, సూచనలు కార్యదర్శి ఇస్తున్నాడని పలువురు వాపోయారు. ఈ బిల్డింగ్ పై అదనపు అంతస్తుకు భారీ మొత్తంలో టౌన్ ప్లానింగ్ అధికారులకు సొమ్ములు ముట్టినట్లు స్థానికుల సమాచారం. సచివాలయం కార్యదర్శి శేషు వివరణ కోరగా బిల్డింగును టౌన్ ప్లానింగ్ ఏసిపి వచ్చి చూశారని బి పి ఎస్ లో పెట్టుకోమన్నారని ఆయనే సలహాలు ఇచ్చినట్లు కార్యదర్శి చెప్పారు. జీవీఎంసీ గండి కొడుతూ... బీపీఎస్ పేరుతో జీవీఎంసీ ని మోసగిస్తున్న జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులపై పలువురు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ స్పందించి అక్రమ ఆదనపు అంతస్తును ను తొలగించి, అనుమతులు తీసుకోకుండా కట్టిన యజమానిపై, సహకరించిన సచివాలయం సెక్రటరీ శేషు పై చర్యలు చేపట్టాలని కోరారు.

# కాలుష్యాన్ని నివారించలేం... నియంత్రించవచ్చు

• పరిశ్రమలు కాలుష్య నియంత్రణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి • అధునాతన సాంకేతికతతో వ్యర్థాల నిర్వహణ చేపట్టాలి • ఉత్తరాంధ్రలో అభివృద్ధితోపాటు కాలుష్యమూ పెరిగిపోయింది • పరిశ్రమల్లో 33 శాతం గ్రీన్ బెల్ట్ నిబంధనను కచ్చితంగా అమలు చేయాలి • గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి • విశాఖలో పారిశ్రామికవేత్తల సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్



**విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్:** 'కాలుష్యం మన దైనందిన జీవితంలో అంతర్భాగంగా మారిపోయింది. రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే కొంత వరకు కాలుష్యాన్ని భరించక తప్పని పరిస్థితి. అయితే కాలుష్యాన్ని పూర్తి స్థాయిలో నివారించలేకపోయినా నిలువరించి నియంత్రించే ప్రయత్నం అయితే జరగాలి. ముఖ్యంగా పారిశ్రామికవాడల్లో కాలుష్య నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధపెట్టాల'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిర్దేశించారు. పరిశ్రమలు కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలను తు.చ. తప్పక పాటిస్తూ జీవ వైవిధ్యానికి సహకరించాలని సూచించారు. నూతన సాంకేతికత సాయంతో వ్యర్థాల నిర్వహణ, గాలి నాణ్యత పెంపు తదితర చర్యలు తీసుకోవాలని తెలిపారు. శుక్రవారం సాయంత్రం విశాఖలోని ఓ ప్రైవేటు హోటల్ లో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణం, కాలుష్య నియంత్రణ అంశంపై విశాఖ పరిసరాల్లోని పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం అయ్యారు. పోర్టు నుంచి పారిశ్రామికవాడల వరకు యాజమాన్యాలు కాలుష్య నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "ఉత్తరాంధ్ర తీర ప్రాంతం ఎంత వేగంగా అభివృద్ధి చెందిందో అంతే వేగంగా ఇక్కడ గాలి నాణ్యత తగ్గుతూ వచ్చింది. గడచిన రెండేళ్ల కాలంలో పరిస్థితులు కాస్త మెరుగుపడినప్పటికీ పరవాడ పారిశ్రామికవాడ పరిధిలోని తాడి గ్రామం లాంటి చోట్ల పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. రసాయన పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం కారణంగా తాడి గ్రామంలో ఇంటికొకరు చొప్పున క్యాన్సర్ బారిన పడిన దుస్థితి. చిన్నారుల్లో చర్మ వ్యాధులు, మహిళల్లో గర్భస్రావాలు, ఊపిరితిత్తుల వ్యాధులు ఆ ప్రాంతంలో సర్వసాధారణం అయిపోయాయి. అలాగే విశాఖ పోర్టు కాలుష్యం కూడా పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్యంపై దాడి చేస్తోంది. పోర్టు పరిసరాల్లో బొగ్గు కాలుష్యం కారణంగా ఊపిరితిత్తుల వ్యాధులు, చర్మ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారు. ముఖ్యంగా పోర్టు అథారిటీ పరిధిలోని గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంటుంది. అక్కడ నివశించే ప్రజలు ఎన్నో సందర్భాల్లో వారి సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారు. ఇలాంటి ఘటనలపై మానవతా దృక్పథంతో స్పందించి బాధిత ప్రజలకు అండగా నిలవాలి.

### పరిశ్రమలు నిబంధనలు పాటించవన్న భావన ఉంది

రాష్ట్రం అభివృద్ధి చెందాలి అంటే పరిశ్రమలు రావాలి. అదే సమయంలో ఒక పరిశ్రమను స్థాపించాలి అంటే ఎన్నో సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. పరిశ్రమలు కాలుష్య నియంత్రణ వ్యవహారంలో నిబంధనలు సరిగా పాటించవన్న భావన ప్రజల్లో బలంగా ఉంది. అన్ని రకాల కాలుష్యాలకు ఉత్తరాంధ్రను డంపింగ్ ప్రాంతం చేశారని ఆ ప్రాంత ప్రజలు వాపోతూ ఉంటారు. పరిశ్రమలు వచ్చిన ప్రతిసారి ప్రజల్లో నిర్లక్ష్యానికి గురవుతున్నామన్న భావన కూడా పెరిగిపోతోంది. పరిశ్రమల యాజమాన్యాలు సాటి మనుషుల పట్ల కనీస బాధ్యతతో స్పందించాల్సిన అవసరం ఉంది. పారిశ్రామికవాడల్లోని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు చేయగలిగినంత చేయాలి. ముఖ్యంగా ఆధునిక సాంకేతికతతో వ్యర్థాల నిర్వహణ చేపట్టి వారి జీవితాలకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉంది.

### పర్యావరణ పరిరక్షణకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. అందులో భాగంగానే 50 శాతం గ్రీన్ కవర్, గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్తోంది. ప్రతి పరిశ్రమ 33 శాతం గ్రీన్ బెల్ట్ నిబంధనను పాటించాలి. మొక్కుబడిగా తూతూ మంత్రం చర్యలు కాకుండా- జీవ వైవిధ్యాన్ని పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ఆంధ్రప్రదేశ్ లోని తొమ్మిది కోస్తా జిల్లాల పరిధిలో 970 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. తీరం మొత్తం 5 కిలోమీటర్ల వెడల్పున, మూడు బఫర్ జోన్లుగా విడగొట్టి మొక్కలతో గోడ నిర్మించేందుకు గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును తీసుకువచ్చాం. ఈ బృహత్తర ప్రణాళికలో మీరంతా భాగస్వాములు కావాలని కోరుతున్నాను. గ్రేట్ గ్రీన్ వాల్ తీర ప్రాంతానికి రక్షణ కల్పిస్తుంది. పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు కూడా ఈ మహా యజ్ఞంలో తమ వంతు ప్రాత్ర పోషించాలి. రాష్ట్ర అభివృద్ధిలో మీ మద్దతు అవసరం. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు మీరు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల"న్నారు. సమావేశంలో అటవీ పర్యావరణ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ కాంతిలాల్ దండే, కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య, ఏపీపీసీబీ మెంబర్ సెక్రటరీ శరవణన్, విశాఖ పోర్టు వైస్ ఛైర్మన్ రోషిణి అపరంజి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, ఏపీపీసీబీ సభ్యులు డా. సందీప్ పంచకర్ల, వెంకట సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై పెందుర్తి పోలీసులు ఉక్కుపాదం..

**పెందుర్తి, జనవరి 30, మేజర్‌న్యూస్:** పెందుర్తిలో అక్రమ మద్యం విక్రయాలపై పోలీసుల మెరుపు దాడలు చేశారు. పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు,బెల్ట్ షాపుల నిర్మూలన లక్ష్యంగా పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు,పెందుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. బంటా కాలనీ, నాయుడు తోట, పెందుర్తి ప్రాంతంలో ఉన్న ఒక పాన్ షాప్‌లో అక్రమంగా మద్యం గుట్ట గా అమ్ముతున్నట్లు పోలీసులు గుర్తించి ఆకస్మికంగా దాడులు నిర్వహించారు.ఈ దాడిలో మద్యం విక్రయానికి ఎటువంటి లైసెన్సు లేకుండా మద్యం బాటిళ్లు నిల్వ ఉంచిన వ్యక్తిని పట్టుకున్నారు.దాడి సందర్భంగా మొత్తం 06 మద్యం బాటిళ్లు (1.08 లీటర్లు) స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం విక్రయాల వల్ల సమాజంలో ఏర్పడుతున్న దుష్ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని, బెల్ట్ షాపుల నిర్మూలనకు పోలీసులు నిరంతరం చర్యలు తీసుకుంటున్నారని అధికారులు స్పష్టం చేశారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే ఇకపై మరింత కఠిన చర్యలు తప్పవని పెందుర్తి పోలీసులు హెచ్చరించారు. అక్రమ మద్యం విక్రయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా ఇటువంటి కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.



# రైల్వే-ఉత్పత్తి శాఖల మధ్య సమన్వయం



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 30, మేజర్‌న్యూస్:** రైల్వే-ఉత్పత్తి శాఖల మధ్య సమన్వయం ఎంతో మంది రైస్ ఫార్మర్స్ కు సక్తినైన ఎరువుల సరఫరాను అందిస్తుందిని రైల్వే అధికారులు ప్రకటించారు. ఇది ఫుడ్ సెక్యూరిటీ కి ఎంతో మంది ఫార్మర్స్ కు సహాయపడుతుంది. 2025-26 ఆదాయ సంవత్సరంలో ఏప్రిల్ నుండి డిసెంబర్ 2025 వరకు, ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో ప్రధాన ఎరువుల సరఫరాను నిర్ధారించింది. యూరియా కోసం, 312.40 లాక్ మెట్రిక్ టన్నుల అవసరానికి వ్యతిరేకంగా, 350.45 లాక్ మెట్రిక్ టన్నుల సరఫరా నిర్ధారించబడింది. డి ఏ పి, ఏం ఒ పి, అండ్ ఎన్ పి కె ఎస్ వంటి ప్రధాన పి అండ్ కె ఎరువులకు 252.81 ఎల్ ఏం టీ అవసరానికి వ్యతిరేకంగా 287.69 ఎల్ ఏం టీ సరఫరా అందుబాటులో ఉంది. ఏప్రిల్-డిసెంబర్ 2025లో ఎరువుల సరఫరా అత్యధిక స్థాయికి చేరుకుంది, 530.16 లాక్ మెట్రిక్ టన్నులను మొదటిసారిగా అధిగమించింది. ఇది ఎఫ్ వై 2024--25 కంటే 12.2 శాతం పెరుగుదల మరియు ఎఫ్ వై 2023--24 కంటే 8.5 శాతం ఎక్కువని తెలిపారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో ఒ బి ఎచ్ ఎస్ మరియు ప్యాంట్రీ కార్ సర్వీసెస్‌ని కుందు రామారావు, ఏ డి ఆర్ ఏం (ఆపరేషన్స్), వాల్టైర్ డివిజన్, ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో కుందు రామారావు తిరుమల ఎక్స్‌ప్రెస్ యొక్క ఆన్-బోర్డ్ హౌస్‌కీపింగ్ సర్వీస్ ఒ బి హెచ్ ఎస్ సిబ్బందిని పరిశీలించారు, ప్రయాణీకులకు లినెన్ సక్తినైన సరఫరా చేయడంపై ప్రత్యేక దృష్టి సారించారు. అతడు డ్యూటీలో ఉన్న సిబ్బందితో మాట్లాడారు సూచించిన ప్రమాణాలు విధానాలకు అనుగుణంగా ఉన్నారని నిర్ధారించారు. ఏ డి ఆర్ ఏం ప్రసాంతి ఎక్స్‌ప్రెస్ యొక్క ప్యాంట్రీ కార్‌ను కూడా తనిఖీ చేసి, క్యాటరింగ్ యూనిట్ యొక్క పరిశుభ్రత, పరిశుభ్రత మరియు మొత్తం నిర్వహణను అంచనా వేశారు. ప్రయాణీకుల సౌకర్యం మరియు భద్రత కోసం పరిశుభ్రత నిబంధనలకు కఠినంగా కట్టుబడి ఉండాలని మరియు అత్యున్నత ప్రమాణాలను కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. కుందు రామారావు ప్రయాణీకుల సౌకర్యాలను నిర్వహించడంలో నిరంతర పర్యవేక్షణ మరియు బాధ్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు మరియు నిరంతర నాణ్యమైన సేవను నిర్ధారించడానికి సంబంధిత అధికారులు మరియు సర్వీస్ ప్రొవైడర్‌లకు ఆదేశాలు జారీ చేశారు.

# ఫిబ్రవరి 06న 20 సూత్రాల అమలుపై సమీక్ష

### ఏపక్కా నివేదికలతో హాజరు కావాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు

**విశాఖపట్నం, జనవరి 30, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలవుతున్న కీలక అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిపై 20 పాయింట్ల కార్యక్రమాల ఛైర్మన్ లంకా దినకర్ ఫిబ్రవరి 6న విశాఖపట్నంలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. కలెక్టరేట్ లో ఆ రోజు మధ్యాహ్నం సమావేశం జరగనుందన్నారు. ఆరోగ్యం, విద్యకు సంబంధించిన ప్రత్యేక పథకాలు, అమృత్ పథకం అమలు స్థితి, జల్ జీవన్ మిషన్ పురోగతి, పీఎం సూర్యఘర్, పీఎం - కుసుమ్ పథకాల అమలు తీరుపై జిల్లా స్థాయి అధికారులతో సమగ్రంగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని, క్షేత్రస్థాయిలో ఫలితాలు స్పష్టంగా కనిపించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సంబంధిత అన్ని శాఖల జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించిన తాజా పురోగతి నివేదికలతో సమయానికి హాజరుకావాలని శుక్రవారం ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా ఆదేశించారు.

# అనకాపల్లి ఉత్సవ్ వేడుకలు

















